A-000109

Issued on 28-11-61

Volume. III

No. 1

6th March, 1961
(Monday)

15th Phalguna 1882 S.E

Andhra Pradesh Legislative Assembly Debates

OFFICIAL REPORT

Part II—Proceedings other than Questions and Answers

CONTENTS

	Pages
Business of the House	
Annual Financial Statement (Budget) for 1961-62 ...	1-82
Voting of Demands for Grants	
Demand No I—Land Revenue —Rs 2,93,94,300	
Demand No. XII – District Administration and Miscellaneous —Rs. 5,03,47,000	
DemandNo. XXXVII—Compensation to Zamindars —Rs. 1,77,99,000	
—Discussion not concluded	

NOTE *at the commencement of the speech denotes confirmation from the Member not received in time.

Printed by Ajanta Printers, Secunderabad,
for the Director, Government Printing Press, Hyderabad-A.P.

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
DEBATES

[Part II-Proceedings other than Questions and Answers]

OFFICIAL REPORT

Twenty second day of the Eleventh Session of the Andhra Pradesh Legislative Assembly

---

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 6th March, 1961

The House met at Half Past Eight of the Clock

[The Deputy Speaker in the Chair]

QUESTIONS AND ANSWERS

(SEE PART I)

BUSINESS OF THE HOUSE

శ్రీ బి అప్పారావు అధ్యక్షా, రూలు 74 క్రింద చెరుకు బెల్లం విషయమై తీర్మానం ఇచ్చినాను వ్యవసాయశాఖామాత్యులుకూడా సమాధానం ఇస్తామన్నారు ఇంకా రాలేదు.

డిప్యూటీ స్పీకర్ . వస్తాయిలెండి, తొందరపడనవసరం లేదు

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR 1961-62 VOTING OF DEMANDS FOR GRANTS

DEMAND No. I—Land Revenue Rs. 2,93,94,300

DEMAND No. XII—District Administration and Miscellaneous Rs. 5,03,47,000

DEMAND No XXXVII—Compensation to Zamindars Rs. 1,77,99.000

*శ్రీ బి. శంకరయ్య (బుచ్చిరెడ్డిపాలెం-జనరల్) అధ్యక్షా, Revenue demand ను మంత్రిగారు ప్రవేశ పెడుతూ ఆంధ్రప్రదేశ్‌కు అంతటికీ ఒకే ఇనాం బిల్లునుతీసుకుని రాబోతున్నానని చెప్పారు. ఆంధ్రదేశములో ముఖ్యంగా 1954వ సంవత్సరము వరకు గవర్నరు ఆర్డినెన్సువల్ల, తరువాత ప్రెసిడెంటుగారియాక్టుల వల్ల ఇనాం రైతులను భూములనుంచి తొలగించబడకుండా కొంత protec-

tion గా ఉండేది. తరువాత 1956వ సంవత్సరములో ఒక యాక్టును తెచ్చారు. దానివల్ల అంతకుముందు ఉన్న యాక్టును రిపీలు చేయడమైనది దానివల్ల రైతులకు ఉన్న protection కాస్తాపోయింది. అందుమీదట, ఇనాం రైతులను Inamdars భూములనుంచి తొలగించనారంభించారు అప్పటినుంచి ఇప్పటిదాకా మంత్రిగారు బిల్లును తెస్తున్నానని చెప్పడమేగాని, ఇంతవరకు బిల్లును తీసుకుని రాలేదు. రైతులు మాత్రము తొలగించబడుతున్నారు. గతములో కళా వెంకట్రావుగారు Estates Land Act కు సవరణ తెచ్చి, ఇనాం రైతులకు protection కలుగజేస్తామని హామీకూడ ఇచ్చారు ఇంతలో వారు చనిపోయినారు ఇనాందార్లు మాత్రం రైతులను తొలగించడము జరుగుతునే ఉన్నది. Estates Land Act కు సవరణ తెచ్చినను కొంతవరకు బాగావుండేది రైతులకు ఒక protection అనేది ఏర్పడేది కాని ఇంతవరకు ఏదీ జరగలేదు ఈ విషయాన్ని గురించి విచారించకుండ రెండుప్రాంతాలకు ఒకేబిల్లును తెస్తామని చెబుతున్నారు కాలయాపన జరగడమువల్ల ఇనాం రైతులు కోర్టులకు వెళ్ళినవారు, భూములు కోల్పోవడము కాకుండా, చేతులలో ఉన్నడబ్బు పోయింది. కోర్టులకు తిరగలేకపోయి, కొంతమంది విడిచివేశారు ఎన్నో బిల్లులు Select Committe వారి ఎదుట ఉన్నవి అవికూడ బైటికిరాలేదు. ఆ బిల్లులను ఎప్పుడు తెస్తారు? అవి వచ్చేలోగానైనా Estates Land Act కు ఒక సవరణ తెస్తే, రైతులకు protection చేకూరుతుందిగదా! ఆంధ్రలోగాని, తెలంగాణాలోగాని చినచిన్న Inams (Minor Inams) ఉన్నవి. ఇప్పుడు మంత్రిగారు తెస్తామన్న బిల్లు ఈ చిన్న ఇనాములకు వర్తిస్తుందేకాని, Estate villages కు వర్తించదు. తెలంగాణాలో ఉన్న Inam villages కు సంబంధించినంతవరకు ఇదివరకే Jagirdar Abolition Act ఉండనేవున్నది. అది రావడముతోనే, అక్కడ వున్న Inam villages అన్నీ రద్దు అయిపోయినవి. అవిపోగా, మిగిలినవి అన్నీ part villages యే. కాని ఆంధ్రప్రాంతములో ఆ విధముగ లేదు. ఆంధ్రకు సంబంధించినంతవరకు అమలువరచిన Estates Land Act లో లోపములు ఉండడమువల్ల, Inam villages ఆ Act యొక్క purview లోనికి రాకుండాపోయినవి. అందువల్ల Inamdars రైతులను తొలగించారు. 1956 వ సంవత్సరపు యాక్టు ప్రకారము ప్రభుత్వము రిజిష్టరులో నమోదుకాబడిన Whole Inam Villages ఉండినచోట compensation క్రింద ఇనాందారుకు ⅓ వంతు అని, మిగతాది రైతులకు అని, ఈ proportion లో పంచిపెట్టాలని అన్నారు. ఆ గ్రామం క్రింద వేలకువేలు ఎకరాలు ఉన్నప్పటికినీ అది మజరాగ్రామముగ ఉన్నట్లయితే ఆ భూమినంతయు ఇనాందారుకే ఇచ్చివేసి పట్టాలు ఇవ్వాలని అన్నారు. దానిని ఇంతవరకు సవరించ

లేదు. ఇది చాలా చిన్నసవరణ అయినా, దానిని ప్రభుత్వము తీసుకునిరాలేదు. ఈ సవరణ తెస్తామని 1956 లోనే మంత్రిగారు వాగ్దానముచేశారు. రైతులను తొలగించకుండా ఏలాంటి protection లేనందున తొలగించడము సాగించారు. కొన్ని కేసులు High Court కు వెళ్ళినవి కొన్ని Supreme Court కు కూడ వెళ్ళినవి. భూములు కోల్పోయినవారు కోల్పోగా, ఉన్న డబ్బుకూడ పోయింది. పేదరైతులు కాబట్టి కోర్టులలో suits pursue చేయలేక, ఖర్చులు భరించలేక కొంతమంది వదిలివేశారు. కాబట్టి అలాంటిగ్రామాలకు సంబంధించినంతవరకైన Estates Land Act కు చిన్న సవరణ వెంటనే మంత్రిగారు తేవటానికి పూనుకుంటే, పేదరైతులకు కొంతవరకు తొలగించకుండా protection ఏర్పడుతుంది Part Inam Villages, Whole Inam Villages ఉన్నందున, వాటికి వేరువేరు సవరణలు తేవలసి ఉంటుంది. రెండింటికికలిపి బిల్లు తెస్తామని అంటే, ఇది రావటానికి చాలా కాలయాపన జరుగుతున్నది. మంత్రిగారు ఈ విషయములో తగు శ్రద్ధవహిస్తారని ఆశిస్తున్నాను– ఈ సవరణచట్టము వస్తే మధ్యదళారీలు అందరు పోతారు అని అన్నారు. ఇది వరకే పోయినారని ప్రచారము చేశారు. ఆంధ్రకు సంబంధించినంతవరకు దళారీలు లేనేలేరు తెలంగాణా విషయము తెలియదు. Minor Inams కు Part Inam Villeges కు భేదము ఉన్నది అందువల్ల అవి మజరాగ్రామాలు అయినా మేజరుగ్రామాలు అయినా, ప్రభుత్వమువారి రిజిష్టరులో నమోదు అయినవి అన్ని Inams కూడ Estates Land Act క్రిందకు రావాల్సి ఉన్నది. Inam Legislation వేరుచేస్తే, అన్యాయము జరుగుతుంది ఇదివరకే రైతులు ప్రభుత్వానికి 4, 5 సంవత్సరాలు శిస్తులు చెల్లించియున్నారు. అందువల్ల సర్వ హక్కులు వారికి ఏర్పడినవి. హక్కులు కొనుక్కోవడము జరిగింది. వాళ్ళు అమ్ముకోకుండా ప్రభుత్వము ఆ భూములమీద హక్కులు recognise చేయకుండా Inamdars యొక్క హక్కులే recognise చేస్తున్నది. ఆ విధముగ రైతులకు హక్కులు ఏర్పడి తరతరాలుగా అనుభవిస్తున్నారు అలాంటి హక్కును legalise చేయకుండా ప్రభుత్వము abolish చేసింది. ఇది రైతులకు చాలా అన్యాయము చేసినట్లే అయినది. ఈ విషయములో కూడ రైతులకు హక్కులు ఏర్పడినచోట్లలో వారికి నష్టపరిహారము ఇవ్వవలసియున్నది. ఆ విధముగచేస్తే పోరంబోకులు, చెరువులు ఏమవుతవి? ప్రభుత్వము ఈ విషయమును గురించి విచారించకపోతే గందరగోళము ఏర్పడుతుంది. రైతులకు నష్టము ఏర్పడుతుంది. కాబట్టి Estates Land Act కు ఒక amendmet తెచ్చి, ఆంధ్రకు సంబంధించినంతవరకు మజరాగ్రామాలకు, గవర్నమెంటు రిజిష్టరులో నమోదు చేయబడిన Inam Villages కు, వెంటనే ఒక సవరణచట్టము

తేవాలని కోరుతున్నాను మిగిలిన ఇనాం గ్రామాలకు సంబంధించిన చట్టము తీసుకుని రావాలిగాని, మంత్రిగారు చెప్పినట్లు మాగాణీ అయితే 8 రెట్లు అని, మెట్ట అయితే 20 రెట్లు అని చట్టం తెస్తానంటే, ప్రయోజనములేదు. Part Villages కు చట్టము తేవచ్చునుగాని, Whole Inam Villages కు వేరుగా తేవాలిగాని, రెండింటిని చేర్చి చట్టము తెస్తే, చాలా గందరగోళము ఏర్పడుతుంది. 1956వ సంవత్సరపు యాక్టువల్ల చాలామంది వలసపోవలసి ఉంటుంది. ఇప్పటికి 10, 15 సంవత్సరములుగా చెరువులకు మరమ్మతులేదు. ఇనాం రైతులు వలసపోయినారు భూములు కోల్పోగా, వలస పోవడం జరిగింది. అందువల్ల దీనికి ప్రత్యేక చట్టము తెస్తారని ఆశిస్తున్నాను. మంత్రిగారు ఈ విషయమును గురించి పునఃపరిశీలన చేయవలసి ఉంటుంది

మాజిల్లాకు సంబంధించినంతవరకు ఇపుడు బంజరుభూములు ఎట్లా పంచారనే లెక్కలు అసలు ఇవ్వలేదు, మొత్తం రాష్ట్రమునకు సంబంధించి ఇచ్చారు. అవి ఆంధ్రకు సంబంధించినంతవరకు రాజకీయ బాధితులకు, శిపాయి జమాదార్లకు కలిపిఇచ్చారు. మూడులక్షల చిల్లర ఎకరాలు పంచామన్నారు అది సరయినదికాదు. రాజకీయ బాధితులంటే వంద ఎకరాలు, వెయ్యి ఎకరాలు ఉన్నవారా? మీరు ఇవ్వాళ బంజరుభూములను పంచడానికి లాండు లెస్ పూర్ అని జి. వో లు ఇచ్చి, స్టాఫ్‌ను వేసి పంచాలని చెబుతూ యీ రాజకీయ బాధితులు తీసుకున్నవన్నీ దీంట్లో కలిపారు. వారికి పరూలు అడ్డంరావు ఈ ప్రాజెక్టు భూములేవీ అడ్డంరావు వారికి పది ఎకరాల మెట్ట, అయిదు ఎకరాల మాగాణీ ఇచ్చినవి దాంట్లో కలుపకుండా సెపరేట్‌గా చూపాలని కోరుతున్నాను.

ఇపుడు నెల్లూరుజిల్లాకు సంబంధించినంతవరకు పదివేల ఎకరాలు టాంక్ బెడ్ లాండు అని చెప్పాం 1956 లో గోపాలరెడ్డిగారు కలెక్టరును, ఇంజనీరులను పరిశీలించి వారికెంతవరకు పట్టాలివ్వాలో చూడమని చెప్పారు. ఇపుడు మన మంత్రిగారు చదివిన రిపోర్టులో కలెక్టరుగారు, ఇంజనీరుగారు అది ఏమయినా పరిశీలించినట్లు ఉందా ? వారి అభిప్రాయాలు వ్రాశారని ఉంది. ఒక పరిశీలక సంఘమునూ, సబ్ డివిజనల్ ఆఫీసరునూ యీ రెండు శాలూకాలకు సంబంధించి పదివేల ఎకరాలకు సంబంధించి ప్రత్యేకంగా పరిశీలించమని ప్రభుత్వం ఒక ఆర్డరు ఇస్తే దానిని పరిశీలించకుండానే కలెక్టరు సబ్‌డివిజనల్ ఆఫీసరు, ఆర్. డి. వో. చెప్పారు కాబట్టి, ఒక హిందూపూరు చెరువు చూచి వచ్చారు కాబట్టి యీ రెండు తాలూకాలు ఇంతేనని చెప్పారు. ఇది చాలా అన్యాయం. కాబట్టి ముఖ్యమంత్రిగారు, పి. డబ్లు. డి. మంత్రిగారు అందరూ కలిసి హరిజనులు నూటికి 80 మంది, 90 మంది సాగుచేసుకుంటున్నారు కనుక

ఇది ప్రత్యేకంగా పరిశీలించాలని కోరుతున్నాను. ఈ నాగార్జున సాగర్ ప్రాజెక్టు అయినందువల్ల ఇపుడు యీ టెంపరరీ పట్టాలుకూడా అక్కడ ఇవ్వడం లేదు. అందువల్ల ప్రాజెక్టు వచ్చేవరకు టెంపరరీపట్టాలు ఇవ్వడానికి మంత్రిగారు ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్. అధ్యక్షా, నేను మన ఉపముఖ్యమంత్రిగారు ప్రతిపాదించిన భూమ్యాదాయశాఖ అభ్యర్థనను సంపూర్ణంగా బలపరుస్తున్నాను. అయితే యీ సందర్భంలో కొన్ని ముఖ్యమయిన సూచనలు వారి దృష్టికి తెస్తున్నాను. 'ఎడ్మినిస్ట్రేషన్‌నోట్' అనే పేరుతో వారు సభ్యులకు అందరికి అందచేసిన నోట్‌లో, యీ లాండ్ ఎసైన్‌మెంట్ పాలసీని గురించి కొన్ని ముఖ్య అంశాలు వారిదృష్టికి తెస్తాను.

అధ్యక్షా, యీ ప్రభుత్వభూమికి కేటాయింపు అనే విధానం ఈనాడు చాల విచిత్రంగా పరిణమించింది. ఈ భూములు కేటాయింపులో ప్రత్యేకంగా హరిజనులకు ప్రాధాన్యత ఇవ్వాలనే సమస్య ఈ ప్రభుత్వమేకాదు, హైద్రాబాద్ ప్రభుత్వకాలంలో, నైజాం సర్కారుకాలంలో కూడా ఉన్నది దానిని అనుసరించే హైద్రాబాద్ ప్రజాప్రభుత్వ కాలంలో రామకృష్ణారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, ఈ ఉపముఖ్యమంత్రిగారే అప్పుడు రెవిన్యూమంత్రిగా ఉండగా కొన్ని జి వో. లు చేశారు. అందులో కూడా చాలా స్పష్టంగా చెప్పబడింది. మొదట హరిజనులకు ప్రభుత్వభూములు పీలైనంతవరకు ఇవ్వాలని తరువాత తదితరులకు ఇవ్వాలని ఉన్నది ఆప్రకారం 1954 లో కూడా 14 వ నెంబరు గస్తీ ఒకటి చేశారు. ఆ గస్తీని అనుసరించి ఆయా గ్రామాదులలో నూటికి పదివంతులు గాయెరాను ఉన్నా లేకున్నా హరిజనులుగాని, భూములులేని పేదవారుగాని దున్నుకుంటున్నట్లయితే వారిని ఆయా భూములనుంచి తొలగించవద్దు, వారిపేర పట్టాచేయాలని, అట్లా గాయెరాను భూములకు పట్టాలిచ్చే అధికారం కలెక్టరులకే ఇవ్వబడిందని ప్రకటించబడింది కాని ఇపుడు ఇచ్చిన నోట్ చూస్తే అసలు కలెక్టరుకు గాయెరాను ఇచ్చే అధికారంలేనట్లు, ఈనాడు ఏదో రెవిన్యూబోర్డు ఈ అధికారాలు కలెక్టరులకు ఇవ్వబోతున్నట్లు, నూటికి పదిఎకరాలకు హెచ్చుగా గాయెరాను విస్తీర్ణము ఆ ఊరిలో ఉంటేనే ఇవ్వడానికి వీలుందని, అంతకి తక్కువఉంటే ఇవ్వడానికి వీలులేదని ఈ కొత్తరకమయిన అంశాలు ఇందులో పేర్కొనబడ్డాయి

అయితే ఇప్పుడు ఒక విషయం తమ దృష్టికి తేవలసియున్నది మన ఉపముఖ్యమంత్రిగారు, కళా వెంకటరావుగారి కాలంతో ఆంధ్ర తెలంగాణా రెండు ప్రాంతాలకు ఒకేవిధమైన policy ని అమలు పరుస్తామని 1724 నంబరు G. O ను ప్రవేశపెట్టినప్పుడు, ఈ ప్రాంతాలు వేరుగా ఉన్నాయని. ఆ 1724 G. O దీనికి

వర్తింపచేయరాదని వారు ప్రయత్నంచేసి గస్తీ నం. 14 ను తిరిగి పునర్వ్యవస్థీకరించడానికి కారణభూతులయ్యారు. పదేపదే అసెంబ్లీలో కూడా, అనేక ప్రశ్నలకు సమాధానాలు ఇస్తూ, వారు ఈ గస్తీ నం. 14 అమలులో ఉన్నదని చెప్పారు. కాని ఈ Administrative Note చూస్తే ఈ గస్తీ నం 14 ఉన్నదా, లేదా అనే ఒక సంశయం మాత్రం బయలుదేరుతుంది ఈ విషయం గురించి మంత్రిగారు తమ ఉపన్యాసములో వివరించవలెనని, ఈ గస్తీ నం 14 ఉన్నదా, లేదా తెలియజేయవలెనని కోరుతున్నాను తరువాత ఈ revised land assignment policy విషయంలో ఎప్పుడైతే ఆంధ్రకు Madras Land Revenue Act ప్రత్యేకంగా ఉన్నప్పుడు, తెలంగాణా ప్రాంతములో Hyderbad Land Revenue Act అని ప్రత్యేకంగా ఉన్నప్పుడు, ఈ రెంటికీ ఏకీకరణ జరగనప్పుడు, ఈరెండు Acts క్రింద ఒకేవిధమైన G O లు అమలు పరచడానికి అసలు ప్రభుత్వానికి అధికారం ఉన్నదా అనేది కొంత సంశయాస్పదంగా ఉన్నది అయితే, ఏ చట్టక్రిందనైనా ప్రభుత్వము ఒక G O వేసినప్పుడు, ఆ చట్టాన్ని ఉదహరిస్తూ, ఆ చట్టములోని ఫలానా సెక్షను ప్రకారంగా ప్రభుత్వానికి ఉన్న అధికారాలను పురస్కరించుకొని ఈ రకమైననియమావళి అమలు పరచడమవుతుందని చెప్పబడుతుంది. కాని, దురదృష్టవశాత్తు, ఈ revised Land assignment policy గురించి, చేయబడిన ఈ 1724 నంబరు G. O Hyderabad land Revenue Actను అనుసరించి చేయబడిందో లేక Madras land Revenue Act ను అనుసరించి చేయబడిందో తోచడంలేదు. ఈ Acts లోని అంశాలన్నిటికి సంబంధించి, complete గా ఒక నియమావళిని చేయుడానికి ఏ ప్రభుత్వానికైనా సాధ్యంకాదు. ఎట్లయినా, ఈ ఉభయ ప్రాంతాలలో అమలులో ఉన్న Land Revenue Acts ను పేర్కొనకుండా, కేవలంమంత్రుల దయాదాక్షిణ్యాలమీద ఆధారపడే విధంగా ఒక G. O జారీచేయడం జరిగింది. ఈ G.O లు ఎప్పుడుపడితే అప్పుడు రద్దుచేయడం జరుగుతుంది. రాజ్యాంగ చట్టరీత్యా, హరిజనులను ఆర్థికంగా, సాంఘికంగా బాగుపరచడానికి కొన్ని రక్షణలు కల్పించబడినవి. కాని, ఈ రక్షణలు వారికి ఏవిధంగా ఈనాడు కల్పించ బడుతున్నాయని చూస్తే, లక్ష కోకరిని చొప్పున ఈ హరిజనులకు శాసనసభ్యులుగా ఎన్నుకోవడం మాత్రమే కన్పిస్తుంది. ముఖ్యంగా వారి ఆర్థిక పరిస్థితులు బాగుపరచడానికి, సాంఘికంగా వారికి ఉన్న అసమానత్వమును తొలగించడానికి ప్రభుత్వము ప్రత్యేకంగా శ్రద్ధ వహించినట్లు మాత్రం కన్పించదు. అయితే నిజంగా ఈరెండు విషయాలు ప్రభుత్వదృష్టిలో ఉంటే, ఈ G. O ల పైన మాత్రం వారి పరిస్థితులు ఆధారపడి ఉండరాదు. ఈ G. O లకు బదులు నేను సూటిగా ఒక సూచన చేయదలచుకొన్నాను. గౌ. ఉప ముఖ్యమంత్రి

గారికి, ప్రత్యేకంగా హరిజనులలో ప్రప్రథమంగా ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి సంజీవయ్యగారికి ఒక సూచన చేయదలచుకొన్నాను. ఈ హరిజనులను నిజంగా బాగుపరచదలచుకొంటే, ఇటువంటి G O లు చేయడం కాకుండా, శాసనరీత్యా వీరికి రక్షణలు ఉన్న కాలములో హరిజనులుగాని, గిరిజనులుగాని వీరి కుటుంబాలకు చెందిన ప్రతి వ్యక్తిని పుట్టుకతో ఒక ఎకరానికి పట్టేదారుగా గుర్తించేవిధంగా చేయవలసిందని కోరుతున్నాను. అదేవిధంగా వారి ఆర్థిక పరిస్థితులను బాగుచేయదలచుకొంటే నెలసరి ఒక రూపాయ special pension గా గుర్తించేటట్లు చేయవలసిందని కోరుతున్నాను. ఇదేమీ క్రొత్తవిషయం కాదు ఇదే శాసనసభలో గౌరవనీయ ఉప ముఖ్యమంత్రిగారు తెలంగాణా జాగీరు కమ్యుటేషన్ రెగ్యులేషన్ బిల్లు అనేది ఒకటి ప్రవేశపెట్టారు. దానికి ఈ సభ ఆమోదం ఇచ్చింది Ex jagirdar కుటుంబాలలోని ప్రతి వ్యక్తికి, 60 సంవత్సరాల వృద్ధులు అనే పేరుతోనో, అశక్తులనే పేరుతోనో, అవ్యక్తులనే పేరుతోనో, విధవస్త్రీలనే పేరుతోనో, ఏదో ఒక రూపములో నెలసరి 25 రూపాయలు pension మాదిరి చెల్లించడానికి ప్రభుత్వము ఒప్పుకొన్నది. అలాంటప్పుడు, ఈ తరతరాలనుంచి వెనుకబడిన, ఆర్థికంగా అణచబడినవారిని బాగుపరచదలచుకొన్నప్పుడు నేను వారికి ఇచ్చేసూచన ఇది ఒక్కటే. వారికి రాజ్యాంగ చట్టరీత్యా కల్పించబడినటువంటి ఈ రక్షణకాలములో వారిని పుట్టుకతోనే ఒక ఎకరానికి పట్టేదారుగా గుర్తించవలసిందనిన్ని నెలసరి ఒక రూపాయ special pension గా గుర్తించవలసిందనిన్ని ఈ G. O ల పైన వారి అభివృద్ధి కార్యక్రమాలు ఆధారపడేవిధంగా చేయవలసిందని నేను వారిని కోరుతున్నాను. అంతేగాక, రాజకీయబాధితుల సమస్యకూడా ఉన్నది. దీనిని ఈ land assignment policy కి ప్రత్యేకించి ముడిపెట్టినారు. కాని, నిజంగా చూస్తే గాంధిగారి హరిజనోద్ధరణ కార్యక్రమంనుంచి, దేశంలో అధికారోత్పత్తి ఉద్యమంవరకు, ఈ ప్రభుత్వము భూములు పంచిపెట్టాలన్నప్పుడల్లా, హరిజనులకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది కాని ఈ భూవంపిణీ సమస్యకు మెల్ల మెల్లగా ఇతరులనుకూడా చేర్చారు. దానికితోడు, ఇప్పుడు రాజకీయ బాధితులనుకూడా అంటగట్టారు. రాజకీయ బాధితులు దేశ స్వాతంత్ర్యము కొరకు ఇంతవరకు తోడ్పడ్డారు. దానికొరకు వారు జీవితాలు అంకితము చేసుకొన్నారు. అంటే ఈ ఉద్యమానికి అంతర్భాగంగా ఉన్న హరిజనోద్ధరణ కూడా తమ జీవితాలను అంకితం చేసుకొన్నారు. కాని ఈనాడు కార్యక్రమాలు చూస్తే, ఏదో కొంత హరిజనులు దున్నుతున్న భూమికికూడా రాజకీయ బాధితులు అడ్డము వచ్చినట్లుగా, ఇట్లు హరిజనులకు వారిపైన ఒక విధమైన అసంతృప్తి ఏర్పడడం, చివరికి రాజకీయ బాధితులే తమ ఆశయాలకు

విరుద్ధంగా అది పరిణమించినట్లుగా ఆత్మవంచన చేసుకొనడం జరుగుతున్నది అయితే, రాజకీయ బాధితులను గౌరవించరాదని, నేను అనను. కాని ఇప్పుడు ఏవిధంగా అయితే, జాగీర్దారు కుటుంబాలకు నెలకు ఒక్కొక్క వ్యక్తికి 25 రూపాయలు ఏదోఒక రూపములో చెల్లించడానికి పూనుకున్నారో అదేవిధంగా ఈ రాజకీయ బాధితులకు ఎందుకు సహాయం చేయకూడదు, అని నేను మంత్రులను అడుగుతున్నాను మామూలుగా ఏదో రెండు ఎకరాలు, పది ఎకరాలు వాళ్ళకు ఇచ్చి, ఈ హరిజనులకు, వాళ్ళకు తగాదాలు పెట్టేదానికన్నా నిజంగా వారికి సహాయం చేయదలచుకొంటే, జాగీర్దార్లకు ఇచ్చినట్టుగా వారికి కూడా pension ఇవ్వమని కోరుతున్నాను ఇక హరిజనులకు, గిరిజనులకు భూములిచ్చే విషయంలో ఒక సమస్య ఉద్భవించింది వీరిలో పుట్టుకతో ప్రతివ్యక్తిని ఒక ఎకరాకు పట్టేదారుగా గుర్తించవలెనంటే, ఈ భూమి వారికి ఏవిధంగా కల్పించవలెననేది సమస్య దానికి మొట్టమొదట ప్రభుత్వ భూములలో ఎంతవరకు వీలు వుంటె, అంతవరకు వారికి ఇవ్వవచ్చు. ఆ తరువాత దేశంలో చాలావరకు లావారిను భూములు ఉన్నాయి. వాటికి లావునీ విధానం వర్తింపజేసి ఆవిధంగా కొంత పరిష్కారం చేయవచ్చు. అదికాదంటే భూదానం భూములు ఉన్నాయి. అవి ఇవ్వవచ్చు అంతేగాక ఈ భూసంస్కరణ విధానం అమలుపరచే సందర్భంలో మిగిలే భూములు కూడా ఈ కార్యక్రమానికి ఉపయోగించవచ్చు ఈవిధంగా చేసినట్లయితే, హరిజనులు కొద్దికాలంలోనే తమ కాళ్ళపైన తాము నిలబడే అవకాశం ఉంటుంది. అలాకాకుండా, ఏదో G. O ల పైన ఆధారపడితే, ఈ పదిసంవత్సరాలు కామకదా, నూరు సంవత్సరాలు వీటికి రక్షణలు కల్పించినా హరిజనుల పరిస్థితి మాత్రం మారేటట్లు కన్పించదు.

ఇంకొక విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ఆంధ్రలో జమాబందీ పద్ధతులు రైతులకు అనుకూలముగా ఉన్నాయి. కాని తెలంగాణాలో ఈ జమాబందీ విధానం పటేలు పట్వారీ నుంచి పైవరకుకూడా చాలా అవినీతితో కూడుకొన్నది. దానివల్ల ఏర్పడే కష్టానికి రైతాంగం గురి అవుతున్నది. కనుక ఆంధ్రలో ఉన్న జమాబందీ పద్ధతి తెలంగాణాకు కూడ విస్తరింపజేయవలెనని ఇంతకుముందే కోరబడి ఉన్నది. ఇంతవరకు ఇది జరగలేదు. కనుక, ఆంధ్రలో ఉన్న జమాబందీ పద్ధతి తెలంగాణాకు వెంటనే విస్తరింపజేసి, ఇక్కడవున్న లోపభూయిష్టమైన పద్ధతిని తొలగించాలని నేను మంత్రిగారిని కోరుతున్నాను. అంతేకాదు, తెలంగాణాలో ఉండే ఈ జమాబందిని అనుసరించి, ప్రతిసంవత్సరం లావునీ భూములకు సంబంధించి శివాయిజమా పేరుతో ప్రత్యేకంగా హరి

జనులు, తదితర బీదవాళ్ళు చాలాకాలంగా చేసుకొంటున్న భూములకు పట్టాలు పొందడానికి వారు అర్హులుగా ఉన్నప్పటికినీ, సకాలానికి వారి పేర పట్టా కార్యాయిలు పూర్తికానందున వారిని అక్రమంగా, ఆక్రమించుకొన్న వారిగా గుర్తించి వారికి ఒకటికి పదిరూపాయల చొప్పున తావాన్లు విధించ బడుతున్నాయి.

మంత్రిగారికి తెలుసు. తెలంగాణాలో ఈ సంవత్సరం పంటలుపోయినవి ప్రజలు తిండికి, గుడ్డకు బాధపడుతున్నారు. చివరకు వ్యవసాయ పశువులను అమ్ముకొని కొన్ని ప్రాంతాలలో జీవిస్తున్నారు. ఈ జమాబందిలో ఒకటికి పదిరెట్లు తావాన్లు విధిస్తే బీదలు పరేషాన్ అవుతారు. ఈ మార్చి నుంచి ప్రారంభంకానున్న తెలంగాణా జమాబందిలో హరిజనులు, తదితర బీదలు దున్నే భూమిమీద ఎలాంటి పెనాల్టీస్, తావాన్లు విధించకుండ అధికార్లకు ఆదేశించాలని కోరుతున్నాను.

తెలంగాణాలో బలోచ్ ఈనాం భూములు అని కొందరికి ఉన్నవి. ఇవి పాతకాలపు జాగీర్ విధానం అవశేషముగా మిగిలి ఉన్నవి. వెట్టి, బేగారీలు శాసనరీత్యా రద్దుచేసినా, పటేలు పట్వారీలు వెనుకటి అలవాటు ప్రకారం వీరు వెట్టిచేయాలని నిర్బంధపెడుతున్నారు. ఈనాడు ప్రభుత్వం వ్యవసాయ రీత్యా బాగుపడటానికి కల్పిస్తున్న సదుపాయాలకు బలవత్తా ఈనాంభూములు శాకట్టు పెట్టి లాభపడుటకు ఉపకరించుటలేదు. కావరికారులు, నీరెళ్ళ పేర ఉన్న భూములు పట్టాలుచేసిన మాదిరి బలవత్తా ఈనాములు వెంటనే రద్దుచేసి వారి పేర పట్టాలు చేయాలని మంత్రిగారిని కోరుతున్నాను

తెలంగాణాలో పటేల్ పట్వారీలకు వతన్‌దారీ విధానం ఉన్నది దీని వల్ల చెప్పలేని అన్యాయాలు గ్రామాలలో జరుగుచున్నవి. ఈ విధానాన్ని వెంటనే రద్దుచేసి, వీరిని వీలైతే గ్రామ పంచాయితీ పరిధిలో ఉండే village accountants గా, Executive Officers గా చేయాలని కోరుతున్నాను.

హరిజనుల స్థల సేకరణ కార్యక్రమం యావత్తూ దానికి సంబంధించిన అధికారాలు Land Acquisition Act ననుసరించి గాని, Land Revenue Act ననుసరించి గాని రెవిన్యూ అధికారులకు ఉన్నవి. దానికి సంబంధించిన డబ్బు రెవిన్యూ డిపార్టుమెంటుకు లేదు, సోషల్ సర్వీసు డిపార్టుమెంటుకు ఉన్నది అందువల్ల వీరిద్దరి మధ్య తిరుగుతూ, "ఇద్దరి తురకల మధ్య ముర్గీ ముర్దార్" అన్నట్లు అవుతోంది. అందువల్ల land acquisition కార్యక్రమం కుంటుపడుతోంది. ఇక్కడ బడ్జెట్ శాంక్షన్ అవగానే రెవిన్యూ బోర్డుకు

తరలించి, ఆ యా తాశీల్సుకు కేటాయించి, యీ కార్యక్రమం వెంటనే చేపట్టటానికి ఆదేశించాలని కోరుతున్నాను.

హైదరాబాదు ప్రభుత్వ కాలంలోనే యిక్కడ Executive నుంచి న్యాయాన్ని వేరుచేశారు. కాని యిప్పటికి రెవిన్యూ డిపార్టుమెంట్సులో భూమికి సంబంధించిన తగాదాలకు, లెసెన్సుకి సంబంధించి న్యాయతీర్పులు యిచ్చే అధికారం యిప్పటికి రెవిన్యూ అధికారులకు ఉన్నది ఇది అన్యాయం. దేశంలో ప్లానింగ్ కార్యక్రమాలు వచ్చి రెవిన్యూ అధికారులకు క్షణం తీరిక లేకుండఉంటే ఒక్కొక్క కేసును విచారించుటకు సంవత్సరాలకొలది టైము పడుతోంది గనుక, న్యాయ అధికారాన్ని వెంటనే రెవిన్యూ అధికారుల నుంచి తొలగించి, కోర్టుసకు వప్పగించాలని మనవిచేస్తున్నాను.

తెలంగాణాలో రెవిన్యూబోర్డు ఒక గస్తీ ప్రవేశపెట్టింది. లాయర్సు, ప్లీడర్సు మొదలైనవారు land assignment cases లో గాని, విరాసత్ కేసులలో గాని, మొదలగు 5, 6 కేసులలో పైరవీ చేయరాదని నిషేధించింది వారి కిచ్చిన సనదులలో పైరవీ చేయవచ్చునని అధికారం యిచ్చారు. ఇప్పుడు యీ గస్తీ దానికి శాసనరీత్యా విరుద్ధముగా ఉన్నది. ఈ జీ. ఓ. ను వెంటనే రద్దుచేసి, లాయర్సుకు ఆ కేసులలో పనిచేసే అవకాశం కల్పించాలని కోరుతున్నాను.

నా నియోజకవర్గానికి సంబంధించి నాగర్‌కర్నూలు తాశీలులో 4 వేల లావోనీ అర్జీలు పెండింగ్‌లో ఉన్నవి. ప్రత్యేక సిబ్బందిని యీ కార్యక్రమం పూర్తిచేయటానికి యిచ్చారు. కాని తాశీల్దారు 4 వేల అర్జీలు మల్లెకట్టి మూల పెట్టేశాడు. లావనీ సిబ్బందికి యీ అర్జీలను వప్పగించుటలేదు. లావనీ గిర్దావర్లు గ్రామాలకు వెళ్లి అర్జీలు అడుగుతున్నారు. ప్రజలు తమ అర్జీలు తాశీల్దారు వద్ద ఉన్నవని, వారి నుంచి తీసుకోవలెనని కోరినారు. కాని లావనీ గిర్దావర్లు ఆ అర్జీలు తమకు రాలేదని, అవసరమైతే వారినే తాశీల్దారును అడగమంటున్నారు. ప్రత్యేక సిబ్బందిని కేటాయించుటకు ముందు తాశీలులో యిచ్చిన అర్జీలు తీసుకోవద్దని ప్రభుత్వం ఆదేశించిందా? నాలుగువేల అర్జీలు పెండింగ్‌లో ఉన్నవి. లావనీ సిబ్బంది అర్జీలు లేవని అంటున్నారు. ఇది అన్యాయం. నాగర్‌కర్నూల్ తాశీల్‌దారు గారిని వారి వద్ద పెండింగులో ఉన్న అర్జీలను లావనీ సిబ్బందికి వప్పగించేందుకు ఉత్తర్వులు పంపాలని కోరుతున్నాను.

*శ్రీ ఎమ్. బాగారెడ్డి : అధ్యక్షా, రెవిన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకొన్నాను. మన ప్రభు

త్వంలో నేడు సామాన్య ప్రజలు ఒక విషయమై ఎక్కువ బాధపడుతున్నారు. ప్రభుత్వ ఆఫీసులలో పనులు జరగాలంటే చాలా ఆలస్యం జరుగుతోంది. Red-tapism ఎక్కువగా ఉన్నది. నా నియోజకవర్గంలో ఒక ఉదాహరణ యిస్తాను , మెదక్ జిల్లా జహీరాబాదు తాలూకాలో అల్లాదుర్గ్-మటల్‌కుంట అనే రోడ్డు 10 సంవత్సరాలకు పూర్వం నిర్మించబడినది. 10 సంవత్సరాల పూర్వమే పట్టాదార్ల భూములు assign చేయబడినవి./ రోడ్డు నిర్మాణం అయినది. కాని కొన్ని గ్రామాలవారికి కాంపెన్సేషన్ 10 సంవత్సముల నుంచి దొరకలేదు. ఖారిజ్ కాలేదని ప్రతిసంవత్సరం రెవిన్యూ వసూలు చేస్తున్నారు. దీని విషయం అసెంబ్లీలో ప్రశ్నలు అడిగాను. కలెక్టరుగారి దృష్టికి ఎన్నోసార్లు తెచ్చాను. P. W. D. వారిని అడిగితే రెవిన్యూ డిపార్టుమెంటు నుంచి స్టేట్‌మెంట్సు రాలేదు, డబ్బు ఉన్నది, కాని రెవిన్యూ నుంచి వస్తే యిస్తామని అంటున్నారు. ఈ red-tapism, delay తగ్గించుటకు ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. Administrative / Reforms Committee ని వేశారు. ముఖ్యమంత్రిగారికి మనవిచేశాను - ఆ కమిటీలో non-officials కూడ ఉంటే బాగుంటుంది. ఆ కమిటీ కొన్ని రికమెండేషన్సు చేసింది. రెవిన్యూ డిపార్టుమెంటుకు/సంబంధించి ప్రజల సౌకర్యము కొరకు కొన్ని మార్పులు చేయాలని సూచిస్తున్నాను. రెవిన్యూ బోర్డును బ్రిటిష్ సామ్రాజ్య కాలములో వారి సిద్ధాంతాలకు అనుగుణ్యంగా ఏర్పాటు చేసుకొన్నారు /అది యీ కాలములో red-tapisun కు పనియిస్తోంది. డిస్ట్రిక్టులో డిప్యూటి కలెక్టరేటుకు అప్పీలు చేయటం, డిలే కొరకు కారణంగా ఉంటోంది. అందువల్ల డిప్యూటీ కలెక్టర్సు ఆఫీసులు, రెవిన్యూబోర్డు|రద్దుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. గ్రామస్థాయిలో పటేల్, పట్వారీల హెరిడిటరీసిస్టమ్, నేడు మార్పుచెందిన పంచాయితీ రాజ్యపరిస్థితులలో obstacle గా పనిచేస్తోంది./ వీరి విషయంలో ఈ మంత్రిగారు వెనకటి రామకృష్ణరావుగారి ప్రభుత్వంలో ఒక బిల్లు తెచ్చారని విన్నాను. గ్రామాలలో పటేల్ పట్వారీలు, పంచాయితీ కమిటీలను|ఏ తీరుగా failure చేయాలనే ఆలోచనలో ఉన్నారు. ఈ వ్యవస్థను రద్దుచేస్తే పంచాయితీరాజ్య అభివృద్ధికొరకు బాగా పనిచేయవచ్చును. ఒక ఉదాహరణ| చెబుతాను. జహీరాబాదు తాలూకాలో ఇందూర్ పంచాయితీ కమిటీలో పోలీసుపటేల్ సర్‌పంచ్‌కి చిట్టీలు యివ్వలేదు. ఈ విషయములో కలెక్టరుకు, తాశిల్దారుకు, అందరికీ మనవిచేశాను. సర్‌పంచ్‌ని/పోలీస్‌అమీన్లు వారు కలిసి కొట్టించి చిట్టీలు యివ్వకుండ పటేల్‌వద్ద ఉంచుకున్నాడు.

ఈ విధమైన పరిస్థితిలో పటేల్ పట్వారీల హెరిడిటరీ సిస్టమ్‌ను ఎబాలిష్ చేస్తేగాని, పంచాయితీసమితులు పనిచేయటానికి వీలుండదు. రాజస్థాన్‌లో

వాళ్లు వ్రాసే పాణీలు, కాస్రాలు, చేఫసలాలు మొదలైనవి ఏవైతే ఉంటాయో వాటిని పంచాయతీసమితినుండి కన్‌ఫరమ్ చేయించుకొంటారు. దానిమీద సంతకం చేయించుకొంటారు ఆ విధమైన సిస్టమ్ మన ప్రభుత్వంకూడ అనుసరిస్తే బాగుంటుందని నేనుమనవిచేస్తున్నాను. జహీరాబాద్ తాలూకా మన ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్నటువంటి తాలూకా అయినప్పటికీ, అక్కడ ఉన్న పటేల్ పట్వారీలు తమ దస్త్రాలు, రికార్డులు మరాటీ, మోడీ భాషలలో వ్రాస్తున్నారు ప్రజలకు ఆ భాష రానందువల్ల వారు ఏమి వ్రాసింది తెలియదు. ప్రజలను ఎక్స్‌ప్లాయిట్ చేయటానికి ఇది ఒక కారణంగా ఉంటుంది. కాబట్టి ప్రభుత్వం అక్కడ పటేల్ పట్వారీలు తెలుగుభాషలో రికార్డ్స్ వ్రాసేటట్లు చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. జహీరాబాద్, నారాయణఖేడ్ తాలూకాలలోని పాయిగా గ్రామాలలో ఖుష్కీభూమిలో ఎకరానికి పదెనిమిది రూపాయలు శిస్తు ఉండెను. ప్రక్కన ఉన్న ఖాల్సాగ్రామాలలో ఎకరానికి రెండురూపాయలుమాత్రమే శిస్తు ఉన్నది. హైదరాబాద్ ప్రభుత్వకాలంలో పాయిగా గ్రామాలవారు ప్రభుత్వం వద్దకు రిప్రజెంట్ చేస్తే నాలుగోవంతు శిస్తు రెమిషన్ ఇచ్చారు. ప్రతిసంవత్సరం రెమిషన్‌కొరకు ఇక్కడ రెవిన్యూ డిపార్టుమెంట్ నుండి ఆర్డర్స్ పోవాలి. రివిన్యూడిపార్టుమెంటునుండి ఆర్డర్స్ పోవటంలో డిలే అయితే, అక్కడ పటేల్ పట్వారీలు మొత్తం శిస్తు వసూలుచేస్తారు. మొత్తం వసూలుచేసిన తర్వాత, తిరిగి రైతులకు వాపసుచేసేసమయంలో కొంత నడుమనున్న పటేల్ పట్వారీలు తినేస్తున్నారు. కాబట్టి అక్కడ శిస్తు రెమిషన్‌ఇస్తూ, పర్మనెంట్‌గా ఆర్డర్ ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. పాయిగా గ్రామాలలో నాలుగోవంతు శిస్తు రెమిషన్ ఇచ్చినప్పటికీ, ప్రక్కన ఉన్న ఖాల్సాగ్రామాలకన్నా రెండింతలు శిస్తు ఉన్నది ఖాల్సాగ్రామాలలో రెండురూపాయలు ఉంటే, పాయిగా గ్రామాలలో ఐదారురూపాయలు శిస్తు ఉన్నది. పాయిగా గ్రామాలలో లాండ్ రెవిన్యూ ఖాల్సాగ్రామాలలో లాండ్ రెవిన్యూతోపాటు సమానం కావాలని కోరుతున్నాను. ప్రభుత్వం ఇనాము ఎబాలిషన్ యాక్టు చేసింది. దాని తాలూకు రూల్సుకూడ వచ్చినవి. ఏ కారణంచేతనో ఆ రూల్సును తిరిగి రద్దుచేసినట్లు తెలుస్తున్నది. దానివల్ల ఇనాందారులు జాగీర్దారులు ఎంతోమంది రైతులను భూములనుండి వెళ్ళగొడుతున్నారు. తమ భూములను అమ్ముకొంటున్నారు. ఖాబిజెఖదీమ్‌కు ఏవైతే అధికారాలివ్వాలనే ఉద్దేశంతో యీ యాక్టు చేసిందో, ఆ ఉద్దేశాలు నెరవేరకుండా పోవటం జరుగుతున్నది. పైగా ఆ ఉద్దేశాలకు వ్యతిరేకంగా జాగీర్దార్లు, ఇనాందార్లు భూములన్నీ అమ్మివేశారు. చాలామందిని భూములనుండి బేదఖలు చేస్తున్నారు. ఎన్నో సంవత్సరాలనుండి భూములలో ఉన్నవారికి ఎటువంటి సహూలత్ దొరకకుండాపోయింది. కాబట్టి

ప్రభుత్వం తొందరగా ఇనాము ఎబాలిషన్ యాక్టు క్రింద రూల్సు ఫ్రేమ్ చేసి రైతులకు మేలు కలుగజేయవలసిందిగా మనవి చేస్తున్నాను. కమర్షియల్ క్రాప్స్‌పై వేయబడిన టాక్స్ గురించి మనవిచేస్తాను. చెఱుకు పోయిన సంవత్సరము 50, 60 రూపాయలవరకు పల్లా ఉన్నది. జహీరాబాద్ మార్కెట్‌లో యీ సంవత్సరము 25 నుండి 28 వరకు పల్లా ధర ఉన్నది. ధరలు పడిపోయినవిగాని, కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ మాత్రము తగ్గలేదు ఇటువంటి పరిస్థితులలో చెఱుకు ఉత్పత్తిదారులపై వేసిన ఐదు రూపాయల టాక్సును ప్రభుత్వము సస్పెండ్ చేయాలని కోరుతున్నాను. 2 రూపాయలు ఏదైతే సేల్సుటాక్స ఉండెనో, అదికూడ సస్పెండ్ చేయించాలని కోరుతున్నాను. బెల్లం ఎగుమతి కొరకు ప్రభుత్వం ప్రయత్నం చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను హైదరాబాద్ ప్రభుత్వం ఇదివరకు ఎగ్రికల్చరల్ డెట్ రిలీఫ్ యాక్టు ఒకటి పాస్‌చేశారు. దానివల్ల రైతులకు మంచి ప్రయోజనం ఉంటుంది. ఆ చట్టంవల్ల రైతులు అధిక వడ్డీతో షావుకార్ల వద్దనుండి అప్పులు తెచ్చుకొనే అవసరం ఉండదు. ఆ యాక్టులో కొంతక్లైమ్ నిర్ణయించి,—ఆ క్లైములోపల రైతులు లాభంపొందే అవకాశం కల్పించటం ఆవసరం. ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్‌వారు ఒక కమిటీనివేసి, ఫారెస్ట్ భూములను ఒకసారి ఎలైన్‌మెంట్ చేసి ప్రజలకు ఇచ్చిన తర్వాత, తిరిగి ఎలైన్‌మెంట్ చేసి, రైతులకు ఇచ్చిన భూములన్నీ తీసుకొని అడవి వేయటానికి ఉపయోగిస్తున్నారు. ఈ రోజున, తహశీల్, కలక్టర్ ఆఫీసులలో ఉద్యోగస్థులు, రోజంతా నేషనల్ లోన్స్, స్మాల్ సేవింగ్స్ సెన్సెస్ వర్క్, మొదలైన పనులతోనే కాలం గడుపుతున్నారు. తప్పితే, ప్రజల కేసులను వేటిని విచారించటం లేదు. ప్రజల కేసులెన్నో పెండింగ్‌లో ఉన్నవి కలెక్టర్, తహశీల్ ఆఫీసులకు ఇప్పుడున్న బర్డన్‌ను తగ్గించాలి. స్మాల్ సేవింగ్స్, నేషనల్ సేవింగ్స్ వ్యవహారాలు పంచాయితీ సమితులకు, పంచాయితీలకు అప్పగించి, రెవిన్యూ డిపార్ట్‌మెంట్‌కు ఉన్న బర్డన్‌ను తగ్గించినట్లయితే, ప్రజల కేసులు పెండింగ్‌లో లేకుండా త్వరగా డిస్‌పోజ్ ఆఫ్ అవుతాయి. పి. డబ్ల్యు. డి. రోడ్స్, బ్రీచ్‌డ్ టాంక్స్ రిపేర్స్ కొరకు, లేక కొత్త టాంక్స్ కన్‌స్ట్రక్షన్స్ కొరకు కలెక్టర్, రెవిన్యూ ఆఫీసర్ ఒపీనియన్ తీసుకోవాలని చెబుతున్నారు. బ్రీచ్‌డ్‌టాంక్స్ మరమతు, కొత్త టాంక్‌ల నిర్మాణము చాలా ప్రాధాన్యత కలిగిన పనులు. వాటికి రెవిన్యూ ఆఫీసర్స్ ప్రాధాన్యత ఇవ్వకుండా ఉన్నారు నాలుగైదు సార్లు పి డబ్ల్యు.డి వారు రెవిన్యూ డిపార్టుమెంట్‌వారిని అడిగినప్పటికీ "మాకు సెన్సెస్‌వర్క్ ఉన్నది, స్మాల్‌సేవింగ్స్ పని ఉన్నది ; ఇప్పుడు టైమ్‌లేదు" అని చెప్పి జాప్యం చేస్తున్నారు. చాలా టాంక్స్, రోడ్స నిర్మాణాలకు సర్వేజరిగి, ఎస్టిమేట్స్ పూర్తయినప్పటికీ, కలెక్టర్ ఒపినియన్ రాలేదని

చెప్పి, వాటి నిర్మాణాన్ని అపుచేయటం జరిగింది. వాటిని తొందరగా నిర్మించ వలసిందిగా గవర్నమెంట్ ఆర్డర్స్ ఇవ్వాలని కోరుతున్నాను అసలు వాటికి రెవిన్యూ ఒపీనియన్ అవసరమా, కాదా, అన్నది ఆలోచించాలి. తహశీల్దారు లోకల్‌గా పోయి, ఎంక్వయిరీచేసి, అక్కడికక్కడే కేసెస్ డిస్‌పోజ్ అఫ్‌చేసే సిద్ధాంతం బొంబాయిలో ఉన్నట్లు విన్నాను ఆ సిద్ధాంతాన్ని ఇక్కడకూడ అమలులో పెడితే ప్రజలకు లాభం అవుతుంది, పనులు తొందరగా అవుతాయి; కేసెస్ తొందరగా డిస్‌పోజ్‌అఫ్ కాగలవని నేను భావిస్తూ ఇంతటితో నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

*శ్రీ పి. రాజగోపాలనాయుడు (తవనంపల్లి) : అధ్యక్షా, శ్రీ గోపాల రెడ్డిగారు ఆర్థికమంత్రిగా ఉన్నప్పుడు బడ్జెట్ రచనలో కొత్తవిధానాన్ని అనుస రిస్తూ వచ్చినారు. దానినే శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అక్షరాల అనుసరిస్తూ వస్తున్నారు ప్రభుత్వానికి వస్తున్న ఆదాయాన్ని తక్కువగా అంచనావేసి బడ్జెట్‌లో చూపటం అలవాటుగా పెట్టుకొన్నారు. పన్నులు వేసేదానికి ఇది ఒక కారణంగా చూపటం సులభంగా ఉంటుందనే ఉద్దేశంతో అలాంటిపద్ధతిని అనుసరిస్తూ వచ్చినారు. అందువల్లనే శ్రీ గోపాలరెడ్డిగారు ఆర్థిక మంత్రిగా ఉన్నకాలంలో, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక మొత్తం కాలంలో, 24 కోట్ల రూపాయలు అదనంగా పన్నులు వసూలు చేయాలనుకొంటే, సుమారు 50 కోట్ల రూపాయలు అదనంగా పన్నులు వసూలుచేసినారు. ఎందువల్ల అలా జరిగింది ? అంచనా వేసినదానికంటె హెచ్చుగా పన్నులు ఎలా వసూలు చేయ గలిగారు ? వారు ఎప్పుడూ తరుగుబడ్జెటు చూపి, అతరుగు పూర్తి చేయటానికి హెచ్చుగా పన్నులువేసి, మనరాష్ట్రానికి ఐదుకోట్ల రూపాయలు ఆదాయం వచ్చే చోట్ల ఒక కోటిరూపాయలు మాత్రమే ఆదాయం వస్తుందని అసెంబ్లీలో చూపి, హెచ్చు పన్నులు వసూలుచేయుటానికి ఆస్కారము కల్పించారు. ప్రభుత్వానికి 81 కోట్ల రూపాయలు ఆదాయం వస్తుందని అంచనావేస్తే, 87 కోట్ల రూపా యలు ఆదాయం వచ్చింది.

ఆదాయం 6 కోట్లకంటే హెచ్చు ఐనట్లు తెలుస్తున్నది. వీరికి అంచనాలు సక్రమంగా వేయాలని తెలియదా ? Budget అంటే ఏమిటి ? అంచనాలు వేసేటప్పుడు ఒకలక్ష 2 లక్షల రూపాయలు అటు ఇటుగా ఉండాలిగాని కోటాను కోట్ల రూపాయలు హెచ్చురావడం అనేది ఎక్కడైనా ఉన్నదా ? 2½ కోట్ల రూపాయలు లోటు ఉన్నదని చూపి ప్రజలదగ్గరనుంచి అదనంగా పన్నులు వసూలు చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యిలాగ బడ్జెటు తయారు చేసినదని చెప్పకతప్పదు. ఈ విధంగా అంచనాలు తయారుచేసి అదనపు

పన్నులు వేయాలనేటట్లయితే స్వతంత్రపార్టీ ఏ విధమైన పన్ను విధించినాసరే దానిని తీవ్రంగా ప్రతిఘటించాలని అనుకుంటున్నది. ఈ విధంగా అదనంగా పన్నులువేసి వసూలుచేసిన మొత్తాన్ని ప్రజలతో నిమిత్తం లేకుండా ప్లాన్ కోసం అది చేసిన ఋణాలకు వడ్డీలు చెల్లిస్తున్నారు. రెండవ పంచవర్ష ప్రణాళికలో కూడ 40 కోట్ల రూపాయలు వడ్డీ యివ్వవలసి వస్తున్నది. అలాగే సిబ్బందికికూడ 100 కి 75 వంతులు ఖర్చుపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు కాబట్టి ఈ పన్నులను స్వతంత్రపార్టీ తీవ్రంగా ప్రతిఘటిస్తుందని మంత్రిగారికి తెలియజేస్తున్నాను. రాష్ట్రంలో క్షామంవల్ల, వరదలవల్ల, అగ్నిప్రమాదాలవల్ల/ ప్రజలు ఎంతో బాధపడుతున్నారు వారికి సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో 75 లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం బడ్జెటులో కేటాయించుకుంటున్నాము. మన ఆంధ్రప్రదేశ్ చాల పేదప్రాంతంగా ఉన్నది. అలాంటప్పుడు 75 లక్షల రూపాయలు ప్రతిసంవత్సరం budget లో కేటాయించుకుని రోడ్డు వేయడం, చెరువులు మరమ్మతుచేయడం మొదలైన relief/works ప్రారంభం చేసి అప్పటికప్పుడు వచ్చిన బాధలను నివృత్తిచేసుకోవాలని అనుకోవడం కంటె శాశ్వతమైన నివారణ చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం పూనుకోవాలని, కోరుతూ ఉన్నాను. రాయలసీమలోనే కాకుండా కృష్ణా, గుంటూరు జిల్లాలలోని మెట్టతాలూకాలలో, తెలంగాణా ప్రాంతంలోని మెట్ట తాలూకాలలో ఎక్కడ అవసరం ఉన్నదో అక్కడ శాశ్వత చర్యలు/ తీసుకోవాలనేటట్లయితే సులభంగా ఒక స్కీమును అనుసరించేదానికి వీలు ఉన్నది. తుంగభద్ర ఎగువ కాలవకు షుమారు 20, 25 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 3 లక్షల/ఎకరాలు మాత్రమే సాగుచేసుకుంటున్నాము. తుంగభద్ర ఎగువకాలవ చాల అవసరం. అలాంటి ఎగువకాలవలు త్రవ్వించడానికి, రాయలసీమలోగాని, తెలంగాణాలో ఉత్తరోత్తర వీలులేకుండా ఉన్నది. కనుక ఎక్కడైతే ప్రాజెక్టులు కట్టడానికి వీలులేదో అలాంటి ప్రాంతాలలో బావులు త్రవ్వించినట్లయితే బాగుంటుంది. ఒక్కొక్క బావిక్రింద 2½ ఎకరాలు సాగు అవుతుంది. 2 లక్షల బావులు త్రవ్వించినట్లయితే 5 లక్షల ఎకరాలు సులభంగా సాగుచేయడానికి వీలు అవుతుంది. ఈనాడు 750 రూపాయలు మాత్రమే subsidy యిస్తున్నారు. 2 లక్షల బావులకు 15 కోట్ల రూపాయలకంటె ఎక్కువ ఖర్చుపెట్టనక్కర లేదు. ఈనాడు తుంగభద్ర ఎగువకాలవమీద 20 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి మూడు లక్షల ఎకరాలు మాత్రమే తీసుకు వస్తున్నాము. అలా కాకుండా 15 కోట్లు ఖర్చుపెట్టితే 5 లక్షల ఎకరాలు సులభంగా సాగులోకి తీసుకువచ్చేదానికి వీలుఉన్నది. కాబట్టి 2 లక్షల బావులు sanction చేసేందుకు ప్రయత్నము చేయాలి. Third Five Year Plan లో

వరద నిరోధక చర్యలకొరకు కొంత సొమ్ము కేటాయించినారుగాని క్షామ నివారణకోసం ఏమాత్రంకూడ కేటాయించి ఉండలేదు Third Five Year Plan లో famine protection కోసం ఎక్కువడబ్బు కేటాయించి ఉన్న ట్లయితే ఈ 5 ఏండ్లలో కొంత కార్యక్రమము చేసుకొనేదానికి వీలుఉండేది. మూడవ పంచవర్ష ప్రణాళికలో 50 వేల బావులకు subsidy యివ్వాలని చెప్పిఉన్నాము. ఇంకా 1½ లక్షల బావులుమాత్రమే మనకు కావాలి. ఇలా చేయడంవల్ల 5 లక్షల ఎకరాలు సాగులోకి వచ్చేదేకాకుండా మరొక సౌకర్యం కూడ ఉన్నది. ఒక బావి త్రవ్వడానికి 750 రూపాయలు యిస్తారు అంతకు మించిన రెట్లు, రెండు వేలరూపాయలదాకా మరల రైతులు ఖర్చుపెట్టుకుంటూ ఉన్నారు. ఆవిధంగా 45 కోట్ల రూపాయలు రైతులు ఖర్చుపెట్టడానికి వీలు ఉన్నది. రైతులను ఉత్సాహపరచి 750 రూపాయలు యిచ్చినట్లయితే మిగతాది వారంతటవారే ఖర్చుపెట్టుకొని 5 లక్షల ఎకరాలు యీప్రాంతంలో ఎల్లప్పుడు సాగుచేసుకునేదానికి వీలుఉంటుంది. ఇది ఎంత అభివృద్ధికరమైన మార్గమో ప్రభుత్వంవారే ఆలోచించాలి. ముఖ్యమంత్రిగారు గట్టిగా పట్టుపట్టి Third Five Year Plan లో అయితేనేమి, లేక Third Finance Commission యిచ్చే grants ద్వారా అయితేనేమి ఎక్కువడబ్బు రాబట్టుకొనేందుకు ప్రయత్నం చేయాలి మన రాష్ట్రంలో 100 అగ్నిప్రమాదాలకంటె ఎక్కువ జరగడంలేదు. జరిగినచోట చాల ఎక్కువగా నష్టపడుతున్నారు. 20, 30 రూపాయలు మాత్రమే ఖర్చుపెడుతున్నారు. Famine code ఎప్పుడో బ్రిటిషువాళ్లు తయారుచేసినది, ఇంకా ఆ పాతకాలంలోనే ఉండాలని రెవన్యూమంత్రిగారు అనుకున్నట్లయితే మా కేమీ అభ్యంతరంలేదు. మనది welfare state అని అనుకున్నట్లయితే modern days కు తగ్గట్టుగా social welfare కోసము, social justice కోసము, పేదవారి గుడిసెలు తగలబడిపోతే వారికి సహాయం చేసేదానికోసం famine code సవరించాలి. గుడిసె విలువలో సగముఅయినా ప్రభుత్వం వారికి యిచ్చేటట్లుగా famine code సవరించాలి. వరదబాధితులు ఉన్నారు, వారికికూడ సౌకర్యాలు కలిగించాలి. వరద నిరోధక చర్యలకొరకు కూడ grants ఎక్కువ కావాలి. క్షామానికి సంబంధించి, అగ్నిప్రమాదాలకు సంబంధించి మనం ఖర్చుపెట్టుకొనే డబ్బుఅంతా మిగిలించుకోవాలన్నట్లయితే crop insurance ఉండితీరాలి. అలాగే fire insurance కూడ పెట్టితీరాలి. Crop insurance పెట్టితీరాలని ఎన్నో ఏండ్లనుంచి ఆందోళన జరుగుతున్నది. శ్రీ నటరాజన్‌గారు Composite Madras State లో Crop insurance scheme పెట్టాలనే ఉద్దేశ్యంతో ఒక స్కీముకూడ వారు యిచ్చిఉన్నారు. అది workable గా ఉన్నది. అది వెనువెంటనే అమలుపెట్టడానికి వీలుఉన్నది. అలాగే

fire insurance కూడ సులభంగా పెట్టవచ్చు. 10, 15 ఏళ్లనుంచి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్ని అగ్నిప్రమాదాలు జరిగినాయో, ఎన్ని యిండ్లు దగ్ధం అయినాయో ఎంత నష్టం వచ్చిందో లెక్క వేసుకున్నట్లయితే Fire Insurance ద్వారా సులభంగా వాళ్లందరికి సౌకర్యాలు ఏర్పాటుచేసేదానికి వీలు ఉంటుంది. ప్రభుత్వంమీద పడుతున్న భారాన్నంతా తొలగించుకునే దానికి ప్రభుత్వానికి కూడ వీలు ఉంటుంది. కాబట్టి Fire Insurance, Crop Insurance అమలుపరచాలని కోరుతున్నాను సర్వే సరిహద్దు శాసనం సవరణచేయాలని కోరుతూ ఉన్నారు. ఇదివరకు సర్వే చేసినారు. Settlement కూడ జరిగింది. రైతులు జమిందారుల పరిపాలన నుంచి, జాగీరుదారుల పరిపాలన నుంచి, దేశముఖ్‌ల పరిపాలననుంచి విముక్తిచెంది తమ భూముల కన్నిటికీ ఎల్లలువేసి రాళ్ళువేసుకొంటే రెవెన్యూ అమాత్యుల క్రింద ఉన్న సర్వే డిపార్టుమెంటు చేసినది ఏమిటి? తాతలతరం నుంచి పట్టాలు వచ్చినవి, విక్రయానికి తీసుకున్నవి అన్నీ కూడ బంజరులని, పోరంబోకులని, అనాధీనాలని వ్రాసిపెట్టి ఆ పట్టాలమీద ఎలాంటి హక్కు లేకుండా చేసినారు. చదువులేనటువంటి రైతులకు భూమికి అంటించడం అయినది, గోడకు అంటించడమైనది, తలుపుకు అంటించడమైనది అని ఆ నోటీసులు వారికి చేర్చకనే time అయిపోయింది కాబట్టి మీ application ఇకమీదట తీసుకోవడంలేదు అని చెప్పినారు. ప్రభుత్వం పట్టాలు యిస్తాము అన్నారుగాని ప్రభుత్వము పుట్టినది మొదలు యింతవరకు 4 లక్షల ఎకరాలకు కూడ పట్టాలు యిచ్చి ఉండలేదు. వీరు సర్వే చేయించడంవల్ల యిదివరకు పట్టాలుగా ఉన్న భూములన్నీ-పోరంబోకులని, అనాధీనాలని వ్రాయబడినాయి ఇవి చిత్రగుప్తుని లెక్కలవంటివి. ఈ లెక్కలవల్ల షుమారు 5 లక్షల ఎకరాలు రైతులకు తాతల తరమునుంచి వస్తున్నటువంటివి గాని, విక్రయం తీసుకున్నటువంటి భూములుగాని అన్నీ కూడ అనాధీనాలయిపోయినాయని తెలుస్తున్నది. పట్టా యిస్తామని అంటూనే ఉన్నటువంటి పట్టాలను రద్దుచేస్తున్నారు. మంత్రిగారు దానిని సవరించేందుకు ప్రయత్నం చేయాలని నాకే కాదు, Treasury benches లో ఉన్నటువంటివారికి కూడ చాలమందికి కోరిక ఉన్నది. ఒక్క చిత్తూరుజిల్లాలోనే 35 వేలమంది పట్టాలు పోగొట్టుకున్నారు. అంతకంటె హెచ్చుమంది ఎన్నో నూర్లు, వేల చెట్లు పోగొట్టుకున్నారు. అన్నీ కూడ 2 (c) క్రింద పట్టాలు తీసుకుంటేనే తప్ప సాధ్యం కాదని చెప్పినారు. ఎంతో కష్టపడి పెంచిన వృక్షాలన్నీ నాది అని ప్రభుత్వం ఈనాడు లాగుకొంటూ ఉన్నది. వృక్షాలను నాటేందుకు రైతులను ప్రోత్సాహపరచేందుకు బదులు ప్రభుత్వం అన్నీ తనవేనని లాగుకుంటూ ఉంటే రైతులు ఏమి చేయగలరు? దీనిని సవరించవలసినదిగా చెప్పినప్పటికీ ప్రభుత్వం అందుకు పూనుకోలేదు,

దీనిని సవరించుటకొరకు నేను ఒక బిల్లును కూడ తీసుకువచ్చాను. దానిని చర్చించడానికి వారు అలవ్ చేయలేదు అంటే అర్థం ఏమిటి ? అయ్యా, నా భూమి పోయింది, దానికి సంబంధించి అప్లికేషన్ పెట్టుకుంటాను ; నాకు నోటీసు యివ్వలేదు కాబట్టి నేను మరల అప్పీలు చేసుకొనడానికి అవకాశం యివ్వండి అంటే– అందుకు కూడ అవకాశం యివ్వను అని అంటున్నారన్న మాట ఇది 'సూదిమొన మోపినంత కూడ యివ్వననే' దుర్యోధన పరిపాలన వలె వుంది. ప్రభుత్వం యికనైనా యీ సర్వే సరిహద్దుల చట్టమును సవరించడానికి పూనుకొనవలయునని కోరుతున్నాను. ప్రతిపక్షం నుండి కనుక యీ బిల్లు వచ్చినట్లయితే తమ పరువు ప్రతిష్ట పోతుందనుకుంటే, రెవిన్యూమంత్రిగారే పూనుకుని యీ శాసనమును సవరించడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను. ఈనాడు పట్టాలు యిస్తున్నాం అని చెప్పారు. కాని యీ పట్టాలు యివ్వడంలో ఎన్నో అవకతవకలు జరుగుతున్నాయి. పట్టాలు యివ్వడంలోని మొదటి స్టేజి– అప్లికేషన్స్ పెట్టుకొనడంలోనే యీ అవకతవక కనిపిస్తున్నది అప్లికేషన్‌లో సర్వేనెంబర్ వేయమన్నారు. సర్వేనెంబరు వేయకపోతే ఆ అప్లికేషన్‌ను రిజెక్టుచేస్తామని కూడ చెబుతున్నారు. ఇది చాలా విచారకరమైన విషయమని చెబుతున్నాను. అమాయకులైన పేద కూలీలు యీ సర్వే నెంబరు కావాలంటే ఎన్నో చిక్కులకు లోనుకావలసివస్తున్నది. తాలూకా కచేరీలో ఒక రిజిస్టరు పెట్టారట. అందులో సర్వేనెంబర్లు వ్రాసి పెట్టారట. ఎవరిని అడిగితే అక్కడ చెబుతారు? గ్రామకరణం అక్కడనే వున్నాడు. అతను చెప్పడు. వారు తప్పక చెప్పవలయునని రెవిన్యూమంత్రిగారు గనుక ఆర్డర్సు జారీచేస్తే వారికి సర్వేనెంబర్లు తెలిసే అవకాశముంటుంది లేక పోయినట్లయితే వారు యిరవై, ముప్ఫయి రూపాయిలు కూడ తీసుకొనడం జరుగుతున్నది ఈవిధంగా అసలు అప్లికేషన్ పెట్టుకోనివ్వని పరిస్థితులు యీనాడు వున్నవి. కనుక నేను యింతకుముందు చెప్పినట్లు మంత్రిగారు, గ్రామకరణం తప్పక సర్వేనెంబరు యివ్వవలయునని ఆర్డర్సు జారీచేయవలసిందిగా మరొకసారి కోరుతున్నాను లేకపోతే వారికి పట్టాలు వచ్చే పరిస్థితికూడ వుండదు. సర్వే కూడ సక్రమంగా జరగాలి. మాకు యిచ్చిన లెక్కల ప్రకారం ప్రతి ఫిర్కాలోను పోరంబోకులు గాని, గాయెరానులు గాని, బంచిరాయిగాని 30, 40 ఎకరాలకు పైనవున్న వాటిని సర్వేచేసి, సబ్-డివైడ్ చేయవలసిన అవసరమున్నది. అందుకు సర్వేయర్ల ఆవశ్యకత యున్నది. ఈనాడు నియమించిన సర్వేయర్లు ఎంతమాత్రం చాలరు. ఇప్పుడున్న వారితోనే పని జరగాలంటే పదెనిమిదేళ్లవరకు యిది పూర్తికాదు. అందువలన వెంటనే పట్టాలుయివ్వడానికి కూడ వీలువుండదు. ఇతర రెవిన్యూస్టాఫ్ యీసమస్యను పరిష్కరించలేదుగనుక

పిరిసంఖ్య హెచ్చించవలసిన అవసరం ఎంతైనావున్నదని మరొకసారి నేను మనవి చేస్తున్నాను. మరొక సమస్యకూడ ఈనాడు ఆంధ్రదేశములో వున్నది. అది జాయింట్ పట్టాలకు సంబంధించినది వారికి అప్పులు పుట్టడంలేదు అందువలన వాటిని విడగొట్టి ఏక పట్టాలుగా మార్చవలసిన అవసరం వుంది అంతేగాదు, ఈనాడు రైతులు ఆ విధంగా విడివడవలయునన్న వారికి ఎంత భూమి వున్నదో, ఎంత శిస్తు కట్టవలయునో యీ మొదలగు వివరములు వారికి తెలియుటలేదు. శిస్తుకట్టుకుని రశీదులయితే కొన్నిచోట్ల యిస్తున్నారుగాని, ఫలానా ఫలానా సర్వే నెంబరుకు యింత శిస్తు కట్టవలసివుంది, అనే వివరాలు మాత్రం యివ్వడం లేదు. డిమాండు యిచ్చాము కాబట్టి అంతా కట్టవలయునని బలవంతంగా వసూలుచేయడం కూడ జరుగుతున్నది కనుక, ఈ పద్ధతి మారవలసిన అవసరం వుంది ఏ సంవత్సరమునకు, ఏ సర్వేనెంబరుకు ఎంత శిస్తు కట్టవలసియున్నది వివరంగా లెక్కలు అందజేయవలసిన బాధ్యత ప్రభుత్వంపై యున్నదని, అందుకు ఏర్పాట్లు చేయవలసి యున్నదని మనవిజేస్తున్నాను అందువలన వారు గ్రామోద్యోగుల చుట్టూ తాము కట్టవలయునని తెలుసుకొనుటకు తిరగవలసిన అవసరం కూడ ఏర్పడదు.

సుప్రీంకోర్టు డెసిషన్ వచ్చిన తరువాత ఈ గ్రామోద్యోగుల స్థితి ఏమిటో తెలియకుండా వుంది ఆయా ప్రాంతములలో జరుగుతున్న వసూళ్లు, ఖర్చులకు సంబంధించి నేనొక ఉదాహరణ మాత్రం చెబుతాను. ఆ మధ్య చిత్తూరు జిల్లాకు సంబంధించి నేను లెక్కలు చూశాను వడలు, బీడీలు మొదలగు చిన్నచిన్న వస్తువులు అమ్ముకునే ముసలివారినుండి లైసెన్సు ఫీజు క్రింద 24 వేల రూపాయిలు వసూలుచేశారు. అందులో 20 వేల రూపాయిలు ఆ వసూలుచేసే యినస్పెక్టర్సుకు యిస్తున్నారు. అంటే—జిల్లాబోర్డుకు వచ్చే నాలుగువేల రూపాయిలకొరకు 20 వేల రూపాయిల వరకు అటువంటివారినుండి వసూలుచేస్తున్నారన్నమాట. ఆ డబ్బుతో యిద్దరుముగ్గురు యినస్పెక్టర్సును మేపుతున్నారు. ఇక, ఈ గ్రామోద్యోగుల గతి ఏమిటి ? వీరికి వారసత్వ హక్కులున్నాయా? లేదా? లేకపోతే ఈ విషయమై ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదో ఈ సమయంలో రెవిన్యూమంత్రిగారు స్పష్టంచేస్తే మంచిదని నేను వారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

ఈ పన్నులు వేయడంలోకూడ అనంతపురం జిల్లాలో ఒక విధానం చిత్తూరుజిల్లాలో ఒక విధానం, కడపజిల్లాలో ఒక విధానం, ఖమ్మంజిల్లాలో ఒక విధానం అనుసరించబడుతున్నాయి. ఏటికాల్వలక్రింద వుండే భూములకు శిస్తు లేదు. దాని ఉద్దేశం ఏమిటి ? అక్కడ రైతులు ఎంతో శ్రమచేసి, కష్టపడి నీరు తెచ్చుకుంటారు కాబట్టి శిస్తులేకుండా చేయడం జరుగుతోంది ప్రభుత్వం కనుక

ఏవైనా వనరులు ఏర్పాటు చేసినట్లయితే రిటర్న్‌గా వసూలు చేస్తుంది. అయితే ఈ విధాన నియమాలు అనంతపురం జిల్లాలో అమలు జరగడంలేదు. ఎందువలన ఈ వ్యత్యాసం జరుగుతున్నదో తెలియడంలేదు. ఇప్పటికైనా దీనిని ప్రత్యేకంగా ఆలోచించాలని కోరుతున్నాను.

ఈనాడు బెల్లంధర పడిపోయిందనే విషయం అందరికీ తెలుసు. దానిపై సేల్సుటాక్సు రద్దుచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని అంటున్నారు దీనిని పూర్తిగా రద్దుచేయాలని నేను కోరుతున్నాను. వ్యాపారపంటలపై పన్ను అని కార్వేటినగర్ జోన్‌లో పైరువారి తీరువవుండేది. అందువలన ఆ జమీందారీలు పోవాలని రామకృష్ణ రాజుగారిలాంటి పెద్దలుకూడ ఆందోళనచేశారు తత్ఫలితంగా అప్పుడది రద్దు అయినా యిప్పుడువున్న కాంగ్రెసు పెద్దలంతా దేశం మొత్తంమీద యీ పైరువారి తీరువను వ్యాప్తిచేసినారు. ఈనాడు చెరకుపంట అంతా నాశనమైపోయినదని, చాలా తక్కువపంట మాత్రమే వచ్చినదని అందరికీ తెలుసు. పండకపోయినప్పటికి దానిపై రు. 6-9-0 లు వసూలుచేస్తున్నారు. ఇది ఎంత విపరీతమైన పరిస్థితో ఆలోచించండి. చెరకుపై యీ అడిషనల్ టాక్సేషన్ గత సంవత్సరమునకు, యీ సంవత్సరమునకుకూడ, తీసివేయాలని నేను కోరుతున్నాను. అంతేగాక, యిందులో యింకొక సాధకబాధకంగూడ వున్నది. చెరకుగాని, వేరుశెనగగాని లేక మిర్చిగాని అరఎకరంవేస్తే ఒకటిన్నర, రెండు, మూడు ఎకరాలని కరణాలు వ్రాయడానికికూడ వీలు కలుగుతున్నది

అందువల్ల గ్రామోద్యోగస్థులకు రైతులకు మధ్య ఎడతెగని పోరాటం జరుగుతోంది. కాబట్టి వ్యాపార పంటలపై cess రద్దు చేయాలని కోరుతున్నాను. అనంతరామన్ కమిటీకూడ దీనిని ప్రోత్సహించింది కాబట్టి రద్దు చేయాలని కోరుతున్నాను

జిల్లాల పునర్విభజనకూడ చేయాలని కోరుతున్నాను. పునర్విభజన చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. కొన్నిజిల్లాలు చాలా పెద్దవిగాను మరి కొన్నిజిల్లాలు చాల చిన్నవిగాను ఉన్నవి. పరిపాలనాయోగ్యంగా జిల్లాలను పునర్విభజన చేయాలని మంత్రిగారిని కోరుతూ, పునర్విభజన ఎట్లా చేయాలో ఆలోచించడానికి ఒక కమిటీని వేయాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

*శ్రీ యు. రంగబాబు (ఇచ్ఛాపురం) : అధ్యక్షా, రెవిన్యూకు సంబంధించి మనంచేసే శాసనాలను జిల్లాలలో రెవిన్యూ బోర్డుగాని, జిల్లా అధికారులుగాని ఎట్లా అమలుచేస్తున్నారో తెలియచేస్తున్నాను. Additional wet assessment వేశాము, first class resources ఉన్నవాటికే అది వర్తింపచేయాలని

వ్రాశాము. Precarious sources వున్నచోట వర్తింపచేయకూడదని వ్రాశాము. ఇచ్ఛాపురంతాలూకాలో బాహుదానది ఉన్నది అది first class resource కాదు. రెండవరకం రిసోర్స్ అని అడంగులలో ఉన్నది. కేసిపురం దాటిన తరువాత మూడవరకం అని వున్నది. ఈ additional Wet Assessment మొదటితరగతి రిసోర్స్ లున్నచోటమాత్రమే వర్తింపచేయాలని వున్నా, Channel definition క్రింద వస్తుందని uniform గా వర్తింపచేశారు. శ్రీ కళా వెంకటరావుగారు వుండగా నేనొక petition కూడా పెట్టాను. ఎంక్వయిరీ ఏమి జరిగిందో ఏమీతెలియదు. ఫిర్కాలోని భూములకు కూడ యీ Wet assessment ను వర్తింపచేశారు Spring channels లో వున్న భూములకుమాత్రమే దీనిని వర్తింపచేయాలని వున్నది. Spring channels కానివి చెరువులు. వీటినికూడ Spring Channels గానే భావించి వసూలు చేశారు. మేము objection పెట్టినా లాభం లేకపోయింది 1909వ సం॥లో survey settlement అయినది. పుల్లేదుల అనే ఊరు కవిటి ఫిర్కాలో ఉన్నది ప్రభుత్వ source నుంచి నీరు వచ్చినట్లయితే Wet assessment వేస్తారు. అక్కడ భూమినుంచి నీరు వచ్చినందువల్ల, అది ప్రభుత్వ సోర్సు కాకపోయినా Wet assessment వేశారు. Survey operations కు 1909 లో resettle చేశారు. Resurvey చేయవలసిన అవసరం ఉన్నది ప్రతి 30 సంవత్సరాలకు చేస్తారు. ఇప్పుడున్న భూములలో పండిన పంటలకు ధరవరలు పెరగడంతో పాటు శిస్తుకూడ హెచ్చుచేసే దురవస్థవస్తుంది. నేనుమాత్రం యిప్పుడు దీనిని resurvey చేయాలని కోరడంలేదు. Rectifications సత్వరంగా జరపాలని కోరుతున్నాను.

Commercial tax కూడ వేశాము ఇచ్ఛాపురంలో కొబ్బరి తోటలు ఎక్కువగా ఉన్నాయి. కోనసీమలో నీటి సప్లయిచేసిన భూములమీద వేసిన విధంగానే, ఇతర నీటి ఆధారాలులేకుండా ఫలించే కొబ్బరితోటలమీద యీ tax విధిస్తున్నారు. వీటిని మినహాయింపు చేయాలి. లేకపోతే ప్రత్యేకంగా ఒక distinctive taxation వేయాలి. ఈ విషయంలో deputation రావడం జరిగినా ప్రభుత్వంవారు అట్లానే జరుపుతున్నారు తోటలమీద 4 లేక 5 వేలకంటె హెచ్చు ఆదాయం రాదు దీనిని రద్దుచేసినా చేయవచ్చు కాని, చేయడంలేదు. తోటలు వేసిన తరువాత 5, 6 సంవత్సరములు పోయిన తరువాత కాపు చూపించినప్పుడేయీ tax వేయాలని వున్నది. కాని కలెక్టరులు shoots వచ్చినప్పటినుంచీ కూడ వసూలు చేస్తున్నారు. మన శాసనంలో లేని విషయాలలో కూడ రెవిన్యూ బోర్డు, అధికారాలు తీసుకొంటున్నది అందువల్ల దీనిని ఒక fifth wheel పరిగణించాలని నేను భావిస్తున్నాను.

Land assignment policy ఉన్నది. పేద రైతులకు భూములివ్వాలని తీవ్రతరంగా అంటున్నారు. Special Deputy Tahsildars ను వేసి విషయ సేకరణ చేయిస్తున్నారు. ఎవరు ముందుగా apply చేస్తే వారికి పట్టాలు యివ్వాలని ఉన్నది. అట్లాకాకుండా ముందుగా హరిజనులకు, తరువాత గీత కార్మికులకు ఆ తరువాత యితర పేదలకు యివ్వడమనే పాతపద్ధతి చాల సవ్యంగా ఉంటుందని నా నమ్మకం. Prohibition వచ్చినప్పుడు toddy tappers ను వారి వృత్తినుంచి తొలగించి భూవసతి కలిగిస్తామని చెప్పాము. ఇప్పుడు దానిని తీసేయడం సవ్యంగా ఉండదు కాబట్టి పాత G O. నే అమలు చేస్తే మంచిదని నా ఉద్దేశం అసలు ముందుగా భూమి ఎక్కడఉన్నది, ఎంత ఉన్నది అనేది చూచుకోవాలి. కొన్ని తాలూకాలలో పంచడానికి భూములు దొరకవు. ఇచ్ఛాపురం తాలూకాలో కొన్ని బంజరు భూములున్నాయి. బూర్జి పాడు, తంపర మొదలైనవి ఉన్నాయి. 30 పండ్లక్రితం రైతులు ఆ భూమిని గురించి తమలోతాము తగవులాడుకొన్నందువల్ల Communal పోరంబోకుగా declare చేశారు. ఇప్పుడు అందులో రైతులు ప్రవేశించి దున్నుకొంటూవుంటే పెనాల్టీలు వేసి చాల బాధలు పెట్టుతున్నారు కమ్యూనల్ పోరంబోకు అంటే ఎవరూ రారు తగాదాలుండవని యిదివరకెప్పుడో ఆ విధంగా చేశారు వాటి నిప్పుడు తిరిగి బంజరుభూములుగా convert చేస్తే మంచిది. అక్కడ 20 సం.ల నుంచీ సాగుచేస్తున్న రైతులు చాలమంది ఉన్నారు. ఇప్పుడు దానిని బంజరు భూమిగా చేసినట్లయితే వారికిగాక యింకా ఇతరులకు కూడ యివ్వడానికి అవకాశం ఉంటుంది. 100 సంవత్సరాలక్రితమో, 150 సంవత్సరాలక్రితమో వాటికి సంబంధించి prohibitory order ఉన్నది అప్పుడు ఏ ఉద్దేశంతోనో యీ ఆర్డరు వేశారు. అది అప్పటి పరిస్థితులకు సరిపోవచ్చు. కాని యీనాడు దానికి అనుకూలమైన పరిస్థితులు లేవు. అందువల్ల దానిని waive చేసి వాటిని బంజరు భూములుగా రైతులకుయిస్తే మంచిదని మనవిచేస్తున్నాను. నిత్యం వ్యవసాయంలోనే ఉండేవారికి భూములు యిస్తే త్వరగా సాగులోనికి తెచ్చుకోగలుగుతారు. మరి ఇతర పేదలకిస్తే ఏవిధంగా సాగులోకి తెచ్చుకుంటారో తెలియదు. భూములివ్వడానికి అవకాశం ఉన్న ప్రాంతాలలో colonization schemes ఏర్పాటుచేస్తే బాగుంటుంది. కో-ఆపరేటివ్ పద్ధతిమీద వ్యవసాయం చేయించడంలో మేరుధనం కూడ ప్రభుత్వమే భరించాలి. మొదటి సంవత్సరం పంట వారికే యిచ్చే వసతి కల్పించి పట్టాలకు యిచ్చినట్లయితే ఫలితం ఉంటుంది. అంతేకాని స్పెషలు తహసీల్దారుగారు విషయసేకరణ చేసినంత మాత్రాన ఫలితం శూన్యం.

Fire accidents గురించి శ్రీ రాజగోపాలనాయుడుగారు చెప్పారు సోంపేటతాలూకాలో విశేషంగా జరుగుతున్నాయి. బారువ, కొత్తంగి, బెల్లాం, అర్జునాపురం, సోంపేటలలో ఎక్కువగా జరుగుతున్నాయి ఒక్క తాలూకాలోనే యింత ఎక్కువగా జరగడానికి అక్కడి పరిస్థితులే కొంతవరకు కారణం తెలంగాణాలో Fire Stations లేవు. జిల్లాకు ఒక్కటివ్వడమే కష్టంగా ఉన్నది అని యిదివరకు రెవిన్యూమంత్రిగారు అన్నారు. అయితే, తెలంగాణాలో ప్రతిజిల్లాకు యిచ్చారో లేదో తెలియదు కాని నిజామాబాగ్ ప్రాంతంలో యిచ్చారు సోంపేటతాలూకాలో వంటచెరకుకు కట్టెలు దొరకవు ఆకు, అలమ వంటచెరకుగా వాడతారు. అది గాలికి ఎగిరి తాటాకుగుడిసెల మీద పడి అవి అంటుకొంటున్నాయి పేదరికం ఎక్కువగా ఉండడంవల్ల, యిటువంటి ప్రమాదాలు కూడ ఎక్కువగా ఉన్నాయి.

ప్రతి జిల్లాకు Fire Stations ను నిర్ణయించేముందు ఎక్కడ అగ్ని ప్రమాదం ఎక్కువగా ఉన్నదో కలెక్టరు నుంచి రిపోర్టులను తెప్పించి నిర్ణయిస్తే బాగుంటుంది మా శ్రీకాకుళంజిల్లాలో సోంపేటప్రాంతంలో అగ్నిప్రమాదాలు ఎక్కువగా ఉన్నాయి అందుచేత సోంపేటలో ఒక Fire Station ను ఏర్పాటుచేయాలని కోరుతున్నాను. ప్రమాదాలు ఎక్కడ ఎక్కువ జరుగుతున్నాయో చూచి density of population ను చూచి, అక్కడ ఉండే జీవిత విధానాలను చూచి Fire Stations ను పెడితే బాగుంటుంది ఈమధ్య మన ప్రభుత్వ విధానాలను కలెక్టర్లు సమన్వయం చేసుకోలేకపోతున్నారు. శ్రీకాకుళం జిల్లాలో 1943 ప్రాంతంలో కరువురోడ్లను వేసారు. మనప్రభుత్వం దయతలచి గత సంవత్సరమే 4½ లక్షలు completion of famine roads కు శాంక్షన్ చేసారు. శాంక్షన్ చేసినపుడు తొందరగా డబ్బు తీసుకుని వేగంగా పనిచేస్తారని అనుకున్నాము. కాని దానికి అన్నీ ఆటంకాలే. ఆ డబ్బు famine code క్రింద వస్తుంది కలెక్టరు డబ్బు draw చేసాడు ఖర్చుచేసేటప్పుడు జిల్లా పరిషత్తు సెక్రటరీకి ఆపరేట్ చేయడానికి వీలులేదు కాబట్టి జిల్లాపరిషత్తుపరంగా రోడ్డు మరమ్మతులకు ఇచ్చే డబ్బు ఖర్చుకాక నిలువలో ఉంది జరుగుతున్న పనులు అట్లాగే ఉన్నాయి. కంట్రాక్టర్లు అక్కడక్కడ నోటీసులు ఇచ్చారు. చీఫ్‌సెక్రటరీ గారితో కూడా మనవిచేసాను కలెక్టరుగారికి వ్రాసారు 57 ఫామిన్‌కోడ్ నుంచి తప్పించి grants-in-aid క్రింద ఇవ్వాలని అంటున్నారు. grants in aid క్రింద ఇవ్వడం కష్టం అని రెవిన్యూబోర్డువారు అంటున్నారు. ఒక మేజర్ హెడ్ నుంచి మరొక మేజర్ హెడ్‌కు మార్చడానికి రెవిన్యూ బోర్డువారు ఒప్పుకోవడంలేదు. దీని విషయమై ప్రభుత్వంవారు జీ ఓ. తయారు చేసి grants-in-aid క్రింద చేయవలసిఉంటుంది దీనితో ముగిస్తున్నాను

***Sri K. Koti Reddy (Lakkireddipalli):** Madam, Chairman. In supporting the Demand moved by the hon. Revenue Minister I would offer some suggestions to the Government regarding the reorganization of the revenue system. Before doing so, I would make an earnest request to the hon. Minister

రాయలసీమ జిల్లాలలో రిమిషన్ ఇవ్వాలని కోరుతున్నాను. వెనుకగా వచ్చిన వర్షాలవల్ల కొంత ఉపయోగం కలిగింది. కాని మొదట్లో పెట్టిన వేరు శెనగ, సజ్జ-ఇటువంటివి పోయాయి. రెండవపంట కొంతవరకు రావచ్చును. పరిస్థితులు కొంత నయమైనా రాయలసీమలోని అనంతపురం, కర్నూలుజిల్లాలో కొంతభాగం, కడపలో చాలా భాగం, చిత్తూరు జిల్లాలోను రైతులు land revenue arrears ను, ఈ సంవత్సరం ఇవ్వవలసిన land revenue ను ఇచ్చే శక్తిలో లేరు అందువల్ల మంత్రిగారు వీటిని గురించి దీర్ఘంగా ఆలోచించవలసి ఉంది కడపజిల్లా తీసుకుంటే రాయచోటి తాలూకా తప్ప తక్కిన ఏ తాలూకా లను గురించి కలెక్టరు ఏమి వ్రాసినట్లు రివెన్యూమంత్రిగారి ఉపన్యాసంవల్ల తెలియడంలేదు రాయచోటి తాలూకా చాలా దుస్థితిలో ఉన్నది. కొంతవరకు సహాయం చేశారు. మిగతాచోట్ల కూడా సహాయం చేయాలని కోరుతున్నాను. అనేక విషయాలలో మార్పు అవసరమని నాకు తోస్తుంది ఇపుడు అనుసరిస్తూండే methods `అన్నీ ఒకప్పుడు అవసరమేమో కాని ఇప్పుడు మాత్రం ante deluvian methods అని నాకు తోస్తున్నది అమ్మా, నేను మొట్టమొదటి సారిగా 1923 లో మద్రాసు ఎసెంబ్లీలోనికి వెళ్ళినపుడు whole మద్రాసు రాష్ట్రానికంతకు land revenue 6 కోట్ల రూపాయిలు పైన ఉండేది ; whole revenue అంతా 11 కోట్లు ఉండేది. అందులో మూడుకోట్ల రూపాయలు an equitous impost అని చెప్పి provincial contribution గా ఆ దినాలలో ప్రొవిన్షియల్ గవర్నమెంటు నుంచి సెంట్రల్ గవర్నమెంటుకు ఇవ్వవలసి వచ్చింది. 3 కోట్ల రూపాయిలు ఆ విధంగా పోతే 8 కోట్ల రూపాయిలలో ప్రభుత్వం అంతా జరుపుకుంటూ వచ్చారు. ఈ 8 కోట్ల రూపాయలలో 6 కోట్ల రూపాయలకు పైగా land revenue. మంత్రిగారు మాట్లాడుతూ మనకు ఉండే రెవెన్యూలో ఏడవ వంతు మాత్రమే లాండ్ రివెన్యూగా ఉందని చెప్పారు. వాస్తవమే. ఆ దినాలలో ప్రభుత్వం అంతా land revenue పైననే ఆధారపడినందువల్ల ఏ విధంగానైనా ఒక దమ్మిడీ అయినా పోకుండా meticulous గా వసూలు చేయవలసిన అవసరం ఉండేది. రెమిషన్సు, లోన్సు విషయంలో ఎంతో జాగ్రత్తగా దమ్మిడీకూడా పోగొట్టుకోకుండా ఉండే విధానాన్ని ఆ రోజుల్లో అవలంబించారని మనకు తెలుస్తుంది. ఈ దినం 85 కోట్ల

రూపాయిలలో 12 కోట్ల రూపాయిలు మాత్రమే లాండ్ రివెన్యూ, ఇందులో actual land revenue మాత్రం 9 కోట్లు లోపలే ఉంటుంది. తక్కిన మూడుకోట్ల రూపాయలు water rate రూపంగా వచ్చినది దానిక్రింద 2 కోట్ల 55 లక్షల రూపాయిలో, ఎంతో వేసారు అనుకోండి. మొత్తంమీద చూస్తే, land revenue methods లో చాలా మార్పుచేయవలసిన అవసరం ఉంది ఇంతకుమునుపు land revenue పైన rural sector పైన హెచ్చుగా ప్రభుత్వం ఆధారపడవలసి ఉండేది. ఇపుడు rural sector తగ్గిపోయింది ఇపుడు పరిశ్రమలద్వారా ఎంతో వరుమానం వస్తోంది గ్రామాలలోని పరిస్థితులు, కవుళ్ళ పరిస్థితులు చాలా దుస్థితిగా ఉన్నాయి. డెల్టాప్రాంతాలలో, ఇరిగేషన్ సౌకర్యాలు బాగుండేచోట కొంతవరకైనా రైతులు సుఖంగా ఉన్నారేమో కాని 75% రైతాంగం పరిస్థితి ఏమీ చెప్పనవసరంలేదు. రైతులు ఎంతవరకు అప్పులపాలై ఉన్నారనేది గత ఇరవైసంవత్సరాలుగా ప్రభుత్వం పరిశీలన చేయిస్తూనేఉంది. ఏవిధంగా వారిని బాగుచేయాలా అని ప్రభుత్వం ఆలోచిస్తూనే ఉంది. ఈ మధ్య రిజర్వుబాంకువారు చేసిన ఇన్‌క్వయిరీలోకూడా 250 కోట్ల వరకు ఆంధ్రదేశంలో రైతులు అప్పులపాలై ఉన్నారనేది స్పష్టమైనది. సహకార సంఘాలు, భూమి తనఖా బాంకులు ఎన్నివిధాల ప్రయత్నం చేసినా ఇప్పటికి రైతులకు కావలసిన అప్పులు చాలాభాగం ప్రభుత్వంవల్ల సాధ్యంకాలేదు. ఈ పరిస్థితులలో land revenue reforms అవసరమనే నాకు తోస్తుంది. అనంతరామన్ కమిటీవారు చాలా విషయాలు చర్చించారు. అది చాలా ఉపయోగంగా ఉందనే నా అభిప్రాయం. వారు చెప్పిన కొన్ని విషయాలతో నేను ఏకీభవించకపోయినా వారు చేసిన సూచనలను ఆలోచన చేయవలసినదే. ప్రభుత్వం ఆలోచిస్తున్నారనే నా అభిప్రాయం. అధికారులు, అనధికారులతో కూడిన ఒక mixed Committee ని వేసి వారు ఈ-విషయాలన్నీ పరిశీలించిన పిమ్మట ఏదో ఒక తీర్మానానికి రావడం మంచిది.

వాస్తవంగాకూడా కొంతవరకు సెటిల్మెంటు రేట్సు కన్సాలిడేటెడ్ వెట్ అంతా చెడ్డది అని చెప్పడానికి వీలులేదు అయినప్పటికీ యిప్పుడుండే పరిస్థితులలో వాటర్ యొక్క content ను వేరుచేసి భూమిపైనవేసి డ్రైలాండ్ రేటు ప్రత్యేకంచేస్తే బాగుంటుంది అనడంలో సందేహంలేదు. ఎందువల్లనంటే వాటర్ రేటు కొంతవరకు హెచ్చించడం, తగ్గించడం సులభసాధ్యము. వాటర్ రేటు ఏ విధంగా ఇంపోజ్ చేయవలెను గవర్నమెంటు యిచ్చే నీళ్ళకి గవర్న మెంటుకి యింత ఖర్చవుతుందనే దానినిబట్టా ? లేక రైతులకు నీటివల్ల ఎంత వరకు ఉపయోగం ఉంది అనే పరిస్థితిని బట్టా, లేక రైతు పన్నులు యివ్వ

గలిగే శక్తిసామర్థ్యాలను బట్టి అని అనేక విధాలుగా ఆలోచన చేయవలసి వస్తుంది. సమయం, సందర్భాలనుబట్టి వాటర్ రేటు హెచ్చించవచ్చు, తగ్గించవచ్చు, లేండ్ రెవిన్యూ మాత్రం ఒకే విధంగా ఖాయం చేయడమే బాగుంటుంది. Prices హెచ్చవచ్చు, తగ్గవచ్చు నేను యిదివరకు చెప్పినట్లు లాండ్ రెవిన్యూ రేటుమీద ఆధారపడడం న్యాయంకాదు. ఆంధ్రదేశంలో, యితర రాష్ట్రాలలోకూడా చిన్నచిన్న రైతులు చాలమంది ఉన్నారు. నూటికి 70 మంది చిన్న రైతులుంటారు. లేండ్ రెవెన్యూలో తెలంగాణా ప్రాంతానికి తెలంగాణేతర ఆంధ్రప్రాంతానికి రేట్లలో చాలా హెచ్చుతగ్గులున్నాయి వాస్తవంగా రెండవదఫా మూడవదఫా జరిగిన సెటిల్మెంటులో అనేక విషయాలు చాల శ్రద్ధగా ఆలోచన చేసి రైతుయొక్క శక్తిసామర్థ్యాలనుబట్టి net revenue ఎంతఉండాలి, గవర్నమెంటు ఎంత తీసికోవాలి, land owner కు ఎంత విడిచిపెట్టాలి అనే సిద్ధాంతాన్నిబట్టి ఏర్పాటు చేసినారు. అది చాలా సమంజసముగా ఉంది దానిని మార్చవలసిన అవసరం ఉండదు ఆవిధముగా చేయవచ్చునని నాకు తోస్తున్నది. ఇదివరకు జాయింటు పట్టాలవిషయం అనేకమంది చెప్పారు. గవర్నమెంటు దానినిగురించి ఆలోచన చేస్తున్నారని మంత్రిగారు చెప్పారు. అది చాలా సమంజసమైన విషయం, అనంతరామన్ కమిటీ రిపోర్టులో చెప్పినట్లు రైతులు ఎన్నోపన్నులు ఇవ్వవలసివస్తుంది. రైతులు బహుశా ఒకవిధంగా పన్నులు యివ్వడానికి సిద్ధంగా ఉండవచ్చు Ryots do not grudge paying land revenue, but they are not able to understand the calculations.

పన్నులు 8-9 విధాలైనవి, సెంట్రల్ గవర్నమెంటు వేసేవే కాకుండా land revenue పైన కూడా సర్చార్జి వేసినారు. ఇదంతా సరిగాలేదు. దీనివల్ల కరణాలకు కష్టం, రైతులకు కష్టం, బహుశా గవర్నమెంటుకి కష్టం ఉంటుందో లేదోగాని అనేకవిధాలుగా ఖండించవలసిన విషయం. సందేహం లేదు. అయితే అడుగవచ్చును. ఇవి పన్నులనుండి వచ్చేమొత్తం ఏవిధముగా తగ్గించుకోగలం? భూమి ఎంత యివ్వగలదు (రైతు ఎంతవరకు యివ్వగలడు) ఇతర విధమునైన వరుమానం ఎంతవరకు తీసుకోగలం అనేది పెద్దప్రాబ్లెమ్ ఇంకో విషయంలో చెప్పబోతాను ఇప్పుడు ఒకవేళ గవర్నమెంటుకి చాలా అవసరమని తోచితే రెండువిధాలుగా తగ్గించుకుని land పైన యింకోవిధంగా రాబట్టుకోవచ్చును. Purchase tax, Sales tax రూపంలో లేక land revenue లో ఒక proportion లో improve చేసి ఖాయంచేయండి. గ్రామాలలో ఉండే ఆలోచన చూస్తే నవ్వువస్తుంది. వేరుశనగ 55½ సెంట్లలో వేస్తే

కరణాలు కొలిచి పన్ను వేస్తారా ? ఇంట్లో కూర్చుని వ్రాస్తారు. 10 ఎకరాలుంటే 15 ఎకరాలు పడవచ్చు. 15 ఎకరాలుంటే 8 ఎకరాలు పడవచ్చు. ఇటువంటి లోపాలు ఎన్నో ఉన్నాయి. వేరుశనగ వేస్తే ప్రతిసంవత్సరం వేస్తారా? Alternative గా వేస్తారు గత మూడు నాలుగు సంవత్సరాలలో ఒక సంవత్సరం కూడా వేరుశనగ పండలేదని నా సొంత అనుభవంవల్ల చెప్పగలను. ఫిగర్సు ఇవ్వగలను. దానినిబట్టి చూస్తే బహుశా land revenue పైన 10% వేస్తే సేల్సుటాక్సు అంత సరిపోతుందనుకుంటాను. టెంకాయిచెట్ల గురించి ఆలోచనచేయవలసి ఉంది. వివరాలు చెప్పడానికి టైము చాలదు. రెవిన్యూబోర్డు గురించి కొంతమంది చెబుతున్నారు. నేను కూడా కొంతకాలం అదే అభిప్రాయంతో ఉండేవాడను. నేను కొంతకాలం రెవిన్యూ మంత్రిగా ఉండి పనిచేశాను. ఇప్పుడున్న పరిస్థితులలో రెవిన్యూబోర్డును అబాలిష్ చేయడం వల్ల యేమైనా లాభం ఉంటుందో ఉండదో సందేహంగా ఉంది ఇప్పుడు కూడా P. W D తీసుకుంటే శెక్రటరీ ఉన్నా కూడా చీఫ్ ఇంజనీరు ఉన్నాడు మధ్య అదేవిధముగా రెవిన్యూ విషయంలో కూడా శెక్రటరీకి గవర్నమెంటుకి మధ్య రెవిన్యూబోర్డు ఉండడం అవసరమని తోస్తున్నది నేను ఎక్సయిజు రెవిన్యూ మంత్రిగా ఉన్నప్పుడు ఒక విషయం వచ్చింది. ఒక ఫైలు వచ్చింది. Arrack ఉంది, దానిని molasses వల్ల, బెల్లంవల్ల చేస్తారు Molasses వల్ల చేస్తే చాల తక్కువ (1-0-0) పన్ను వేస్తారు. బెల్లంవల్ల చేస్తే 2-0-0 వేస్తారు. ఆ ఫైలు నా దగ్గరకు వచ్చినప్పుడు నేను పూర్వపద్ధతివాడను. కాబట్టి శెక్రటరీ నోట్‌తో సంతోషపడకుండా లోపాలు ఉంటే చూసేవాడను. రాజగోపాలాచారిగారు ప్రొహిబిషన్‌ను ప్రవేశపెట్టినప్పుడు molasses పైన మనదేశంలో చాల తక్కువ ఉండేది. ఆ పద్ధతి నేను వచ్చేంతవరకు జరుగుతూనే ఉండేది. Molasses ఉపయోగించి సారాయిచేస్తే గవర్నమెంటుకు ఎక్సయిజు పూర్తిగా ఎందుకు రాకూడదని ఆలోచన చేశాము. ఆలోచనచేసి పన్ను విధిస్తే ఆ సంవత్సరం 20 లక్షల రూపాయలు వచ్చింది. ఇదంతా ఎందుకు చెప్పానంటే యింతకుముందు ఉండే పద్ధతిలో ఒకటి రెండు సంస్థలు హెచ్చుగా ఉన్నాయి. ఒకటి రెండు చేతులలోనుంచి రావడం ఉపయోగం అనే తోస్తోంది. దానికయ్యే ఖర్చు అవిధముగా సంపాదించవచ్చునని నాకు తోస్తోంది. అందువల్ల రెవిన్యూబోర్డును యిప్పుడే అబాలిష్ చేయవలసిన అవసరం లేదని నాకు తోస్తోంది. తరువాత ఫెమిన్ రిలిఫ్ గురించి అనేకసార్లు చెబుతూనే ఉన్నాను.

ప్రభుత్వముతో ఇదివరకే చెప్పుకొన్నాను. దాని విషయముగురించి ఏమి ఆలోచన చేశారో తెలియదు. అనంతరామన్ కమిటీవారు తమ రిపోర్టులో

tanks విషయము చెపుతూ tanks ను improve చేయవలసినదని అన్నారు Improvement ఏ విధముగా చేయాలో చెప్పలేదు. Improvement అంటే ఆ కట్టమీద ఇంకా మన్నుపోసి ఎత్తుచేసి capacity ని పెంచాలి. అనేక చెరువులలో silt బాగా పెరిగిపోయింది. 9, 10 అడుగుల silt పెరిగిపోయి sluices కూడ మునిగిపోయినవి. ఈ silt ను remove చేసి ప్రక్కనవేస్తే రైతులు తీసికొనిపోతారు అది భూములకు ఉపయోగపడి సత్తువను ఇస్తుంది. ఎక్కడ నుంచి అయితే ఈ silt పోతుందో అక్కడకే అదిపోతే భూములకు ఎక్కువ ప్రయోజనం వుంటుంది. ఇంతవరకు ఏ పుణ్యాత్ముడు ఆలోచన చేయలేదు చెరువులు నీటితో నిండి పొంగిపోతున్నది. Bulldozers తెచ్చి ఈ silt ను remove చేయడానికి ప్రారంభం చేయండి. ఎన్నికోట్ల రూపాయలో ఖర్చు పెడుతున్నాము. Experiment చేసి చూడండి. దానికయ్యే ఖర్చు రైతులు కొంత భరిస్తారు. ప్రభుత్వము దీని విషయము ఆలోచన చేయవలసినదని కోరుతున్నాను. Spring Channels విషయము అనేకసంవత్సరాలుగా చెపుతున్నాను. 1935 సంవత్సరములో మద్రాసులో వుండగానే నేను చెప్పినాను. అప్పుడు law member గా వున్న శ్రీ సి. పి. రామస్వామి అయ్యరు అది కుడి మరమ్మత్తు పని ఎంతో చేయవలసివుంటుంది అని చెప్పారు. ఆ పనినిబట్టి దీనిని తగ్గించడం అన్యాయమని చెప్పినాను. అనంతపురంజిల్లాలో కొంతపని జరిగినట్లు వుంది. ఇతరచోట్లలో ఏమీ జరిగినట్లు లేదు. Betterment levy విషయము నేను ఏదో ఒకసారి ఒప్పుకోవలసి వచ్చింది. ఈ betterment levy తీసివేసినట్లయితే చాల బాగుంటుంది కొత్తగా ఏదైనా స్కీమువచ్చి దానిలో లక్షలరూపాయల పనిజరిగితే వారికి betterment వేస్తున్నారు. ఇతరులకులేదు. ఏరైతు అయితే ఆ నీటివల్ల ఉపయోగపడినాడో ఆ రైతులకు మాత్రమే ఈ beterment ను వేయాలని నా అభిప్రాయము. ఆ విధముగా చెపితే ఇదివరకు అనుభవిస్తున్నవారు ఆక్షేపణ చేయవచ్చు. ఎంతవరకు నీటి ఉపయోగమో దాన్నిబట్టి water rate వేయండి. ఆ rate కూడ soil ను బట్టి హెచ్చుగా వేయివలసి వుంటుంది. నీటియొక్క ఉపయోగము quantity ని బట్టి వుండదని అనంతరామన్ కమిటీవారు తమ రిపోర్టులో చెప్పారు. ఈ water rate ను సవరణ చేసినట్లయితే ఈ betterment లేకుండా కూడ చేయవచ్చు. మనము welfare state అంటున్నాము. Socialist state అంటున్నాము. దానికి అనుగుణముగా ఈ tax విధానాన్ని మార్పుచేసుకోవలసి వుంటుందని నా అభిప్రాయం.

*శ్రీ ఆర్. బి. రామకృష్ణంరాజు : అధ్యక్షా, రెవిన్యూ డిమాండు చాల ముఖ్యమయినది. ఆంధ్రప్రదేశ్ అంతా భూములను నమ్ముకొని జీవించే ప్రజలే

వున్నారు. దీని పరిపాలన చక్కగా జరగడం ముఖ్యం దానికి కావలసిన డబ్బు ఇవ్వడం కూడ ముఖ్యము.

(*Sri P. Rajagopala Naidu in the Chair*)

రెండు మూడు విషయములు చెప్పి విరమించుకొంటాను. Estates Abolition Act అమలులోకి వచ్చినపుడు దేవాదాయ, ధర్మాదాయాలకు సంబంధించిన గ్రామాల విషయము మన ఆంధ్రదేశములో చాల ఆందోళన కరంగా బయలుదేరింది. ఆ ఆక్టులో 38 సెక్షన్ దీనికి సంబంధించివుంది. ఈ దేవాదాయాలకు గాని, ధర్మాదాయాలకు గాని ఇనాములుగా ఇవ్వబడిన గ్రామాలకు, ఈ act ప్రకారం compensation ఇవ్వకుండా, ఈ act రాకముందు ఎంత వరుంబడి వస్తున్నదో అంత ఆదాయము ఆ దేవాదాయ, ధర్మాదాయాలకు ఇవ్వవలసినదని సెక్షన్ 38 లో వుంది. ఈ దేవాదాయ, ధర్మాదాయములు చక్కగా జరుగవలసినదనే ఉద్దేశముతో ఈ సెక్షన్ ఇందులో ఇమడ్చబడింది. ఈనాము ఎస్టేట్లకు మాత్రం ఈ సెక్షను అన్వయిస్తుందని వుంది. ఈనాము ఎస్టేట్సుకు ఒక నిర్వచనం వుంది. ఆనిర్వచనం ప్రకారం వచ్చిన ఈనాము ఎస్టేట్లకు వర్తిస్తుందని, జమీను ఎస్టేట్లకు గాని under tenure estates కు గాని అది అన్వయించదని చెప్పబడింది మా చిత్తూరు జిల్లాలోని కార్వేటినగరం సంస్థానములో చేరిన దేవాదాయముల విషయము చాల తీవ్రముగా పరిణమించింది. ఆ సంస్థానములో దేవాదాయముల కివ్వబడిన 38 గ్రామాలు గవర్నమెంటువారు ఎస్టేట్లు కావనిన్నీ, కాబట్టి అవి జమీన్ ఎస్టేట్లుగా తీర్మానముచేసి compensation ను నిర్ణయించారు. ఆ 38 గ్రామాలకు సాలీనా సుమారు 60 వేల రూపాయల ఆదాయము వస్తోంది Compensation అని అనేసరికి 16 వేలు అని నిర్ణయించారు. దానిఫలితముగా ఈ దేవాలయాలను మూసివేయవలసిన పరిస్థితి వచ్చింది ఈ దేవాలయాలన్నీ ఈ గ్రామాలలో వచ్చే వరుబడిపైనే ఆధారపడివున్నవి. వాటికి వేరే ఆధాయం లేదు. ఈ 16 వేలు రూపాయలు 12 ముఖ్యమైన దేవాలయాలకు పంచిపెడితే ఒక్కొక్క దేవాలయానికి రు. 1000 ల కంటె జాస్తిగా రాదు. ఈ రు 1000 లతో యావజ్జీవితము దేవాలయాలను నడపడం సాధ్యముకాదు దీనిని సవరించవలసినదని మొరపెట్టుకొన్నాము. 1955 లో కర్నూలులో చంద్రమౌళిగారు రెవిన్యూ మినిష్టరుగా వున్నపుడు దీని సత్యాసత్యాలను గ్రహించి, 1½ సంవత్సరాలు తీవ్రమైన విమర్శలను జరిపించి, లెక్కలను తయారుచేసి, అది కేవలం అన్యాయం. దీనిని జమీన్ ఎస్టేటుగా పరిగణించడం తప్పు. ఏ ఎస్టేటు అయినా సరే, ఇదివరకు వస్తున్న ఆదాయమే ఇవ్వవలసినదనే అభిప్రాయముతో ఒక

చట్టము తెచ్చారు. అది 1956 సంవత్సరము 21 చట్టం అని కర్నూలులో వున్నపుడు pass చేశాము అది pass అయినపుడు చాల సంతోషించాము ఇదివరకు వస్తున్న ఆదాయము వచ్చి సక్రమముగా పరిపాలింపబడగలవని ఆశించాము ఈ act 1956 సెప్టెంబరులో pass అయినది మరల సెప్టెంబరు రాబోతున్నది 4 సంవత్సరాలు అయింది ఈ దేవాదాయాలకు గాని, ఈ ధర్మాదాయాలకు గాని ఏమి ఆదాయం వస్తోంది, వాటికి ఏమి ఇవ్వాలి అని లెక్కలు తీర్మానంచేసేదానిలో జాప్యం జరుగుతోంది.

ఈ ఎస్టేటు ఎబాలిషన్ క్రిందకు రాకమునుపు ఈ దేవాదాయ ధర్మాదాయాలు ఎంతవున్నాయని లెక్కలు తయారుచేయటంతప్పితే వేరే యింకావిశేషమైన బాధలు ఏమివున్నాయో నాకు తెలియటంలేదు. నాల్గు సంవత్సరాలైనా లెక్కలు తయారుచేయకుండా వాటికి ఇవ్వవలసిన డబ్బును ఇవ్వకుండా బాధ పెడుతున్నారు. దీని ఫలితం ఏమైనదంటే—నాకు తెలిసినంతవరకూ——మా సంస్థానంలోని దేవాలయం మూసి వేయవలసిన పరిస్థితి ఏర్పడింది వాటికి డబ్బు ఇవ్వటంలేదు. ఏ విధంగా వాటిని నడపాలో తెలియటంలేదు ఈ సందర్భంలో నేను ఇక్కడకువచ్చినప్పుడల్లా ఎన్నిసార్లు ఆఫీసులచుట్టూ తిరిగానో, ఎన్ని మెట్లు ఎక్కానో, ఎన్ని మెట్లు దిగానో, ఎందరిని చూశానో, ఎందరిని వేడుకున్నానో నాకే తెలుసు. ఇంత బాధపడినా ఈ తేదీవరకు "ఇంత లెక్క అయింది, ఈ దేవాలయాలకు ఇంత ఆదాయం వస్తుంది" అనేది తేల్చకుండా ప్రభుత్వం జాప్యం చేస్తున్నది. ఏమిచేయాలో నాకు తెలియకుండావుంది. చంద్రమౌళిగారి పుణ్యమా అంటూ ఇటువంటి మంచి చట్టం చేసి దేవాలయాలకు ప్రాణంపోయటం జరిగిందని వారిని మేమంతా కొనియాడాము. ఎంతో సంతోషించాము. కాని లెక్కలు తయారుచేసి వాటికి రావలసిన డబ్బు ఇవ్వటానికి చాలా జాప్యం చేస్తున్నారు. ప్రత్యేకముగా రెవెన్యూమంత్రిగారు ఒక తీర్మానంచేయాలని కోరుతున్నాను. కార్వేటి సంస్థానంలో వున్న 88 గ్రామాలలో 14 గ్రామాలు మద్రాసు స్టేటుకు వెళ్ళాయి. ఈ గ్రామాలకు వచ్చే వరుంబడి తీర్మానించేది ఎవరు ? మన గవర్నమెంటా ? మద్రాసు గవర్నమెంటా ? అనే సమస్య బైలుదేరింది. వీరిని అడిగితే వారు అని, వారిని అడిగితే వీరు అని అంటారు. కాని అది ఎవరుచేస్తారో ఎప్పుడు చేస్తారో తెలియకుండా వుంది. కాబట్టి మన ప్రభుత్వంవారు మద్రాసుప్రభుత్వం వారితో సంప్రదించి ఈ గ్రామాలకు సంబంధించిన లెక్కలను త్వరగా చేయించి వాటికి రావలసిన డబ్బు వాటికి ఇస్తేకాని చేసిన చట్టంయొక్క ప్రయోజనం వుండదని, అలా చేయకపోతే దేవాలయాలను మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందని మనవిచేస్తున్నాను. ఇదే సందర్భంలో 'ట్రాన్స్‌ఫర్ ఆఫ్ బౌండరీస్ యాక్టు'

అమలులోనికి వచ్చినప్పుడు తిరుత్తని తాలూకాలో వుండే 300 గ్రామాలు మద్రాసు స్టేటుకు వెళ్ళినాయి. ఆ గ్రామములో కొన్ని ఎస్టేట్స్ వున్నాయి. వాటికి మన ప్రభుత్వం కాంపెన్‌సేషన్ ఇవ్వవలసి వుంది. వాటిలో అనేక గ్రామాలకు 1957 లో సర్వే సెటిల్‌మెంట్ పూర్తి అయింది. 1957 సంవత్సరం ఆఖరుకు డబ్బు రావలసి వుంది. నాకో చిన్న గ్రామం వుంది నాకూ డబ్బు రావలసివుందనుకోండి. కాని అప్పుడు పటాస్కర్ ఎవార్డ్ బాధ వుంది ఆ రూల్స్‌ను change చేయాలని పోస్ట్‌పోన్ చేశారు ఇవ్వకుండా. కట్టకడపట 1960 లో రంగారెడ్డిగారు రెవెన్యూమంత్రిగా వచ్చినమీదట ఆ rules ను మార్చి ఇవ్వవలసిందని తీర్మానంచేసి ఆ గవర్న్‌మెంటువారితో సంప్రదించి వారూ వీరూ ఏమనుకొన్నారంటే పటాస్కర్ ఎవార్డ్ రాకముందు మీ స్వాధీనంలో వున్న గ్రామాలకు ఇవ్వవలసిన కాంపెన్‌సేషన్ మీరు ఇవ్వండి. మా స్వాధీనములో వున్న గ్రామాలకు ఇవ్వవలసిన కాంపెన్‌సేషన్ మేము ఇస్తాము. అది అయిన తరువాత మీ రెంత ఇచ్చారో మే మెంతా ఇవ్వాలో లెక్కలు చూసుకొని నిదానంగా ఫైనల్ చేసుకొందాం" అని అనుకొన్నారు. ఆ విధంగా తిరుత్తని తాలూకానుండి పోయిన గ్రామాలలో full estates, whole estates ఏవి వున్నాయో వాటికి ఇంత ఇవ్వాలని తీర్మానంచేసి 1960 మార్చిలో డబ్బును చిత్తూరు ట్రెజరీలో డిపాజిట్ చేశారు. ఆ విధంగా డిపాజిట్‌చేసిన డబ్బు అక్కడే వుంది. ఏప్రిల్ 1 వ తేది ఈ గ్రామాలు అక్కడికి వెళ్లాక ఈ డబ్బు ఎవరు ఇవ్వాలనే ప్రశ్న వస్తున్నది, నాకు తెలిసినంతవరకు చిత్తూరు జిల్లాకోర్టు వశంలోవున్న డబ్బును చెంగల్పట్టు జిల్లాకు పంపిన ఏ ఏ గ్రామాలకు ఇవ్వాలో list ప్రకారం ఇవ్వాలని చెప్పటమే చేయవలసిన పని. ఒక సంవత్సరం అయినా యింకా అట్లాగే వున్నాయి. చిత్తూరు వెళ్ళి అడిగితే మాకు సంబంధం లేదు. గ్రామం అక్కడకు వెళ్ళింది కనుక అక్కడకు వెళ్ళి అడగండి అని అంటున్నారు. చెంగల్పట్టు వెళ్ళి అడిగితే మాకు డబ్బు రాలేదు కనుక పిటీషన్ తీసికోటానికి వీల్లేదు అని అంటున్నారు. మాపని త్రిశంకుస్వర్గంగా వుంది. "పిల్లికి చెలగాటం ఎలుకకు ప్రాణసంకటం" అనే సామెత మాదిరిగా వుంది. వీరు చిన్నచిన్న estate holders. బాగా డబ్బున్నవారు కాదు. వారికి రావలసింది రాకుండా వున్నందువల్ల కష్టపడుతున్నారు. ఈ డబ్బు అక్కడకు మార్చవలసిందని చెప్పటానికి ఇంతకాలం ఎందుకుపట్టిందో తెలియటం లేదు. ఈ విషయంలో మంత్రిగారు శ్రద్ధవహించి త్వరలోనే సరైన ఉత్తర్వు పంపించాలని ప్రార్థిస్తున్నాను. సర్వే సెటిల్‌మెంట్ జరిగింది. అలా జరిగినప్పుడు ఎన్నో అక్రమాలు జరిగినాయి. ఒకరి భూమి మరొకరికి, ఎన్నో సంవత్సరాలనుండి అనుభవిస్తున్న భూములను బంజరుక్రింద లెక్కవేయటం వంటివి జరుగుతున్నాయి. సర్వే Act ప్రకారం

చేస్తున్నప్పటికి నాకు తెలిసినంతవరకూ ఉన్న పరిస్థితులలో మార్పు లేకుండా వున్నప్పుడు, లేక కొంత మార్పు జరుగుతున్నప్పుడు వారికి నోటీసు ఇవ్వటం జరుగుతుంది. సర్వే Act ఏమిటో, ఏ ప్రకారం జరుగుతున్నదో, నోటీసు ఎవరికి ఇవ్వాలో, ఎవరు తీసుకోవాలో తెలియని అమాయక ప్రజలు అనేకమంది వున్నారు. వారు ఇవ్వకపోతే తరువాత time అయిపోయిందని చెబుతున్నారు. అందువల్ల సామాన్య రైతులకు చాలా అన్యాయం జరుగుతుంది. నాకు కూడా అనుభవం వుంది. దానిని ఏ విధంగా పరిష్కరించాలో తెలియకుండా వుంది. ఈ విషయంలో రాజగోపాలనాయుడుగారు చెప్పిన సలహాలను తీవ్రంగా బలపరుస్తున్నాను. దీనిని ప్రభుత్వం గమనించి సర్వే Act ను సవరించి అందరికీ తెలిసేటట్లు చేసి వారికి అప్పీలుచేసుకొనే అధికారం ఇవ్వాలి

కట్టకడపటి విషయం ఇర్రిగేషన్ ప్రాజెక్టులు. వాటికి సంబంధించి మంత్రిగారి ఉపన్యాసంలో ఉంది. వారు రెండు విధాలు చెప్పారు వారు చెరువులు రిపేరుచేయటానికి కొంతడబ్బు కేటాయించామనీ, రిపేరుచేయిస్తు న్నామనీ చెప్పారు వాటిని త్వరితంగా చేయాలి ముఖ్యంగా జమీందారీఇలాకాలో ఉన్న చెరువులు ఏ పరిస్థితిలో ఉన్నవో అందరకూ తెలుసు. ఇటువంటివాటిమీద ప్రత్యేకమైన శ్రద్ధవహించి ఆ చెరువులను బాగుచేయవలసినదిగా ప్రభుత్వం వారిని ప్రార్థిస్తున్నాను. మూడవ పంచవర్ష ప్రణాళికలో మైనర్ ఇర్రిగేషన్ ప్రాజెక్టులకు 125 లక్షలు కేటాయించామని, వాటిని సమితుల, జిల్లాపరిషత్తుల స్వాధీనం చేశామని వారి ఉపన్యాసంలో ఉంది. వారి అభిప్రాయం ఏమిటో నాకు అర్థం కాలేదు. మైనర్ ఇర్రిగేషన్ అంటే కొత్త ప్రాజెక్టులకు అన్వయిస్తుందా? ఏ ఏ కొత్తప్రాజెక్టులను ఎక్కడెక్కడ వేయాలో నిర్ణయించే అధికారం వారికే ఇచ్చారా? అది మాకు తెలియదు. నేను అనేకసార్లు చెప్పాను. జమీందారీఇలాకాలో చిన్నచిన్న వాగులకు కట్టలు కట్టే అవసరం ఉంది. వాటిని 10, 20 వేల లోపు ఖర్చుచేస్తే రైతులకు చాలా అనుకూలంగా ఉంటుందని ఎక్కడకు వెళ్ళినా చెబుతూవుంటారు. నేను ప్రత్యేకంగా ఈ గవర్న మెంటును కోరేది—ఈ జిల్లా, ఆ జిల్లా అని కాకుండా మన 20 జిల్లాలలోని మెట్టప్రాంతాలలో ఎక్కడ నీటివసరులు తక్కువగా ఉన్నవో అక్కడ ఎంత ఖర్చు అవుతుందో, ఒక Master Plan చిన్నప్రాజెక్టులకు సంబంధించి తయారు చేయాలి వాటిని ప్రతిజిల్లాలో అమలుజరపటానికి సమితులకు అధికారం ఇవ్వవచ్చునా లేదా అనే విషయం గవర్నమెంటు ఆలోచించి సక్రమమైన ఒక పథకాన్ని వేసి దాని ప్రకారం చేస్తే బాగుంటుందని అనేకసార్లు మనవిచేశాను.

ఆవిధంగా చిన్నచిన్న వాగుల గురించి కూడా ప్రయత్నించాలని గవర్నమెంటు వారిని ప్రార్థిస్తున్నాను.

ఇప్పుడు పెద్ద పెద్ద ప్రాజెక్టులు ఉండినాకూడా ఈ చిన్నచిన్న కాలవల వల్లనే, ఈ చిన్నచిన్న ప్రాజెక్టులవల్లనే దేశమంతా ఒకే సమయంలో వృద్ధికి రావడానికి చాలా వీలుగా ఉంటుంది కనుక వీటికికూడా ప్రయత్నం చేయవలసిందని కోరుతున్నాను

తరువాత, రెండుస్కీములు గురించి అనేక పర్యాయాలు, ప్రతి సంవత్సరం చెప్పుతున్నాను అందులో ఒకటి అమ్మపల్లేరు స్కీము అది సుమారు 20 లక్షలు అయ్యేటటువంటి medium scale scheme అనుకొంటాను. దానికి 5, 6 సంవత్సరాలుగా investigate చేస్తూనే ఉన్నారు అది ఏదశలో ఉన్నదో తెలియదు. దాన్ని Third Five-Year Plan లో include చేశామని చెప్పుతున్నారు అది ఏ పరిస్థితిలో ఉన్నదో తెలియదు మూడవప్లాను అంటే, ఈ సంవత్సరం వస్తుందా, పై సంవత్సరం వస్తుందా, ఎప్పుడు వస్తుంది, ఏమైనా నిర్ణయం జరిగిందా, జరిగిఉంటే, ఎప్పుడు దానిని తీసుకొంటారు అనేటటువంటి విషయం మనవి చేయవలసిందని మంత్రిగారికి మనవి చేసుకొంటున్నాను. ఇదే విధంగా రాజఖావికోన అనే ఒక చిన్నస్కీము ఉన్నవి దానికి కూడా 4, 5 సంవత్సరాలనుండి పోరాడుతున్నాము. అదికూడా ఏ పరిస్థితిలో ఉన్నదో తెలియకుండా ఉన్నది. ఈ రెండిటియొక్క వివరాలు తెలుసుకొని, అవి అవుతాయా లేదా, ఎప్పుడు అవుతాయి అనే విషయం స్పష్టంగా తెలియజేయవలెనని మంత్రిగారిని కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను.

*శ్రీ బి. నరసింహారెడ్డి . అధ్యక్షా, ఈ సందర్భంలో ఒక విషయం మొదట చెప్పవలసియున్నది. ఇప్పుడు District Administration అంటే administration యొక్క ప్రతిపత్తి అందులో ఉన్నదా లేదా అనేది ఈ సందర్భంలో స్పష్టం కావలసియున్నది. ఇప్పుడు ఈ డిమాండుకు సంబంధించి మన ఉప ముఖ్యమంత్రిగారికి ఒక విషయం ముఖ్యంగా చెప్పదలచుకొన్నాను. ఇంతకుపూర్వము సుందరయ్యగారు ఒకవిషయం ప్రస్తావించారు. నాగారం అనేటటువంటి ఒక గ్రామంలో హరిజనులకు ఇళ్ళస్థలాలకు భూమి కేటాయించబడినది. దానిమీద అవార్డు మంజూరైనది ఆ అవార్డు సరిగాలేదని అక్కడఉన్న భూస్వాములు 100, 150 ఎకరాలుగల భూస్వాములు, వారు కాంగ్రెసులో ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నారనుకోండి. అక్కడ మండలాధిపతిగా ఒక అయన ఇదివరకు ఉన్నాడు. ఆయనమీద complaint చేస్తే, ఒక విచారణకూడా జరిగింది. ఆ విచారణ జరిగినతరువాత, వారు allot చేసిందే

correct అని కలెక్టరు, డిప్యూటీ కలెక్టరు ఇద్దరూ చెప్పారు. మళ్ళీ ఒకసారి విచారణ జరిగింది. అప్పుడుకూడా అది correct అనే చెప్పారు. రెండుసార్లు జరిగిన విచారణలోకూడా అదేవిధంగా చెప్పారు. ఇది జరిగినతరువాత, మొన్న ఉప ముఖ్యమంత్రిగారు స్వయంగా అక్కడికి వెళ్ళేంచారు సరే, అక్కడ ప్రజ అంతా వారంతకువారే కూడారు. నేనుకూడా అక్కడ ఉండినాను అప్పుడు ఈ విషయం గురించి ఈవిధంగా ఫిర్యాదుచేస్తే ఈవిధంగా విచారణ జరిగింది ఈవిధంగా నిర్ణయించేశారు అని వారితో చెప్పుకొంటే, అప్పుడు వారు దానికి సమాధానం చెపుతూ, ఇంత మంచి జాగాలు మీ కెక్కడ వస్తాయి, మీ జాగాలు మీరు చూచుకోండి అని చెప్పారు. దానితో అది cancel అయింది. పోనీ, ఇంకొక జాగా చూపించారా అంటే, లేదు ఇది, దాదాపు ఎనిమిదేళ్లు నలుగుతూ, చివరకు అనేక విచారణలు జరిగిన తరువాత, మంత్రులు, ఉపముఖ్యమంత్రి స్వయంగా జోక్యం చేసుకొని అక్కడ ఉన్న కాంగ్రెస్ పెద్దలు, భూస్వాములు వీరియొక్క ఫిర్యాదులకు అనుకూలంగా ఈ హరిజనులకు భూమి రాకపోయింది. ఆ సమస్య పరిష్కారం కాకపోవడం జరిగింది ఇక్కడ జోక్యం అనేది ఒక పక్షంగా ఉండడంవల్ల, ఆ విధంగా జరిగింది.

తరువాత బావులు, తక్కావీలు, వీటి సందర్భంలో అక్కడక్కడ తక్కావీ కమిటీలు వేయాలని ప్రభుత్వము సూచిస్తున్నదని తెలుస్తున్నది. కాని ఈ తక్కావీ కమిటీలలో అక్కడ స్థానికంగా ఉన్న M L. A. లను తీసుకోవడం లేదు. పంచాయితీబోర్డు అధ్యక్షులే అక్కడ representatives అని, వారినే ఆ కమిటీలలో వేయడం జరుగుతున్నది. వారు కాంగ్రెసు అయిన కారణాన వారే representatives అనే పేరుతో వారిని వేస్తున్నారు. కనుక, ఎక్కడ మేము అధిక majority తో ఉండి ఎన్నుకోబడినచోట తప్ప, M. L. A. లు ఇందులో ఖచ్చితముగా ఉండాలనే నిబంధన లేదు ఈ తక్కావీ కమిటీలలో ఉన్న వాళ్ళంతా, వందలఎకరాలు భూమి గలిగిన వాళ్ళు, కాంగ్రెసు పేరట అక్కడ అధ్యక్షులుగా పంచాయితీకి నిలుచున్నవారు. మా తాలూకాలోని అనుభవం చెప్పుతున్నాను ఈ తక్కావీ కమిటీలో ఉండేవారు ఈ subsidy బావులకు మొట్టమొదట వారే పంచుకోవడం జరిగింది. ఇది ఏవిధంగా ఉన్నదంటే, కొడుకుకు సంబంధం చూడబోయి, తానా పెళ్ళి చేసుకొన్నట్లుగా ఉన్నది. వందల ఎకరాలు గలిగిన భూస్వాములు వీటిని పంచుకోవడం జరిగింది. ప్రతిపక్షముయొక్క సూచనలు చాలా స్పష్టంగా ఉన్నాయి కనీసం అక్కడ అవకాశం ఉన్నంతవరకు, rules అవకాశం ఇచ్చినంతవరకు, పేద రైతులకు అందుబాటులో ఉండేవి ఇవ్వాలని చెప్పారు. కాని దానిని నిరాక

రించి, ఉన్నభూస్వాములే పంచుకోవడం జరిగింది. అక్కడ ఉన్నటువంటి 50,60 దరఖాస్తులలో ఒక 10 దరఖాస్తులలో కూడా న్యాయంజరిగి వారికి అందినట్లు లేదు. ఈవిధంగా ఈ తక్కావీకమిటీలలో ప్రతిపక్షులకు స్థానంలేకుండాపోతున్నది Subsidy బావులకు వచ్చినటువంటి దరఖాస్తులలో, అక్కడఉన్న భూస్వాముల యొక్క అభిప్రాయాల ప్రకారంగానే వాటికి విలువనిచ్చి, ఆవిధంగా మంజూరు చేయడం జరుగుతున్నది. ఈ రకంగా, అసలు వాటికి అర్హత లేనటువంటి భూస్వాములకు, ఇతరులకుకూడ అప్పులు ఇచ్చేటటువంటి దేశముఖ్ లకుఇవ్వడం జరుగుతున్నదిగాని పేదవారికి అవిఅందడంలేదు. తరువాత administrationలో ఇదివరకు లంచగొండితనం అనేది చాటున జరుగుతూ ఉండేది కాని ఈనాడు అది బాహాటంగానే జరుగుతున్నది. తహశీలులో దరఖాస్తులు పెట్టుకొంటె, ఒక్కొక్క దరఖాస్తుకు మొత్తం 50 రూపాయలు లంచము ఇచ్చుకోవలసి వస్తున్నది. ఇంకా ఎక్కువగానే పట్టుతుందిగాని తక్కువ పట్టడంలేదు. ఈ రకంగానే కలెక్టరు ఆఫీసులోకూడా బాహాటంగా లంచగొండితనం జరుగుతున్నది. ఈ విధానం చాలా విస్తారంగా నడుస్తున్నది. అంతేకాదు. ఈనాడు గ్రామాలలో, తాలూకా లెవల్ లో, జిల్లా లెవల్ లో ఉన్న administrationలో కాంగ్రెసు నాయకులకే ప్రాబల్యం ఉంటున్నది. ఒకమాటలో చెప్పాలంటే, ఒక తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు ఈనాడు తహశీల్దారుగా వ్యవహారం చేయగలుగు తున్నాడు. ఆచరణలో అతడే తహశీల్దారుగా వ్యవహారం చేస్తున్నట్లు చెప్పవచ్చు. అదేవిధంగా జిల్లా కాంగ్రెసుఅధ్యక్షుడు జిల్లాలో వ్యవహారం చేస్తున్నాడు. ఈ కాంగ్రెసులోకూడా అధికార కాంగ్రెస్ గ్రూపు, అనధికార గ్రూపు అని రెండు గ్రూపులు ఉన్నాయనుకోండి, అందులో అధికార కాంగ్రెసు గ్రూపువారు ఈ administration లో విచ్చలవిడిగా, బాహాటంగా వ్యవహరిస్తూన్నారని అనధికార కాంగ్రెస్ గ్రూపువారు చెప్పుతున్నారు. ఆ విధంగా జరుగుతున్నది కూడా కలెక్టరుగాని, డిప్యూటి కలెక్టరుగాని, తహశీల్దారు గాని ఒక నిర్ణయం చేస్తే, దానికి విలువ ఉండదు అనేది ఆ కలెక్టరు, డిప్యూటి కలెక్టరు, తహశీల్దారు వారే వెల్లడిచేయడం అనేది జరుగుతున్నది. అసలు ఈ administration యొక్క ప్రాబల్యం పెరిగి, దానియొక్క integrity పూర్తిగా దెబ్బతినింది. కాంగ్రెసు నాయకులే పరిపాలకులుగా చట్టాన్ని యంత్రాన్ని హస్తగతం చేసుకొని పరిపాలన నడుపుతున్నటువంటిది, ఈనాడు బాహాటంగా అమలుజరుగుతున్నది, మరొక విషయం మనవిచేస్తాను. గ్రామాలలో రకాల విషయం వచ్చింది. ఇది చాలా చిన్న సమస్య కావచ్చు. దీంట్లో ఉప ముఖ్యమంత్రిగారికి చాలా అనుభవం ఉన్నది ఈ రకాల సందర్భములో గ్రామాలలో మామూళ్ళు తీసుకోవడం అనేది చాలా విచ్చలవిడిగా జరుగు

తున్నది. నైజాం కాలంనుంచి కూడా ఒక చట్టము ఉన్నది. ఏదైనా రకము ఉన్నట్లయితే, ఒక్కొక్క రైతుది ఎంత అనేది కనీసం బజార్లలో చాటించాలి చావడిలో చాటించాలి అని ఉన్నది. ఈ విషయం గతములో కలెక్టరు ఉన్నప్పుడు, ఆ కలెక్టరు దృష్టికి తీసుకొనివస్తే, వారు ఆ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ విధంగా చేశారు. కాని ఆ పద్ధతి మళ్ళీ మానివేశారు. ఈ నాడు రైతుకు రకం ఎంత అనేది కూడా ప్రభుత్వను తెలియజేయలేనిస్థితి ఉన్నది. ఒక రైతు 10 రు.లు శిస్తు కట్టవలసివస్తే అతడు కనీసం 15, 20 రు.లు ఈరోజు కడుతున్నాడు తప్ప 10 రు.లు మాత్రమే కట్టడంలేదు. అంతకుమించి, దానికి రెండింతలు కడుతున్నాడు. దేశానికి స్వాతంత్ర్యంవచ్చి ప్రజాస్వామిక చరిత్ర ఇంత కాలం నడచినతర్వాత, ఈనాడు ప్రభుత్వము రైతుకు రకం ఇంతఅని చెప్పలేని స్థితిలో ఉన్నదన్నమాట లంచగొండితనం ఈనాడు గ్రామాలలో విచ్చలవిడిగా నడుస్తున్నది. ఇక భూసంస్కరణల విషయం తీసుకోండి. బంజరు భూముల సమస్య వచ్చినప్పుడు, గతములో కళా వెంకటరావుగారు లావునీ కమిటీల తిరిగి వేస్తామని అసెంబ్లీలో వాగ్దానంచేశారు. అదేమాట గురించి ఉపముఖ్యమంత్రిగారిని నేను అడిగినాను. వారు చేసిన వాగ్దానాన్ని మీరు కొనసాగిస్తారా అని అడిగినాను. అందుకు సమాధానంగా, అటువంటి వాగ్దానంచేసినట్లు నాకేమీ గుర్తులేదని వారు స్పష్టంగా చెప్పారు. అంతేకాదు, ఆ సందర్భంలో కమ్యూనిస్టులు బేదఖలుచేయడానికి ప్రయత్నాలుచేస్తే మాత్రం అసలు అది దక్కదు అని వన్నె గట్టిగా హెచ్చరించారు. మేము పోనివ్వండి, మంత్రులే అది స్వయంగా చేస్తున్నారు కదా. సంజీవరెడ్డిగారి తరువాత సంజీవయ్య అధికారంలోనికి రాగానే బంజరుభూములు పంచుతానని ప్రముఖంగా ప్రకటించారు ఉపముఖ్యమంత్రిగారు కూడా ప్రకటించారు. కాని తీరా చేసింది ఏమిటి ? సరే. వారు ఏదో లక్ష నలభై వేల ఎకరాలు అని లెక్కలు చెప్పతున్నారు అనుకోండి. కాని గ్రామాలలో చూస్తేమాత్రం, గతములో ఉన్న బంచిరాయిభూముల మీదవే నీవు అడగకుండా ఎందుకు సేద్యంచేసినావని, తావాన్లు విధించడం జరుగుతున్నది. గుమ్మడల్లి, తుంగకుర్తి మొదలగు అనేక గ్రామాలలో వందల ఎకరాలు కలిగిన దేశ్‌ముఖ్‌లు ఉన్నచోట, వారి కంచెలలోనే 60, 70 ఎకరాలు బంచిరాయి భూమి ఉన్నది. మేము అనేకసార్లు ప్రభుత్వానికి తెలియజేశాము; పలాన పటేలు, పట్వారీల చేతుల్లో, భూస్వాముల చేతుల్లో బంచిరాయి భూమి ఉన్నదని. అయినా, అటువంటివాటికి నోటీసులు ఇవ్వకుండా, పేదలకు నోటీసులు ఇచ్చి, వాళ్లనే బేదఖలుచేసే కార్యక్రమం ఈనాటికి కూడా జరుగుతున్నది. అందువల్ల వారు చెప్పినటువంటి ప్రధానమైన వాగ్దానాలు, అవి జాతీయవాగ్దానాలనండి, రాజకీయ వాగ్దానాలనండి, ఏవైనా

సరే, అవి ఏమైనాయని అడుగుతున్నాను బంజరుభూములను పంచుతామని, భూసంస్కరణలు అసలు జరుపుతామని సంజీవరెడ్డిగారు అధికారంలోకి వచ్చి, మళ్ళీ సంజీవయ్యగారు అదే నినాదంతోనే అధికారంలోకి వచ్చి ఏమి జరిగింది అంటే, ఆ నినాదాన్ని అపహాస్యం చేయడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అగ్ర తాంబూలం అందుకోవడం జరిగింది బంచిరాయి భూసమస్య వచ్చినప్పుడల్లా ఇదిగో పంచుతాము, పంచుతాము అని ప్రజలను నమ్మ్యపెడుతూ, ఉన్నభూము లకే నరిపెట్టేటటువంటి కార్యక్రమాన్ని అమలుజరుపుతూ, వారి నినాదాలను కేవలం అపహాస్యం చేస్తున్నారనేది ఈ ప్రభుత్వం ఈనాటికి రుజువుచేసుకొన్నది తప్పితే, ఈ రెండు పుణ్యకార్యక్రమాలను నెరవేర్చుకొనే ఘనత అలవరచుకో లేదు. ఈ రెండు కార్యక్రమాలు బుట్టదాఖలాచేసిన ఘనత మాత్రం కాంగ్రెసు ప్రభుత్వం అలవరచుకొన్నదని రుజువుచేసింది

*శ్రీ జి. వీరయ్య (నర్సాపూర్) · అధ్యక్షా, ఉపముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన రెవిన్యూ డిమాండ్సును నేను బలపరుస్తున్నాను తెలంగాణాలో భూమి శిస్తు చాల అధికంగా ఉన్నది. జాగీర్ ప్రాంతం గ్రామాలలో తరి ఎకరం ఒకటికి రు. 50 లు చొ॥ భూమి శిస్తు వసూలు చేయబడుతోంది. అనంతరామన్ కమిటీని భూమి పన్ను తగ్గించాలనే విషయమై పరిశీలన చేయుటకు ఏర్పాటు చేసినారు. ఆ కమిటీ కార్యక్రమం పూర్తిఅయి ప్రభుత్వానికి రిపోర్టు అందింది. కాని దానిపై ఎలాంటి చర్య తీసుకోలేదు. మా నర్సాపురం తాలూకాలో 58 పాయిగాకు సంబంధించిన గ్రామాలు ఉన్నవి అక్కడ తరి భూములకు ఎకరం 1 కి రు. 50 లు పన్ను జాగీర్దార్ల కాలములో విధించినది వసూలు చేస్తున్నారు. జాగీర్లు రద్దుకాగానే ఆ భూమిశిస్తును తక్కువచేయాలని రైతులు కోరారు అప్పుడు 1 రూపాయకు 3 అణాలు చొ॥ ప్రతి సంవత్సరం రెమిషన్ యిస్తున్నారు. అటు తరువాత రైతులు చుట్టుప్రక్కల ఉన్న దివానీ గ్రామాల ప్రకారం దోఫస్లి భూములకు అబీథారాలో సగం నిమ్ఫధారా తీసుకోవాలని ఎన్నో అర్జీలు పెట్టుకున్నారు దానిపై ఇంకా నిర్ణయం కాలేదు. ప్రతి సంవ త్సరం జమాబందికాలంలో చాల పేచీదగీలు వచ్చి రైతులు యిబ్బందులపాలవు తున్నారు. ఈ సంవత్సరం తెలంగాణాలో అనావృష్టివల్ల పంటలు చాలదెబ్బ తిన్నవి. మా నర్సాపురం తాలూకాలో వర్షాలు పడగానే మూడుమాసాల వరి—వట్టివరి అలికే సాంప్రదాయం ఉన్నది. ఈ సంవత్సరం సకాలంలో వర్షాలు లేనందున పంటల నష్టం జరిగింది. కలెక్టరుగారికి, ఉపముఖ్యమంత్రి గారికి తెలుపుకొన్నాము. వారు ఏమీ శ్రద్ధతీసుకోలేదు. ఉపముఖ్యమంత్రి గారిని విచారిస్తే "కలెక్టరుగారు మీ తాలూకాకు ప్రత్యేకంగా ఏ

త్వానికి తెలియజేయలేదు. అందుకొరకు చర్యతీసుకొనే పరిస్థితిలో లేము" అని అన్నారు ఎండిపోయిన పైరులకు రైతుల తరఫ్‌నుండి తలఫ్‌మాల్ దరఖాస్తులు పెట్టుకొన్నారు. రూల్సు ప్రకారం ఆ డేట్‌లోగానే పెట్టుకొన్నారు. సమయములో అధికార్లు వచ్చి తనిఖీచేయకపోవుటవల్ల రైతులు పసువుల గడ్డి కాపాడుకొనేందుకు కుప్పలువేశారు తరువాత అధికారులువచ్చి చూచి వారు వచ్చి పరీక్షచేసేవరకు పైర్లు ఉంచలేదు గనుక రెమిషన్ యివ్వకూడదు అని నా-మంజూర్ చేసి శిస్తు వసూలుచేశారు రైతులు చాల బాధపడినారు ఆ తలఫ్‌మాల్ రూల్సు చాల కాలమునాటివి అప్లికేషన్ యిచ్చిన డేట్ తరువాత 15 రోజుల లోపల గిర్దావర్‌గాని, తాశీల్దారుగాని వచ్చి తణిఖీ చేయాలనే దానిని వీరు పాటించుటలేదు మూడు నెలలు, నాలుగు నెలల వరిపంట తణిఖీకి సరిపోయే పద్ధతిలోలేదు కనుక తలఫ్‌మాల్ రూల్సు మార్చ వలసియున్నది. తెలంగాణాలో ఈనాములు అన్నీ రద్దు అయినవి కాని ఆ రద్దు చట్టములో కొన్ని సెక్షన్సుమాత్రమే అమలులోకి తెచ్చి ఈనాములనుంచి దస్త్‌గర్దారకం వసూలుచేస్తున్నారు ఈనాములు రద్దుఅయి శేరిఖాల్సా అయి రైతుల పేరగాని, ఈనాందార్ పేరగాని పట్టాలు కానందున రక్షితకౌలు దార్లు అటువంటి భూమిపైన సేద్యం చేస్తున్నారు ఆ ఈనాందార్లమధ్య, రైతులమధ్య తగాదాలు ఏర్పడుతున్నవి. రక్షితకౌలుదారు ఆ భూమిని కొను క్కునే అభిలాష ఉన్నప్పుడు దస్త్‌గర్దాలో ఈనాందార్ ఉండుటవల్ల, రక్షిత కౌలుదారు కొనుక్కునే వీలులేకుండా ఉన్నది. ఈనాందారు రక్షితకౌలుదా రుకు అమ్ముటకు సిద్ధముగా ఉన్నప్పుడు, ఈ రద్దుచట్టం పూర్తిగా అమలులోకి రానందున, ఆ ఈనాందారు భూమిని అమ్మేపరిస్థితిలో లేడు. ప్రభుత్వానికి, దస్త్‌గర్దా అమలులోఉండి రకం వస్తుంది. ఈ రీతిగా ఆలస్యం చేస్తే రైతులకు నష్టం. రైతులకు లాభం కలిగించాలంటే వెంటనే ప్రభుత్వం పూర్తిగా రద్దు చట్టాన్ని అమలులోకితెచ్చే ప్రయత్నం చేయాలని కోరుతున్నాను

లావోనీభూముల పంపకం చురుకుగా సాగుతోంది. ప్రతి తాలూకాలో special staff ఏర్పాటుచేయబడి లావనీ పనులు జరుగుతున్నవి. కాని కొన్ని సందర్భాలలో యిబ్బందులు కలుగుతున్నవి. మంత్రిగారు తమ ఉపన్యాసములో గైరాన్ 10 ఎకరాలుకంటె ఎక్కువ ఉంటే రైతులకు పంపిణీ చేయుటకు కలె క్టర్సుకు అధికారం యిస్తూ రెవిన్యూబోర్డువారు ఉత్తర్వులు జారీచేశారని సెల విచ్చారు. లావనీఖాస్ భూములు పంపిణీచేసి పట్టా చేసేందుకు తాశీల్దారుకు అధికారాలు యిచ్చారు. అదేరీతిగా గైరాన్ భూములుకూడా తక్సీమ్ చేసే అధికారం తాశీల్దారుకు యిస్తే పంపిణీ త్వరగా జరుగుతుంది.

తక్కావీ ఋణాలు ప్రభుత్వంవారు రైతుల సహాయంకొరకు మంజూరు చేస్తున్నారు కాని ఆ ఋణాలు పొందుటకు రైతులకు చాల యిబ్బందులు కలుగుతున్నవి. (1) Encumberance Certificate అని రిజిస్ట్రేషన్‌నుంచి రావాలి. (2) ప్రతి తాలూకాలో కొత్తపద్ధతిపైన Valuation నిర్ణయిస్తు న్నారు. చట్టప్రకారం మార్కెట్ వాల్యూనుబట్టి Valuation చేయాలని ఉన్నది. అయినప్పుడు కొంతమంది తాశిల్దార్లు తమ యిష్టమువచ్చినట్లు చేస్తు న్నారు. ఎకరానికి ఖుష్కి ఐతే రు 50 లు, తరీ అయితే ఏక్‌ఫస్లా రు. 800, దోఫస్లా రు 500, యీరీతిగా తమ యిష్టమువచ్చినట్లు చేస్తున్నారు. మార్కెట్ రేటు ఖుష్కి రు 500, ఏక్‌ఫస్లా రు, 1500, దోఫస్లా రు. 2000 వరకు ఉన్నది. కాని తాసిల్దారు ఆవిధంగా చేయుటవల్ల తక్కావీ ఋణాలు దొరు కుట యిబ్బంది అవుతోంది

ఇంతకుముందు 1952 ఏప్రిల్ వరకు తక్కావీ ఋణాలు తీసినవారికి రు 100 ల కంటె తక్కువ మాల్‌గుజారి ఇచ్చే రైతులకు రెమిషన్ ఇచ్చారు. కాని జాగీర్ రైతులు దానివల్ల లాభపడలేదు 1950 ఈస్వీలోనే జాగీర్లు రద్దు అయి ఆ రైతులు దివానీప్రాంతానికి వచ్చారు. వారు తక్కావీలు ఎట్లా తీసుకోవాలో తెలియక 1952 ఏప్రిల్‌లోగా తక్కావీలు పొందలేరు అందు కొరకు, ప్రభుత్వంవారు మాఫీచేస్తూ ఏ తారీకువరకు ఐలాన్ చేశారో, జాగీర్ ప్రాంతం రైతులకు కూడా ఆ తారీకువరకు రు. 100 ల లోపు శిస్తు చెల్లించే వారికి మాఫీచేయాలని కోరుతున్నాను.

జాగీర్దార్లకాలములో అవకతవకలుగా పన్నులు విధించి రికార్డులో వ్రాసిపెట్టారు. జాగీర్ల రద్దుతరువాత ప్రభుత్వంవారు ఆ బకాయీలు వసూలు చేస్తున్నారు అవి కూడ జాగీర్ రైతులకు మాఫీ చేయాలి.

పటేల్ పట్వారీలు ఆంధ్రప్రాంతంలో వారు, తాశీల్ ఆఫీసుకు వెళ్ళితే T A లు దొరుకుతాయి. తెలంగాణాప్రాంతంలో ఇవ్వడంలేదు. ఆ ఏర్పాటు యిక్కడ కూడా చేయించాలి.

గ్రామాలలో ఇండ్లు కాలిపోతే బీదప్రజలకు రు. 30 లు చొ॥ సహాయం దొరుకుతోంది ప్రభుత్వం యిచ్చే యీ సహాయం చాలుట లేదు ఈ నియమం చేసి చాల రోజులయినది ధరలు పెరిగిన యీ రోజులలో ఈ డబ్బును యింకా ఎక్కువచేసి యివ్వాలని మనవి చేస్తున్నాను.

జిల్లా అడ్మినిస్ట్రేషన్ అవకతవకలుగా ఉన్నది.

*శ్రీ జి. రామస్వామిరెడ్డి (పెదకూరపాడు). అధ్యక్షా, రెవిన్యూశాఖామాత్యులు ప్రవేశపెట్టిన రెవిన్యూ పద్దును చూస్తే, కొంత నిరాశగా ఉన్నది. గత సంవత్సరంలో కన్నా, యీ సంవత్సరం తక్కావి ఋణాలకు తక్కువ మొత్తం కేటాయించటము విచారకరము మూడవ ప్రణాళికలో వ్యవసాయాభివృద్ధి చేయవలసిన యీ సమయంలో తక్కావి ఋణాలు గతసంవత్సరంకంటె కూడ అధికంగా ఇవ్వవలసిన అవసరము ఉన్నది కాని యీ సంవత్సరంకంటె దాదాపు 19 లక్షల రూపాయలు తగ్గించటం చాలా విచారకరమైన విషయము. రైతులకు వ్యవసాయ పరికరాలు, రసాయనిక ఎరువులు కొనుక్కొనేందుకు అప్పులిచ్చుటకై ప్రభుత్వం 1960-61 వ సంవత్సరంలో 288 లక్షలు కేటాయించగా, యీ సంవత్సరం ఒక లక్ష తక్కువగా అంతే కేటాయించటం, న్యాయం కాదు. మన రాష్ట్రం అధికాహారోత్పత్తి చేసి, ఇతర రాష్ట్రాలకు ధాన్యం ఎగుమతి చేయవలసిన అవసరం ఉన్నది అటువంటప్పుడు గతసంవత్సరంకంటె యీ సంవత్సరం తక్కువ మొత్తం కేటాయించటం అన్యాయము. దానినిగురించి ప్రభుత్వం తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను. రాజకీయబాధితులు ఎన్నో కష్టాలు, బాధలు అనుభవించి దేశానికి స్వాతంత్ర్యం సంపాదించిపెట్టారు అటువంటి రాజకీయయోధులు అనేకమంది మన రాష్ట్రంలో ఉన్నారు మనం రాజకీయ బాధితుల సమస్యను నూటికి ఏబయి వంతులకంటె ఎక్కువ పరిష్కరించలేక పోయాము. మే 1961 నాటికి యీ సమస్యను పూర్తిగా పరిష్కారం చేస్తామని మంత్రిగారు చెప్పారు అది సాధ్యమా అని అడుగుతున్నాను. ఎంతోమంది రాజకీయబాధితులు యీనాడు చాలా హీనస్థితిలో ఉండి, బజార్లలో భిక్షం ఎత్తుకుంటున్న పరిస్థితులు మనకు కనుపిస్తున్నవి. రాజకీయబాధితులు పెట్టుకున్న పిటిషన్స్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, వారికి తక్షణమే సహాయం చేయవలసి ఉన్నది అతివృష్టి, అనావృష్టి కారణాలవల్ల ఏర్పడిన కరువు పరిస్థితులలో సహాయ కార్యక్రమాలక్రింద 84 లక్షల రూపాయలు మంజూరుచేశారు. కరువు పరిస్థితులు ఏర్పడిన ప్రాంతంలో సకాలంలో కరువుపనులు ప్రారంభించి, తగు సహాయంచేయవలసి ఉంటుంది. ఎప్పుడో కరువు పరిస్థితులు వచ్చిన మూడు నాలుగు మాసాల తర్వాత సహాయం చేసేదానికంటే, ఆపద సమయంలోనే సహాయం చేసేటట్లు చూడాలి గుంటూరు జిల్లా, సత్తెనపల్లి తాలూకా, బెల్లంకొండ, అచ్చంపేట, పెదకూరపాడు ఫిర్కాలలో క్షామపరిస్థితులు ఏర్పడినవనే విషయం జిల్లాకలెక్టర్ దృష్టికి తీసుకువచ్చాను గతమూడు నాలుగు సంవత్సరాల నుండి అక్కడ పంట సామాన్యంగా దెబ్బతింటూనేఉన్నది. ఈసంవత్సరం, ప్రకృతి దయలేని కారణంగా అక్కడ సంపూర్తిగా క్షామ పరిస్థితులుఏర్పడినవి. కలెక్టర్ ఆ ప్రాంత ప్రజలలో ఏర్పడిన ఆందోళనను గుర్తించి, స్వయంగావెళ్ళి ఆ ప్రాంత

మంతా చూసి వచ్చారు. వారు దాదాపు పదిహేను గ్రామాలు తిరిగి అక్కడి ప్రజానీకంయొక్క ఉద్దేశాలను తెలుసుకొన్నారు. వారు అక్కడి కరువు పరిస్థితులను కొంతవరకు తెలుసుకొన్నారనే అనుకుంటున్నాను. అయితే పాతపద్ధతులలో ఉన్న మన ఫామిన్‌కోడ్ వల్ల శిస్తు రెమిషన్ వచ్చే పరిస్థితి లేదని వారు రైతాంగానికి తెలియజేశారు ప్రభుత్వంవారు కొన్ని సూచనలు కలక్టర్‌కు పంపించారు. 'పావలా పంట పండితే అర్ధశిస్తు రెమిషనివ్వాలని మేము కలెక్టర్‌కు సూచించాము; అయినప్పటికీ మేము కలక్టర్ నుండి తిరిగి రిపోర్టు తెప్పిస్తాము' అని మాసంరోజుల క్రితం రెవిన్యూమినిస్టర్‌గారు వాగ్దానం చేశారు ప్రభుత్వం కలెక్టర్ నుండి రిపోర్టు తెప్పించిందో లేదో తెలియదు దానినిగురించి ఏమిచర్యలు తీసుకొన్నారో తెలియదు. రైతు తాను పండించుకొన్న ధాన్యం తాను తినటమేగాక, పేద, కుంటి, గ్రుడ్డి జనానికి బిచ్చంపెట్టి ఉదారంగా ప్రవర్తిస్తూ ఉంటాడు అటువంటి రైతు అనవసరంగా, ప్రభుత్వాన్ని శిస్తు రెమిషన్ కోరేస్థితికి రాడు విపరీతమైన కష్టదినాలలో మాత్రమే రైతు ప్రభుత్వాన్ని శిస్తురెమిషన్ ఇవ్వవలసిందిగా కోరుతాడు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే తగు చర్యలు తీసుకొని, శిస్తు రెమిషన్ ఇవ్వవలసిందిగా కలెక్టరులకు సూచనలు యివ్వవలసిందిగా కోరుతున్నాను. ఇదివరకు కళా వెంకటరావుగారు ఉండగానే, రైతుల ఆస్తులయొక్క వివరాలు తెలుపుతూ పాస్‌బుక్స్ ప్రవేశపెడతామని యీ హౌస్‌లో వారు చెప్పారు. ఆవిధంగా చెప్పి రెండుమూడు సంవత్సరాలైనప్పటికీ, యీ ప్రభుత్వం ఇంతవరకు అటువంటి పాస్‌బుక్ విధానాన్ని అమలులో పెట్టలేదు. ప్రభుత్వం వెంటనే పాస్‌బుక్ విధానాన్ని తప్పనిసరిగా అమలులో పెట్టి పంచాయితీలకు ఒక కాపి, కరణానికి ఒక కాపి, మునసబుకు ఒక కాపీ ఇచ్చి, ప్రజలు అందుబాటులో వారి ఆస్తివివరాలు తెలుసుకోనేదానికి అవకాశం కలిగించాలని కోరుతున్నాను కమర్షియల్ క్రాప్స్‌పై విపరీతంగా పన్నులు వేస్తున్నాము దాని వల్ల రైతాంగానికి చాలా నష్టంగా ఉన్నది కమర్షియల్ క్రాప్స్‌పై పన్ను ఎవరికి ఎంతవేయాలి అన్నది స్పష్టంగాలేదు ఎవరిపైన ఎంత పన్నులు వేయాలి అన్నది కరణం, మునసబులమీద ఆధారపడిఉన్నది సెంట్రల్ ఎక్సైజ్‌వలె, యీ కమర్షియల్ క్రాప్స్‌పై పన్నుకూడ స్పష్టంగా ఏర్పాటుచేస్తే బాగుంటుంది కరణం మునసబుల దయాదాక్షిణ్యంపై ఆధారపడే విధానాన్ని మార్చుకోవాలని కోరుతున్నాను. అసలు యీ కమర్షియల్ క్రాప్స్‌పై పన్నులు తీసివేయాలని కోరుతున్నాను 18వ నెంబరు శిస్తుఫారమ్ ప్రవేశపెడతామని ప్రభుత్వం కర్నూలులో ఉన్నప్పటినుండీ చెబుతున్నది. ఆ నెంబరు ఫారాలు సక్రమంగా ఇవ్వటంలేదు. శిస్తురశీదులు సక్రమంగా ఇవ్వటంలేదు. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే అధికారులకు తగిన సూచనలు చేయాలి. గ్రామాలలో

రెండుమూడు సంవత్సరాలనుండి శిస్తుబకాయిలు పేరుకొనిఉన్నవి. దానికి కారకులు గ్రామోద్యోగులే గ్రామోద్యోగులలో ఐక్యత లేకపోవటం కరణం, మునసబులు సహకరించుకోలేకపోవటం కారణంగా, శిస్తుబకాయిలు పేరుకొని ఉన్నవి వారు శిస్తులు సక్రమంగా వసూలుచేయలేని పరిస్థితిలో ఉన్నారు అడంగులు, ఫీల్డ్ బుక్స్ మొదలైన రికార్డులు కరణంతోపాటు గ్రామ మునసబులకు కూడ సప్లయిచేయాలి అవి పంచాయితీ అధ్యక్షులకు సప్లయిచేయాలి పాతబకాయిలు సక్రమంగా వసూలుచేయాలి. ప్రభుత్వం సక్రమంగా వసూలు చేయలేకపోతే, యీ ప్రభుత్వం ఎడల ప్రజలలో అలసత్వం ఏర్పడుతుంది కరణందగ్గర ఉన్న రికార్డులను మునసబుకుకూడ సప్లయి చేయాలి. జిల్లా పరిపాలనలో రెడ్ టేపిజమ్ ఎక్కువవుతున్నది కలెక్టర్ ఆఫీసులకు అనేక సందర్భాలలో రైతులు రావలసిఉంటుంది. వారికి అవసరమైన ఇన్ ఫర్మేషన్ ఇవ్వటానికిగాని, వారు తెలుపుకొనే విషయాలు వినటానికిగాని ఇప్పుడు ఎటువంటి ప్రత్యేకమైన అవకాశాలు లేవు. కాబట్టి ప్రభుత్వం వెంటనే ప్రతి జిల్లా కలెక్టర్ ఆఫీసులోను ఒక పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ ను వేయాలని కోరుతున్నాను కలెక్టర్ ఆఫీసులలో జాయింట్ కలెక్టర్స్‌ను వేశారు. ప్లానింగ్ కూడ రెవిన్యూ కలెక్టర్ యే చూడటంవల్ల అతనికి ఏమాత్రం తీరిక లేకుండా ఉన్నది. ముఖ్యమైన రెవిన్యూ ఫైల్స్ చూడటానికికూడ టైమ్ లేకుండాపోవటంవల్ల చాలా డిలే అవుతున్నది. ప్లానింగ్ వ్యవహారాలు చూడటానికి, ప్లానింగ్ సెక్షన్ చూడటానికి మరియొక కలెక్టర్ ఉండాలి రెవిన్యూ వ్యవహారాలను మాత్రమే ఇప్పటి కలెక్టర్ చూసేటట్లు చేస్తే, జిల్లా పరిపాలన సక్రమంగా, సత్వరమే జరగటానికి వీలవుతుంది. రెవిన్యూ మినిస్టర్ గారు బెల్లంకొండ, అచ్చంపేట, పెదకూరుపాడు ఫిర్కాలయొక్క శిస్తురెమిషన్ విషయమై తమ సమాధానంలో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను ఇంతటితో సెలవు.

*శ్రీ హెచ్. రామలింగారెడ్డి: అధ్యక్షా, రెవెన్యూమంత్రిగారి statement లో రాయలసీమలోనే గాక యితర ప్రాంతాలలో కూడ కరువు పరిస్థితులు ఏర్పడినాయని చెప్పారు. రాయలసీమలో ముంగారుపంట అంతా దెబ్బతిన్నది. ఆ విషయంలో బేధాభిప్రాయం ఏమి లేదనుకుంటాను శనగకాయ పంట, కొఱ్ఱ పంట పూర్తిగా దెబ్బతిన్నాయి విత్తనాలుకూడ మొలవకుండా పోయినాయి. ఆ ప్రాంతంలో యింగారు పంట తెల్లజొన్న, ప్రత్తి, వాటికి కూడ తెగుళ్ళు వచ్చి సరిగా పండలేదు Agricultural Research Institution వ్యవసాయదారులకు చాలదూరంగా ఉన్నది. Pests diseases నివారణార్థం రైతులకు చాలఖర్చు అవుతున్నది. చాల దుబారా అవుతున్నది. వాటి నివారణకు ప్రభు

త్వమే responsibility తీసుకుంటే చాల సహాయకారిగా ఉంటుంది. వీటి నివారణార్థం ఎంత ఖర్చయితే అంత ప్రభుత్వమే భరిస్తే రైతులకు చాలఉపయోగపడుతుంది. Remission కు recommend చేస్తూ జిల్లాకలెక్టర్ల దగ్గరనుంచి reports వచ్చినాయి కర్నూలుకలెక్టరు దగ్గరనుంచి యింకారాలేదు. ఎదురు చూస్తున్నాము అని చెప్పారు. కర్నూలులో కూడ పరిస్థితి అన్నిప్రాంతాలకంటె మెరుగ్గా ఏమి లేదు చాల అధ్వాన్నంగా ఉన్నది. కలెక్టర్లు పంపించిన సలహా అంతా land revenue remission యివ్వమని. land revenue remission యివ్వడం పెద్ద గొప్పకాదు. మన State కు వచ్చే ఆదాయంలో 1/7 వ వంతే land revenue వల్ల వచ్చేది. కొద్ది ప్రాంతాలలో, మెట్టప్రాంతాలలో మాత్రమే పంట పండలేదు కాబట్టి ఆ ప్రాంతాలకు మాత్రమే remission యివ్వడం జరిగింది. అది చాల చిన్న మొత్తం పూర్వకాలంలో 11 కోట్ల ఆదాయంలో 6 కోట్లు మాత్రమే land revenue వల్లవచ్చేది అని కోటిరెడ్డిగారు చెప్పారు అప్పుడే remission ఇవ్వవలసివస్తే చాల కష్టంగాఉండేది. చాల careful గా scrutinise చేసి remission యిచ్చేవాళ్లు ఇప్పుడు 85 కోట్ల రూపాయలు ఆదాయంఉంటే మనదేశానికి కొద్ది ప్రాంతాలలో మాత్రమే పంటలుపోయినాయి కనుక దాన్నిని గురించి ప్రభుత్వం ఆలోచించే విషయమే లేదు సామాన్యంగా రైతులు remission కోరరు. చాల నష్టపడినప్పుడు మాత్రమే కోరుతారు. ఒక్కసారి పంట పోయింది అంటే, చాల నష్టం సంభవిస్తుంది.

The ryots will be put to irreparable loss and it will take years for them to recover. All the money that they invest for the purchase of good manure, good seed and improved implements will be an additional loss for them. So, under these circumstances, remission of land revenue is no great relief. The Government must find out a permanent method to prevent famines in those areas. Rayalaseema has been a victim for big famines on account of adverse seasonal conditions To protect the Rayalaseema, the Tungabhadra High Level Canal project came into existence Under the High Level Canal, 36,000 acres are localised under wet ayacut and the remaining is only irrigated dry. So, the scope under wet ayacut is very little and particularly in Alur taluq which was once in Bellari District and now in Kurnool District only 3,000 acres are under wet ayacut and about 7,000 or 8,000 acres are under irrigated dry. So, the object with which this project was started to protect against famines is not achieved. 3,000 acres is a very small extent and that is mostly confined in one firka. The rest of the firkas in that taluq are usually dry irri-

gated. Further, the non-ayacut area in that taluq is of black cotton soil - arid black cotton soil. There is a rainfall of about 14 inches there and water even for drinking is a great problem. You will better appreciate the magnitude of the scarcity of drinking water there if I tell the House that the Government had to supply water in that area by hired lorries. They had to fetch water from a distance of about 8 or 10 miles and supply to the villages. That is the position ; otherwise, the people would have been foced to leave the villages, and I find some lakhs are allotted for sinking of wells. This amount cannot be made use of there If you begin to sink well, you don't get potable water, but you get brash water. If tapping of potable water was possible, people would have sunk wells long long ago when Dasaratha was ruling this country. They could not do it. They had been depending on the Government to come to their succour in the matter of drinking water. That has not been done. I had been repeatedly requesting the Government to provide a comprehensive scheme to supply drinking water in this area. That has not been done even to-day. I remember, Mr. Krishnappa, Deputy Union Minister, suggested a comprehensive scheme for Rayalaseema costing about Rs. 50 crores and I feel the Government should lose no time in preparing such a scheme and submitting it to the Planning Commission for approval ; otherwise, Rayalaseema will be a victim for frequent famines for ever.

Regarding Alur taluq, the High Level Canal is now in its first stage Under its second stage, the Guntakal canal will be excavated. We were told that the High Level Canal water will be supplied to some lands in Alur taluq for irrigation. I have put a question in the Assembly, but could not get the answer whether Alur taluk will be supplied with High Level Canal water. I have also written D. Os. to the P. W. Minister and the Chief Minister and the reply is that it is sent for examination. About six months back, I have sent it. I have not yet received any reply for that. If High Level Canal water is made available to irrigate lands in Alur taluk, that will solve the problem not only for growing of crops but also for drinking water That will be a permanent solution so far as this area is concerned.

*శ్రీ యం రాజేశ్వరరావు (దివి-రిజర్వుడ్) అధ్యక్షా, నేను రెండు విషయములు మాత్రమే యీ డిమాండుకు సంబంధించి మాట్లాడదలచుకున్నాను

రెవిన్యూమంత్రిగారి ఉపన్యాసములో బంజరుభూముల పంపకం సాధ్యమైనంత త్వరలో—ఆరునెలల లోపల—పూర్తిచేస్తామని చెప్పినందుకు నా సంతోషమును ప్రకటిస్తున్నాను అయితే బంజరు భూముల పంపకమునకు సంబంధించి ప్రభుత్వం యిప్పుడు అనుసరిస్తున్న విధానము మారాలి అని యీ శాసనసభలోని హరిజన కాంగ్రెసుసభ్యులందరూ ఏకగ్రీవముగా తమ అభిప్రాయమును వెలిబుచ్చిన విషయను తమద్వారా ప్రభుత్వమునకు మరొకసారి గుర్తుచేస్తున్నాను. ఈమధ్య అందుకు సంబంధించి మెమొరాండమునుకూడ సమర్పించడము జరిగినది బంజరుభూముల పంపకపు విధానములో భూమిలేని పేద హరిజనులకు ప్రయారిటీ, ప్రిఫరెన్సు—యివ్వవలయునని యింతకుముందువున్న జి. ఒ లలో వున్నది అయితే దానిని తిరిగి ఆలోచించి, ముఖ్యమంత్రిగారి అంగీకారముతో కూడ తాము ఒక కులము అనేదిలేకుండా భూమిలేని పేదలందరకూ పంచవలయుననే నిర్ణయమును తీసుకున్నట్లుగా మంత్రిగారు చెప్పారు. భూమిలేని పేదలందరికీ భూములు యివ్వవలయుననే విషయములో ఎవరికీ భేదాభిప్రాయములేదు అయితే, ప్రత్యేకించి హరిజనులకు ఎందుకు యివ్వవలయుననే విషయములో, బహుశా అందులోని ఇంప్లికేషన్సు రెవిన్యూమంత్రిగారికి అర్థంకాలేదని నేను సందేహిస్తూ ఆ విషయాలను వారికి తెలియ బరచవలయు ననుకుంటున్నామ ఈనాడు హరిజనులందరూ పైకివచ్చి, కుల మత వర్గరహితమైన నవసమాజ నిర్మాణము జరుగవలయుననుకుంటూ, హరిజనుల అభివృద్ధికి కోట్లరూపాయలు ఖర్చుపెడుతున్నామని మనం చెబుతున్నాం. ఇది మిగతావారితో సమానముగా హరిజనులను తీసుకురావడానికి జరుగుతున్న కృషి అనికూడ మనం చెబుతున్నాం. మనం చేస్తున్న చట్టములు కూడ అందుకు నిదర్శనములు అస్పృశ్యతా నివారణచట్టము, ఆలయప్రవేశమునకు సంబంధించిన చట్టము (టెంపుల్ ఎంట్రీ ఆక్టు) యీ మొదలగునవి అయితే చట్టములవలన వారు పైకివస్తారనే విశ్వాసం మాకు ఏ మాత్రం లేదు, ఆర్థికంగా వారు పైకి రాకపోయినట్లయితే ప్రభుత్వం సాంఘికంగా కలుగజేసే అవకాశాలేమీ వారు వినియోగించుకోనలేరు అందువలన, వారిని సాంఘికంగా పైకి తీసుకురావడం కొరకు, రాజ్యాంగములో నిర్వచించుకున్న లక్ష్యం సాధించుకొనుటకుగాను వీరికి యిందులో ప్రిఫరెన్సు యివ్వవలయునని మేము అంటున్నాం తప్ప, అంతమాత్రమున యితరులకు యివ్వకూడదని యీ విధంగా చెప్పడంలేదు. ఇంక యీరోజున దీనినిగూర్చి తర్జనభర్జనలుగాని, ఉప

న్యాసాలుగాని చేయవలసిన అవసరంలేదు. ఈ విషయములో మాకందరికీ ఏకాభిప్రాయం వుంది మేము మా అభిప్రాయమును తెలియజేస్తూ మెమొరాండం యివ్వడం కూడ జరిగింది కనుక ప్రభుత్వం వెంటనే తమ నిర్ణయమును మార్చుకుని తమ రివైజ్డు పాలసీని వెంటనే అనౌన్స్ చేయాలని మీద్వారా నేను మరొకసారి ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాను

రెండవది వీటి పంపకమునకు సంబంధించి ఆయా ప్రాంతములలో అనుసరిస్తున్న విధానము చూస్తే, చాలా ఆశ్చర్యము కలుగుతున్నది. ఉదాహరణకు దివి నియోజకవర్గములో జరుగుతున్న ఒక విషయము తెలియజేస్తాను అక్కడ అసైన్‌మెంట్ కొరకు ఒక డిప్యూటీ తహసిల్దార్‌ను నియమించారు ఆయన తన కున్న కన్‌సిడరేషన్సువలన అప్లికేషన్స్ వస్తూనే, విలేజ్ ఆఫీసర్సు ఎంక్వయిరీ, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ ఎంక్వయిరీ, శివాయిజమాదార్లు చూడడం మొదలగు ఏమీ లేకుండానే అసైన్ చేసేస్తున్నారు. ఈ విషయం ఆర్. డి. ఒ. గారికి తెలిసి, వారు సర్‌ప్రయిజ్‌గా వెళ్ళి రికార్డు చూస్తే ఆయన ప్రొసీజర్ ఏమీ ఫాలో కాలేదని తెలిసింది వారు కలెక్టరుగారికి ప్రత్యేకంగా రిపోర్టు వ్రాస్తే, కలెక్టరు వారిని ట్రాన్స్‌ఫర్ చేశారు అయితే దురదృష్టవశాత్తు మన ప్లానింగ్ మంత్రిగారు అక్కడకు వెళ్ళి, ఒక పెటిషన్ తీసుకుని, నేను ఎంక్వయిరీ చేశాను, అతడు వుండాలి అని ఆర్డరు వేయించడము జరిగినది. ఇది చాలా విచారము కలిగించినది. యం.ఎల్.ఎ. వెళ్ళి రిప్రజెంట్ చేయలేదుకూడ. వారే సర్‌ప్రైజ్ విజిట్ చేసి, ప్రూఫ్ కరప్షన్ కావడంవలన, కలెక్టరుగారికి ప్రత్యేకంగా ఆర్.డి.ఒ గారు రిపోర్టు చేస్తే, దానిపై వారిని కలెక్టరు ట్రాన్స్‌ఫర్ చేస్తే, మంత్రిగారు పోయి తిరిగి వారిని అక్కడనే నియమించడంవలన ఏవిధంగా యీ అసైన్‌మెంటు కార్యక్రమం సక్రమంగా జరుగుతుందో నాకు అర్థం కావడం లేదు. ఈ విషయాన్ని తక్షణమే మంత్రిగారు ఆలోచించకపోతే యిది చాలా ప్రమాదములకుకూడ దారితీస్తుందని నేను మనవిచేస్తున్నాను. ఇటువంటివాటివలన మనం తలపెట్టిన సదుద్దేశ్యమే నెరవేరదని నేను గట్టిగా చెబుతున్నాను.

అధ్యక్షా, ఇక మన బడ్జెటు ప్రొవిజన్సు గూర్చి ఒకటి, రెండు విషయములు మనవిజేయదలచుకున్నాను. ఈనాడు మన కున్న ప్రభుత్వోద్యోగులు రెండు లక్షల పదిహేడు వేల మంది. వారికి 34 కోట్ల రూపాయలు మనం ఖర్చుపెడుతున్నాం. అంటే ఆదాయంలో దాదాపు 40 వంతులు అడ్మినిస్ట్రేషన్‌పై ఖర్చుపెడుతున్నాం అన్నమాట. ఇది చాల టాప్ హెవీ అడ్మినిస్ట్రేషన్ అని

మొదటినుండి చెబుతున్నాం. అందుచేత అడ్మినిస్ట్రేషన్‌ను రి-ఆర్గనైజ్ చేయుట కొరకు ఒక కమిటీని కూడ నియమించుట జరిగినది

మొట్టమొదటి డిమాండు క్రింద— ల్యాండ్ రెవిన్యూ— రెండు కోట్ల తొంబదిమూడు లక్షల రూపాయిలు, రెండవ డిమాండు క్రింద— డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్— అయిదు కోట్ల మూడు లక్షల రూపాయిలు మనం ఖర్చు పెడుతున్నాం. అంటే దాదాపు ఏడు కోట్లు అందులో పంచాయితీ సమితులు, జిల్లా పరిషత్తులకు యిచ్చేదిపోతే-574 లక్షల రూపాయిలు మనం కేవలం జిల్లా పరిపాలనకు, ల్యాండు రెవిన్యూ క్రింద ఖర్చు పెడుతున్నట్లు స్పష్టంఅవుతుంది. ఇది ప్రభుత్వం గమనించాలి ఈ ఖర్చులు మనం తగ్గించుకోవాలనే విషయాన్ని నేను వారి దృష్టికి తీసుకువస్తున్నాను పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్తులు వచ్చిన తరువాత రెవిన్యూబోర్డుకు సంబంధించి డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్‌లోని ముఖ్యమైన ఫంక్షన్స్ అన్నీ వాటికి వెళ్లినవి. ఇటువంటి సమయములో యింకా పర్సనల్ అసిస్టెంట్సును, జాయింట్ కలెక్టర్సును పెంచుకొనవలసిన అవసర మేమున్నదో నాకు అర్థంకావడం లేదు వారు తమకు పనిలేదని స్పష్టంగా చెబుతున్నారు. నిజంగా వారికి పనిలేదు. డిపార్టుమెంటుకు సంబంధించిన వర్కు ఏమీ లేకపోయినా, వారిని యింకా కంటిన్యూచేస్తూ, యింకా పెంచుతూ పోవడంవలన ఏవిధంగా ఖర్చును తగ్గించుకొనగలమో నాకు అర్థం కావడం లేదు. ఇంక విలేజ్ ఆఫీసర్సు వ్యవహారం చూద్దాం. సుప్రీంకోర్టువారు డెసిషన్ యిచ్చారు. మన రాష్ట్రంలో 46712 మంది విలేజ్ ఆఫీసర్సు వున్నారు. వీరి కొరకు ఎస్టాబ్లిష్‌మెంటు, యితర ఖర్చుల క్రింద ఒకకోటి డెబ్బదిమూడు లక్షల రూపాయిలకు పైగా ఖర్చుఅవుతున్నది ఈ సిస్టమ్ రాజ్యాంగానికి విరుద్ధమని సుప్రీంకోర్టు యిచ్చిన డెసిషన్ దృష్ట్యా దీనిని సాధ్యమైనంత త్వరగా రద్దుచేయవలసినదిగా ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేస్తున్నాను అంతేగాక, యీనాడు యీ పద్దుల క్రింద డిస్ట్రిక్టు అడ్మినిస్ట్రేషన్ కొరకు, ల్యాండ్ రెవిన్యూ కొరకు రెండుకోట్ల యిరవైమూడు లక్షల రూపాయిలు మనం యిస్తున్నాం ఈ డబ్బును మనం కలెక్ట్‌చేసి యిచ్చేకంటే పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తులకు యీ పనిని అప్పగించడం మంచిదేమోనని మేము మొదటి నుండి చెబుతున్నాం ఈ విషయాన్ని ప్రభుత్వం ఆలోచించవలయునని నేను కోరుతున్నాను. ఇంక యిప్పుడు మనకు తాలూకాలు వుండవలసిన అవసరంలేదు. ఇప్పుడు తాలూకాల సిగ్నిఫికెన్సు ఏమీలేదు ఇకమీదట బ్లాక్ అడ్మినిస్ట్రేటివ్‌యూనిట్‌గా అవుతుందని మేము ఆశిస్తున్నాం. అందుచేత ఒకొక్క బ్లాకుకు ఒక తహసిల్దారును, యిద్దరు రెవిన్యూ యినస్పెక్టర్సును, యిద్దరు క్లర్కులను అప్పగించి,

వారిని ఆ లెవెల్‌లో ఆ వర్కు చేయమంటే బాగుంటుందని, యింక మనకు తాలూకా ఆఫీసు సిస్టమ్ యొక్క అవసరం లేదనే భావన వుంది దీనిని కూడ ప్రభుత్వంవారు ఆలోచించవలయునని నేను కోరుతున్నాను

అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిటీవారు సిఫార్సులు చేశారు డైరెక్టరేట్స్ అన్నీ సెక్రటేరియట్‌లో కలిపేయమన్నారు చాలా సంతోషం కనీసం యీ రికమెండేషన్‌నైనా ప్రభుత్వం త్వరగా ఒప్పుకుంటే యింకా సంతోషిస్తాము అయితే యీ కమిటీవారు యీ విషయాన్ని సెక్రెటేరియట్, డైరెక్టరేట్స్ లెవిల్‌లోనే చూశారు గాని జిల్లా పరిపాలన గూర్చి ఆలోచించలేదు. ఇక్కడ మరొక వర్గం వుంది సబ్ డివిజనల్ ఆఫీసర్సు, ఆర్ డి ఒస్. యీ సిస్టమ్ కూడ వుండడంలో అర్థంలేదు. అక్కడ డైరెక్టరేట్స్‌ను ఏ విధంగా సెక్రెటేరియట్‌లో కలిపేయమన్నారో, అలాగే సబ్‌డివిజనల్ ఆఫీసర్సును కలెక్టరేట్స్‌లో కలిపివేస్తే, బాగుంటుంది వారి ఒరిజినల్ ఫన్‌క్షన్స్‌కు సంబంధించి ఆర్డర్సు వేస్తూ వుంటారు మిగతా కలెక్టర్సుకు సంబంధించి వారి పి. ఏస్. గానో, డెప్యూటీ సెక్రటరీస్‌గానో, ఏ రూపంలోనో వుండి పరిపాలనను నడిపించడానికి వీలు వుంటుంది కాబట్టి యీ ఆర్ డీ ఓ. సిస్టమ్‌ను కూడ మనం త్వరగా రద్దు చేయుటకొరకు చర్యలు తీసుకోవలయునని నేను తెలియజేస్తున్నాను ఈమధ్య ఎక్కడనో శ్రీ పి రంగారెడ్డిగారు తమ ఉపన్యాసములో చెప్పారు — జిల్లా కలెక్టర్సును, పరిపాలనలో ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా చేయవలయుననే ప్రతిపాదన వుందని ఇది సంతోషకరమైన విషయం డీసెంట్రలైజేషన్ ఆఫ్ పవర్ అనే సిద్ధాంతము వచ్చిన తరువాత రాష్ట్రస్థాయిలో ఏవిధంగా పరిపాలన సాగుతున్నదో, అదేవిధముగా జిల్లా స్థాయిలోకూడ జరుగవలయుననే, ఆకాంక్ష యున్నది అందువలన కలెక్టరును ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా చేసి, మిగతా జిల్లా అధికారులను ఆయా డిపార్టుమెంట్సుకు సెక్రెటరీస్‌గా చేసి పరిపాలన సాగిస్తే యింకా బాగుంటుందేమోనని నా అభిప్రాయం. ఈ విషయములో కూడ ప్రభుత్వం ఆలోచించి, త్వరగా ఒక నిర్ణయమును తీసుకోవలసిందిగా మనవిజేస్తున్నాను. జిల్లా పరిపాలనకు సంబంధించి వెంటనే చర్యలు తీసుకొనడానికి సమయము లేకపోయినట్లయితే కనీసం హాయ్యర్ లెవెల్‌లో — డైరెక్టరేట్సు నన్నింటిని సెక్రెటేరియట్‌లో కలిపేయుటలోనైనా ప్రభుత్వము వెంటనే చర్యలు తీసుకొనవలయునని మనవిజేస్తున్నాను. రెండవది—అసైన్‌మెంటుకు సంబంధించి మరొకసారి సవినయంగా నేను వారికి మనవిజేస్తున్నాను ఇది చాలా సీరియస్‌గా తీసుకోవాలి. ఎలక్షన్సు దగ్గరకు వస్తున్నాయి. ప్రజలకు సమాధానం చెప్పుకోవలసిన బాధ్యత మాకు వున్నది ఈ జి. ఒ. కాకపోతే

యింకొక జి.ఓ. అదీ కాకపోతే యింకొకటి అనే విధానమును వదిలి, ప్రభుత్వం ఇప్పటికైనా ఈ భూములను భూమిలేని పేద హరిజనులకు ప్రిఫరెన్సు యిచ్చి సాధ్యమైనంత త్వరగా పంచవలసిన అవసరమున్నదని—ఆరు నెలలు అంటున్నారు, మేము సంవత్సరము సమయం పెడుతున్నాం—అప్పటికి చేసినా సంతోషమేనని మనవిజేస్తున్నాను. తెలంగాణాలో పది శాతమునకు మించి ఏ గ్రామములో గాయిరాను భూమి రిజర్వు అయివుంటే అసైన్ చేస్తామంటున్నారు. కాని. సైనా నూటికి యాభై గ్రామాలలో పది శాతము గాయెరానుభూమి రిజర్వుచేసినవి కాదు అలాంటప్పుడు అక్కడ అస్సెస్‌మెంటు జరిగే ఆశ లేదు. అవసరమైతే యీ రూల్‌ను సడలించి పది శాతము లేకపోయినప్పటికి సాగుచేసుకొనడానికి వీలయిన భూమిగనుక వుంటే దానిని అసైన్ చేయడానికి పూనుకొని రెండు ప్రాంతములలోను త్వరగా యీ అసైన్‌మెంటు కార్యక్రమమును పూర్తిచేస్తారని నేను ఆశిస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ అనంతరెడ్డి అధ్యక్షా, రెవిన్యూమంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండుపై నేను కొన్ని సూచనలివ్వదలచినాను. 1955-56 వ సంవత్సరములో మన రాష్ట్ర ఆదాయం 38 కోట్ల 43 లక్షల పైచిల్లర వుండేది 1961-62 వ సంవత్సరములో విద్యుచ్ఛక్తి మున్నగునవి కలుపుకొని వందకోట్లు అయింది. దీనితోపాటు 230 కోట్ల అప్పు వున్నది. ప్రతి సంవత్సరంకూడ యీ అప్పుమీద వడ్డిక్రింద 8 కోట్లపై చిల్లర చెల్లించవలసివస్తోంది. పూర్వం నైజాము నవాబు కాలంలో కొన్ని భూములకు ఏతాముగూడ, సేత్వారీలు మున్నగు శిస్తులు ఏర్పాటుచేశారు. బావులుక్రింద సాగుచేసే వారిపైకూడ శిస్తులు వేశారు. నాలుగురోజులకొకసారి బావినుంచి ఏతాముగూడ తోలి చేతికష్టము చేసుకొని భూములకు నీరు పెట్టుకుంటారు. ఎకరానికి ఇంతవరకుకూడ 15, 20 రూపాయల ధారాలు తీసుకుంటున్నారు. ఊటకాల్వలకు నద్దినాల మున్నగునవికూడ ఉన్నాయి. కొన్నిచోట్లలో ఎకరం ఒకటింటికి రూపాయలు 5 అని ఏర్పాటు చేయడం జరిగింది ఆవిధంగా వసూలు అవుతున్నాయి. బీదరైతులు కష్టపడి ఏతాముగూడ తోలుకొని పంటపండించుకొంటారు. ఇటువంటి వాటివిషయంలో రెవిన్యూమంత్రిగారు ఆలోచించి నిర్ణయించాలని కోరుతున్నాను. రెవిన్యూ డిపార్టుమెంటులో అనేక అవకతవకలున్నాయి పోరంబోకు, బంచరాయి భూములకు సరిగా పట్టాలివ్వడం జరగడంలేదు కాస్తు చేసినవ్పటికిన్నీ పటేల్ పట్వారీలు కాగితంమీద వ్రాయకుండావుంచి డబ్బులు కాజేసుకొని రశీదులు యివ్వకుండా వుండడం జరుగుతోంది. 5 సంవత్సరములు, 10 సంవత్సరములు కబ్జా వున్నట్లయితే అట్టివారికి పట్టాలివ్వాలని ప్రభుత్వం అంటోంది. కాని

భూమిమీద ఎన్నో సంవత్సరాలనుంచి సాగుచేస్తున్నా కాగితాలలో ఎక్కడా దాఖలులేదు. గ్రామంలో వుండేవారిని విచారించి ఎవరు ఎన్ని సంవత్సరాల నుంచి కాస్తు చేస్తున్నారో, ఏమిటో తెలుసుకోవాలి దీనికి రెవిన్యూమంత్రి గారు ఒక కమిటీ వేయాలని కోరుతున్నాను తలాకెమాన్లు జరుగుతున్నాయి గడువులు యిస్తున్నారు గిర్దావారు ఒకసారివచ్చి తనిఖీ చేసిపోతే మళ్ళా చేసుకొనేనాటికికాని ఎవరూ రారు. ఈవిధంగా అనేక అవకతవకలు జరుగు తున్నాయి. పటేల్ పట్వారీలు వారి యిష్టంవచ్చినట్లు చేస్తున్నారు. గత సంవత్సరం ముఖ్యమంత్రిగారికి కొన్ని దరఖాస్తులు వచ్చినాయి. మాకుకూడ వచ్చాయి పటేల్ పట్వారీలు కలిసిచేయడం జరుగుతోంది చేను సక్రమంగా పండినప్పటికీ తలాకెమాను తీసుకోవడం జరుగుతున్నది.

అబ్కారీ విషయం ఉన్నది. ఈతచెట్లకు, తాడిచెట్లకు కలిపి 15 లక్షల రూపాయలు యిందులో కేటాయించడం జరిగింది ఈ 15 లక్షలు రైతులకు యిస్తున్నారు. అసలు ప్రభుత్వ భూములలో చెట్లు ఉన్నాయా లేదా అనేది ఎవరూ చూడడంలేదు. ఆఫీసరు లెవ్వరూ చూడరు. పటేలు పట్వారీలు పోరంబోకు, బంచరాయి భూములలోవున్న చెట్లనుకూడ తమ బంధువులకో, అనుయాయులకో వ్రాసి డబ్బుతీసుకొని, కాజేస్తున్నారు దీనినెవ్వరూ చెక్ అప్ చేయడంలేదు. ఈ సంవత్సరం చెట్లుగీస్తే రెండు సంవత్సరాలకు తక్తాలు అవుతున్నాయి చెట్లు వుండవు, నంబరులు ఉండవు. కాని వారి యిష్టం వచ్చినట్లు వ్రాసుకోవడం జరుగుతున్నది. అసలు ఎన్ని చెట్లు గీస్తున్నారో, పోరంబోకు, బంచరాయి భూములలో ఎన్ని వున్నాయో, పట్టాభూములలో ఎన్నివున్నాయో చూడవలసియున్నది దీనిని గురించి లక్షలకొద్దీ డబ్బు అక్రమంగా ఖర్చయి పోతున్నది ఆఫీసరులు, పటేలు పట్వారీలు కాజేయడం జరుగుతోంది ఇక ముందైనా ఇట్లు జరుగకుండా ఏ సర్వే నంబరులో ఎన్నిచెట్లు గీసారో, అందులో ప్రభుత్వ భూమిలోనివి ఎన్నో రికార్డు తెప్పించుకొని చూడాలని నేను రెవిన్యూ మంత్రిగారిని కోరుతున్నాను

నా నియోజకవర్గములో సేరీ ఈనాము భూములున్నవి ఈనాములను రద్దు చేసినప్పుడు అవన్నీకూడ రద్దయినాయి. ఒక దేశ్ ముఖ్ కు 80 ఎకరాలు భూమివున్నది. ఈనాములు రద్దయినప్పటినుంచీ యిప్పటివరకూ కూడ (శిస్తు) మాల్ గుజారీ వసూలు చేస్తున్నారు పి. డబ్ల్యు. డి. వారిది ఒక చెరువు వున్నది. దానికి పదివేల రూపాయలు ఖర్చుచేశారు. దానిని గురించి నేనుకూడ ఒక ప్రశ్న పంపించాను. మంత్రిగారు ఒక సమాధానం యిచ్చారు. కలెక్టరుగారు డబ్బు ఎక్కువగావుండి అన్యాయంగా ఆ చెరువు వేశారని అన్నారు. అది యీనాం

దారుది కనుక రెండు సంవత్సరాలనుంచి ప్రతి సంవత్సరంకూడ 1500 రూపాయల శిస్తు మాఫీచేస్తున్నారు చెరువు ఆయన స్వంతం అంటారు మరి ప్రభుత్వం ఎందుకు వేసింది అంటే పైసలు ఎక్కువగా వుండి వేసింది అంటారు. మంత్రిగారికి ఒక దరఖాస్తు పెట్టడం జరిగింది కలెక్టరుగారు అది ఈనాందారుదేనని వ్రాశాడని తెలుస్తున్నది అది ఎంతవరకు నిజమో తెలియదు.

*ఉపముఖ్యమంత్రి (శ్రీ కె వి. రంగారెడ్డి) : అది ఏ గ్రామములో ఉన్నదో చెప్పకోర్తాను.

శ్రీ అనంతరెడ్డి . మిట్టపల్లి గ్రామంలో ఉన్నవి. సబ్సిడీబావుల నిమిత్తం 750 రూపాయలు యివ్వాలని వున్నది సొంతంగా డబ్బు ఖర్చుపెట్టజాలనటువంటి వారి కివ్వాలని వున్నది ప్రభుత్వం యిక్కడ అదే చెబుతుంది. కాని అక్కడ అటువంటి వారికి దొరకడం లేదు. గ్రామములో పెద్దనాయకులుగా నున్న వారికే దొరుకుతున్నది. మా జిల్లాలో మొత్తంలో నాలుగవవంతు బావులు త్రవ్వకపోయినా పెద్దవారికే లభించింది అందువల్ల, రెవిన్యూ మంత్రిగారు రికార్డు తెప్పించాలని కోరుతున్నాను. ఇక consolidation గురించి ఉంది. నా నియోజకవర్గంలో చాలాచోట్ల consolidation జరుగుతోంది అక్కడ ఎవరికి లంచం ఇస్తే వారికి పని అవుతోంది. ఏ రెండు మూడెకరాలున్న వాడికేబాధ ఏ ఒకటి రెండెకరాలోవుంటే దానిని తీసుకువెళ్ళి ఏ పెద్దవానికో కలపాలని ఉంది, ఏ నాయకుడో, ఎవరో తెలియదు— 30 ఎకరాల నుంచి తీసి రెండు ఎకరాలలోనికి కలిపారు. ఇటువంటివి జరుగుతున్నాయి. విద్యుచ్ఛక్తి విషయం చూస్తే, తెలంగాణాలోని మునిసిపల్ ఏరియాలలలో ఎక్కువచార్జి చేస్తూ గ్రామాలలో తక్కువ వేస్తున్నారు. మంత్రిగారికి అనేకసార్లు చెప్పాము. వచ్చేసంవత్సరమైనా వాటి నన్నింటిని సరిచేస్తారని ఆశిస్తున్నాను.

*శ్రీ ఎన్. శ్రీనివాసరావు(తాడేపల్లిగూడెం-రిజర్వుడ్) అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారి పద్దును బలపరుస్తూ కొన్ని విషయాలు తమదృష్టికి తెస్తున్నాను. అసైన్మెంట్సు గురించి రాజేశ్వరరావుగారు చెప్పిన విషయాలతో నేను ఏకీభవిస్తున్నాను. అసైన్మెంటు విధానంలో ఇటీవల ప్రభుత్వం తెచ్చిన మార్పులను చూస్తే, కాంగ్రెసు హరిజన శాసనసభ్యులకే కాదు, గత ఇరవై ముప్పైవ సంవత్సరాలుగా భూములను సేద్యం చేసుకుంటూ పెనాల్టీలు కట్టుకుంటూ తమ సర్వస్వం ఆ భూములపై ధారపోసినవారందరికి భయాందోళనలు కలుగుతున్నవనే విషయాన్ని తమద్వారా ప్రభుత్వంవారికి మనవిచేస్తున్నాను. మరు మంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు పదేపదే బంజరు భూముల సమస్యను

త్వరలోనే పరిష్కారం చేస్తామని చెబుతున్నాను. వారి స్టేటుమెంట్లు చదువుతూంటే బ్రహ్మానందంగానే ఉంటుంది. అట్లా జరుగుతుందనే మేమూ ఆశిస్తాము. ఇవ్వడంలో ఎవరికి ఇవ్వాలనే విషయము వచ్చినప్పుడు మద్రాసు ప్రభుత్వంలో ఉండగా హరిజనులకు, రాజకీయ బాధితులకు ఒక ప్రయారటీ ప్రకారం ఇవ్వాలని అనుకున్నారు. అదంతా తీసిపారేసి సంగీతం పాడేవానికి రెండు సెంట్లు అంటే — ఒకప్రక్క దున్నేవానికి భూమి అంటున్నారు, మరొకప్రక్క భూమి అంతా కొద్దిమంది చేతులలో concentrate అయ్యేట్లా ఉంది. చిన్న హోల్డింగ్సుపెట్టి ఉత్పత్తి పెంచుతామని ప్రయత్నాలు చేస్తున్నాము. ఇవన్నీ ప్లానింగ్ కమిషన్‌వారు చెబుతున్న ఉద్దేశాల ప్రకారమే జరుగుతున్నాయా అనికూడా అనిపిస్తుంది. నలభై సంవత్సరాలుగా భూమిని సాగుచేసి అనుభవిస్తూంటే, మధ్యలో ఒక సంవత్సరము కరణంగారు కట్నం ముట్టకపోతేనో మరొక కారణంవల్లనో పేరు వ్రాయకపోతే, అందుతో సంబంధం లేదని చెప్పి continuity ని పోగొడితే ఉన్న right కూడా పోయే ప్రమాదం ఏర్పడుతుంది. భూములు పంచుతున్నందుకు హర్షిస్తున్నాము. కాని అది న్యాయమైనవానికి ఇవ్వాలి. గుంటూరుజిల్లాలో 22 వేల ఎకరాలభూమి 50 ఎకరాలకు మించిన పెద్దరైతుల చేతులలో ఉన్నది ఈ విషయం నేను పదేపదే చెబుతూ వచ్చాను. 50 ఎకరాలుపైగా ఉన్నవారి ఆక్రమణలో 22వేల ఎకరాలభూమి ఉన్నప్పుడు, వారిని బేదఖలుచేసి రాజకీయబాధితులకు ఇచ్చి ఉన్నట్లయితే ఆ సమస్యే పరిష్కారమయ్యేది. గుంటూరు జిల్లాలో రాజకీయ బాధితులకు కావలసింది 11 వేల ఎకరాలు మాత్రమే. ఆ భూములనుంచి ధనవంతులను బేదఖలు చేయకుండా, ఎక్కడైనా ఎరుకలి, మంగలి, చాకలి, సాగు చేసుకుంటూంటే వాళ్ళను తీసి వేసి హరిజనుడు అనడం, గిరిజనుడు అనడం మళ్ళీ రాజకీయబాధితుడనడం-ఈ రకంగా చాలా చిక్కులుపాలవుతున్నారు. ఈనాడున్నభూమి మళ్ళీ సంవత్సరం ఉంటుందో లేదో గ్యారంటీ లేదు. రెండవ విషయం-కొల్లేరులో 44 వేల ఎకరాలు భూమి ఉంది. శాసనసభ్యులు అనేక మంది చెబుతూనే ఉన్నారు-ఈ 44 వేల ఎకరాలు భూమిని గురించి అనేకసార్లు. దీనినిగురించి గట్లు తెగగొట్టుకోవడం, తన్నుడు, కొట్టుడు 'లొల్లి'గా ఎంతైనా జరుగుతోంది. అక్కడ భూమిని సంఘాలకు ఇవ్వడంకాని అల్లా చేయడానికి ప్రభుత్వానికి ఇష్టం లేకపోతే ఆక్షన్‌పెట్టి ఎవరు ఎక్కువ ఇస్తే వారికి ఇవ్వడం కాని చేయవచ్చును. సక్రమంగా విత్తనాలను వేసుకునే ముందుగానే ఈ భూమి ఈ సంఘానిది అని definite orders లేనప్పుడు, ఒకప్రక్క ఊడ్పులు జరుగుతున్నాయి, మరొకప్రక్క రెండవపార్టీలు, మూడవ పార్టీలు భూములకోసం ఎక్కువకోసం ప్రయత్నం చేస్తున్నారు. ఈ సందర్భంలో నేను ఒక సూచన

చేస్తున్నాను. కృష్ణా గోదావరిజిల్లాలలో కొల్లేరుతో సంబంధంగల శాసనసభ్యులున్నారు. పెద్దలున్నారు. ముఖ్యమంత్రిగారు ఉపముఖ్యమంత్రిగారు వారినందరిని పిలిపించి ఇంజనీరింగ్ సైడ్ నుంచి కో-ఆపరేషన్ సైడునుంచికూడా ఉద్యోగులను పిలిపించి ఒక చిన్న కాన్ఫరెన్సును ఏర్పాటుచేసినట్లయితే నాలుగు వేల సహకారసంఘాలను ఏర్పరచి వాటికి ఇంజన్లు, పెట్టుబడి సమకూర్చి in kind చెల్లిస్తూంటే ఎంతో ఉత్పత్తి పెరిగే అవకాశం ఉందని చెప్పాను. బుడమేరు డైవర్షన్ స్కీము విషయం వచ్చినప్పుడు ఉభయ ప్రాంతాలకు చెందిన వారిని చేర్చి ఏ విధంగా conference జరిపారో,అదేవిధంగా ఈ సందర్భంలోకూడా ముఖ్యమంత్రిగారు కాని, ఉపముఖ్యమంత్రిగారు కాని నోట్ చేసుకుని ఒక కాన్ఫరెన్సు ఏర్పాటుచేసి ఒక్క రెండు గంటల సమయం attention ఇస్తే ఈ 44 వేల ఎకరాలు వెంటనే సాగులోనికి వస్తాయి అనేక చిక్కులు పోవడానికికూడా వీలుంటుంది మెట్టప్రాంతమైన మా చింతలపూడి తాలూకా విషయం తీసుకుంటే అనేక ఇరిగేషన్ స్కీములు అక్కడ ఉన్నప్పటికి ఏ అయిదారు ప్రణాళికలో అయితేనే కాని అక్కడికి ఒక్క నీటి చుక్కకూడా వచ్చే పరిస్థితి కనపడడం లేదు అక్కడకు మంత్రుల పర్యటన కూడా చాలా తక్కువగానే ఉంటూంటుంది. ఇటీవల ముఖ్యమంత్రిగారు ఇరిగేషన్‌మంత్రిగారు వచ్చి చూచారు. నూతులకు సబ్సిడీ ఇస్తున్నారంటే 7.5% enhancement కావాలి. పిడుగుకూ బియ్యానికి ఒకటే మంత్రమా ? Sea coast అయిన రాజోలు తాలూకాలో 300 రూపాయలకే వరలనుయ్యి వస్తుంది. మెట్టప్రాంతాలలో రు. 750 లకు ఏమీ రావడానికి వీలులేదు. జనరల్ గా రైతులందరికి సబ్సిడీ ఇస్తున్నామనే దృష్టితో కాకుండా ఏ ఏ ప్రాంతాలలో ఎంత డబ్బు ఖర్చుచేస్తే నీరు పడడానికి వీలుంటుందో అనే విషయం దృష్టిలో పెట్టుకుని ఏమైనా చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను. రివెన్యూ డిపార్టుమెంటులో బహుకొద్దిమంది మాత్రమే హరిజను లున్నారు. వెట్టి మొదలైన వారిలో హెచ్చు మంది హరిజను లున్నా యు. డి. సి. మొదలైన గ్రేడులలో చాలా తక్కువ మందే ఉన్నారు. తీరా ప్రమోషనుకు అంతా సిద్ధమయేసరికి ఏ ఆకాశ రామన్న ఉత్తరమో వస్తే ఇక ఇన్‌క్వయిరీ ప్రారంభమై సంవత్సరాల తరబడి పూర్తికాదు. ఫైనల్‌గా dispose of చేయరు ఇన్ఫర్మేషన్ ఇవ్వరు. ఏమి చెబుతావని అడుగరు. హరిజనులకు రిజర్వు చేసినవాటికి హరిజనులు లేరు కాబట్టి హరిజనేతరులతో పూర్తిచేస్తున్నామంటారు Next chance వచ్చినపుడు చూస్తామంటున్నారు. ఇది నిజంగా హృదయవిదారకమైన విషయం. ఈనాడు హరిజనులైనవారిని అన్ని రంగాలలోను పైకితేవాలని అన్ని పార్టీలవారు కోరుతూనే ఉన్నారు. ఈ సందర్భంలో— నూటికి కోటికి ఒకడు హరిజను

డైతే అతని పర్సనాలిటీ బాగా లేదు, పర్సనల్ ఫైలు బాగాలేదు అంటారు. పర్సనాలిటీ ఎక్కడనుంచి వస్తుంది, అధ్యక్షా అన్నం లేనివాడు గంజిలేని పూట గుంజినా పైకి లేవడు. శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి అంత ఎత్తు నేను ఉండాలంటే ఎట్లా? నేనుహరిజనుణ్ని, తిండిలేనివాణ్ని. ఈ under nourishment లో అంత ఎత్తు ఉండాలంటే కష్టం. శ్రీ రామకృష్ణరాజుగారి అంత రంగు కనపడాలంటే కష్టం అలాంటి రంగు కావాలని, అంత ఎత్తు కన్పించే సమాజం కావాలని మీ రందరూ ప్రయత్నం చేస్తున్నారు. ధన్యవాదాలు. అన్ని పార్టీల వారికి ఆర్థిక మంత్రిగారికి సమస్తమైన మంత్రివర్గానికి ప్రార్థనచేస్తున్నాను. రొట్టె దగ్గర కిస కిసలాడుతున్నాము పేదవానికే సంతానం హెచ్చు అని అంటున్నారు. పెరుగుతున్న సంతానాన్ని దృష్టిలో పెట్టుకున్నపుడు, భూములు, స్కాలర్ షిప్పులు ఇచ్చేటప్పుడు అన్ని జాతులకు ఇవ్వవచ్చునంటున్నారు మంచిదే. ఇండ్లు కట్టేటప్పుడు మిగతావారితో కలిపి కట్టవచ్చు నంటున్నారు మంచిదే ఒక రెడ్డిగారి ఇంటి ప్రక్కనో చౌదరిగారి ఇంటి ప్రక్కనో హరిజనునికి కూడా ఇల్లు కడితే వాని యింట్లో వండకపోయినా ప్రక్క ఇంటినుంచి అయినా వారి మసాలా గమగమ, బొబ్బట్ల వాసననైనా ఆఘ్రాణించి సంతోషిస్తాడు. మా ఇండ్లలో వీణా వాద్యం లేకపోయినా వారింట్లో వీణ వాయిస్తే ఆ ఆలాపన విని మేమూ ఆలాపిస్తాము. కాదనడంలేదు. ఉపముఖ్యమంత్రి గారి హృదయంలో గాంధీగారు, నెహ్రూగారు, వినోభాభావేగారు ఈ రాత్రి ప్రవేశిస్తారనీ విశ్వసిస్తున్నాను. ప్రవేశించి, ఆయన హృదయాన్ని మార్చి. నాయనా, రెడ్లు అంటే కాదయ్యా, కమ్మవారంటే కాదయ్యా; జన్మతహా సిరిసంపదలతో పుట్టినవారు వారు, హరిజనుడైన ఒక్కడు రావాలంటే ఎనిమిది సంవత్సరాలు కష్టపడి, బి. ఏ. బి. ఎల్ డబుల్ గ్రాడ్యుయేట్ అయి కవియై బాధకుడైతేనే కాని అందరి సానుభూతితో ఈ అతుకులబొంత చీఫ్ మినిస్టర్ గిరి రాదాయె. ఒక్క హరిజనుడు పైకి వచ్చాడంటే దుఃఖించే వారు కొంతమంది, సంతోషించేవారు కొంతమంది, encourage చేసేవారు కొంతమంది. ఏమైనా కాలచక్రం తిరుగుతోంది. ఈ కాలచక్రంలో నూటికి 80 మందిగా హరిజనులను, వెనుకబడినవారిని, పేదవారిని మైనార్టీలు ఎంతో కాలం rule చేయలేరని గాంధీగారు అన్నారని నాకు అంతగా ఇంగ్లీషు రాదు కాబట్టి ఇంగ్లీషు వచ్చినవారు నాకు చెబుతుంటే నేను నిజం అని నమ్ముతున్నాను. బహుజనుల, అఖిల భారత షెడ్యూల్డు, వెనుకబడిన, తదితర క్రైస్తవ మహాసభలు జరుగుతున్నాయి. A man has thinking capacity. మాకూ brain ఉంది, as Carl Marx puts it, కమ్యూనిస్టులు చెప్పి నట్లు, materialists ఇతరులూ చెప్పినట్లు.

ఇవ్వాళ నాకు అపకారం జరిగితే "అయ్యో నాకు అపకారం జరిగింది" అని చెబితే యేమంత్రిగారికి కోపం వస్తుందోనని చెప్పలేకపోవచ్చు. అపకారం జరుగుతున్నదని thinking చేసే thinking capacity ని Control చేయడానికి యింతవరకు యే evolution, ఏ పార్టీ పుట్టలేదు. అందుచేత దీనుల విషయాలు చెప్పినప్పుడు మంత్రిగారు వినాలి గంటకొట్టకుండా తమరుకూడా ఆలోచించాలి. ప్రెస్సువారు కూడా వినాలి జనరలు బడ్జెటులో నంబూరి శ్రీనివాసరావు complaint చేసినందుకు మొత్తం శ్రీనివాసరావునే ఎగగొట్టేశారు. నేను ఇంటికి వెళ్ళితే భోజనం దొరకదు. "అసెంబ్లీలో మాట్లాడలేదేం, పెద్దకవినని చెప్పుకొంటూ" అని నాభార్య అడిగే ప్రమాదం ఉంది ప్రస్తుతం వారికి విజ్ఞప్తి చేసేది యేమంటే 24 గంటలూ కృషిచేసే మామొర కూడా వినాలి ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా మొత్తం భారతదేశంలో కొన్ని జాతులకు "కులవృత్తి మానకురా గువ్వలచెన్నా" అన్నట్లు ప్రత్యేకవృత్తులున్నాయి. రాజేశ్వరరావులాంటివారు ఎవరో ఒకరిద్దరు లాయర్లు అవడం తప్ప 70% అరుంధతీయులు చర్మకారక వృత్తి చేస్తున్నారు. మాలనేత పోయింది. సాలెనేత వచ్చింది. మాలనేతను డామినేట్ చేసినది. ఎక్కువమంది వ్యవసాయంమీద బ్రతకవలసిన పరిస్థితి ఉన్నప్పుడు త్వరగా రెండెకరాలో ఎకరమో దున్నే ప్రతివానికి యివ్వాలి. కేవలం భూమిమాత్రమే యిచ్చినందువల్ల లాభంలేదు. వారికి ఆర్థికసహాయం చేయాలి ఈనాడు F. L. C. లకు డబ్బు యివ్వడానికి చాలినంత ధనం సెంట్రల్ బ్యాంకులదగ్గర లేదు. అందుచేత కేంద్ర ప్రభుత్వంనుంచి flood relief ధనం ఎక్కువ తీసుకురావాలి. ఆ విధంగా తెచ్చి వ్యవసాయదారులకు సహాయంచేస్తే విదేశాలనుంచి ధాన్యం తెచ్చుకునే అవసరంలేకుండా కావలసిన ధాన్యం, in kind, ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు రైతులు. ఆ విధముగా వ్యవసాయవృత్తిపైన ఆధారపడిన హరిజనులకు ఆర్థికసహాయం, మైనరు ఇరిగేషను సహాయం చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను

*శ్రీ యస్. కె. వి. కృష్ణావతారం (తాడేపల్లిగూడెం - జనరల్) : అధ్యక్షా రెవిన్యూ మినిస్టరుగారు ప్రవేశపెట్టిన డిమాండ్లను బలపరుస్తున్నాను. ఈ సందర్భంలో ప్రభుత్వదృష్టికి కొన్ని విషయాలు తీసుకురాదలచుకున్నాను. గ్రామోద్యోగుల వారసత్వ హక్కులనుగురించి కొంత ప్రస్తావన యీ డిమాండుపైన చర్చలో వచ్చింది. ఈమధ్య సుప్రీంకోర్టువారిచ్చిన తీర్పుదృష్ట్యా వీరి సమస్యను ఏవిధముగా పరిష్కరించాలని చాలా ప్రాబ్లెమ్‌గా ఉంది. ఆ సమస్యను మనం తీర్చవలె.

(*Srimati T. Lakshmi Kanthamma in the Chair*)

తెలంగాణానుంచి ఒక సభ్యులు, మిత్రులు శ్రీ రాజేశ్వరరావుగారు కూడా హెరిడిటరీ విలేజి ఆఫీసర్సు పద్ధతిని రద్దుపరచాలని చెప్పారు కాని నేను దానితోటి అంగీకరించడంలేదు. విలేజి ఆఫీసర్సుయొక్క వారసత్వం హక్కును ఉంచవలె. లేనియడల చాల ప్రమాదమైన పరిస్థితులు వస్తాయి. వారు నామ మాత్రమైన వేతనంతో పనిచేస్తున్నారు ఇప్పుడు మళ్ళా సిబ్బందిని పెట్టవలసివస్తే యీ స్టేటుకు చాలా ఎక్కువ మొత్తం వ్యయం అవుతుంది. గ్రామోద్యోగు లున్నారంటే కేవలం శిస్తు వసూలుచేసే నిమిత్తమే వారు లేరనేవిషయాన్ని తెలుసుకోవాలి. కేవలం శిస్తు వసూలునిమిత్తమే అయితే పంచాయతీలకుగాని వేరేసంస్థలకు గాని మనం యీ బాధ్యతను అప్పగించవచ్చును కాని గ్రామో ద్యోగి అన్నప్పుడు అతడు చేయవలసిన విధులు యింకా చాలాఉన్నాయి. He is the historian and record-keeper of the village. గ్రామకరణం ఉన్నాడంటే ఉద్యోగంలో అకస్మాత్తుగా ప్రవేశించి గ్రామలెక్కలను చూడడం లేదు. కాని తమ తండ్రిదగ్గర చిన్నప్పటినుంచి ఒక నీడగా ఉండి తండ్రిదగ్గర చాలావిషయాలు నేర్చుకుని తండ్రి రిటైరు అయినతరువాత వారి బాధ్యతలను స్వీకరించి పనిచేస్తారు గ్రామోద్యోగులకు అక్కడ వుండే పుట్ట, చెట్టు, గుట్ట ఎక్కడెక్కడ ఉన్నాయో, గ్రామచరిత్ర అంతా తెలుసును. ఆ విధముగా ఆ చరిత్ర ఉండవలె కేవలం విలేజి మునసబు ఉన్నాడంటే ఆ గ్రామంలో మొట్టమొదటినుంచి ఒక హోదా ఉంది గ్రామప్రజలలో గౌరవం, భయం ఉన్నాయి. వారికి మెజిస్ట్రీరియల్, పోలీసుపవర్సు కూడా ఉన్నాయి ఆ కారణం చేత గ్రామంగురించి ప్రతి విషయంకూడా ఏ కుటుంబం ఎలాంటిది అనేవిషయం తెలుసుకునిఉంటాడు. కాబట్టి యీ పరిస్థితులలో గ్రామోద్యోగుల rights ను పూర్వంనుంచి ఉన్న hereditary rights ను కాపాడుకునే నిమిత్తం వేరే ప్రయత్నాలు చేయవలె దానికి అవసరమైన మార్పులు constitution లో చేయవలసిన అవసరం ఎంతయినా ఉంది దానిగురించి తప్పకుండా శ్రద్ధ తీసుకో వలసినదిగా విజ్ఞప్తి చేస్తున్నాను. Assignment of banjar lands భూసంస్క రణలలో చాల ముఖ్యమైన సంస్కరణ అయిఉన్నది. అది చాల జాగ్రత్తగా చేయ వలసిన అవసరం ఎంతయినా ఉంది గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారు చెప్పారు. ఆరునెలలో మొత్తం సమస్య తీరేటట్లు చేస్తారని, స్పెషల్ స్టాపును వేసుకోవలసినదని కలెక్టర్లకుఆదేశాలు యిచ్చామనిచెప్పారు మిత్రులు రాజేశ్వర రావుగారు చెప్పినట్లు యీ సమస్యను ఏడాది పరిమితిలోగా పరిష్కారం చేసినా ధన్యులమే. చాలకాలంనుంచి చాలమంది బంజరుభూములలో ఉన్నవారు ప్రస్తుతం రూల్సుప్రకారం పెనాల్టీలు కట్టుకోలేక చాల బాధపడుతున్నారు. కాబట్టి

యిందులో కూడా కొన్ని లోపాలు అక్కడక్కడ జరుగుతున్నాయి కొన్ని జీ. ఓ. ల గురించి నాకు తెలుసును జీ. ఓ. ప్రకారం కరణంగారికి నోటీసుయిచ్చి గ్రామంలో ఖాళీగా ఉన్న భూమి నంబర్లు గురించి అప్లికేషను పెట్టుకుంటే వారంరోజులలో రిప్లయి యివ్వవలసిఉంది తహశీల్దారుకి అప్లికేషన్ పెట్టుకుంటే నెలరోజుల లోగా సాగుచేసుకోవచ్చునో, కూడదో జవాబుచెప్పాలి. కాని యివన్నీ ఎంతమాత్రం జరగడంలేదు. తాలూకా ఆఫీసులోకి వెళ్లితే రికార్డ్సు చూపిస్తారనేది శుద్ధ కల్ల. అది జరిగేపని కాదు. తాలూకా ఆఫీసుకు వెళ్లి ఏ భూమి ఖాళీగా ఉందో అన్న భోగట్టా అడిగితే జి. ఓ. ప్రకారం చెప్పవలసి ఉన్నా చెప్పరు. ఏ గ్రామంలో ఉన్న బంజర్లను ఆ గ్రామ వాస్తవ్యులకు preference యిచ్చి యివ్వవలె. కాని జరుగుతున్నది ఏమిటి? రూలు ప్రకారంగా గ్రామంలో applicant లేకపోతే పైవారికి యివ్వవచ్చునని ఉంది. కాని దానికి ఉద్యోగి చేసేది యేమంటే గ్రామంలో ఇంకో applicant లేడని ఉన్న అప్లికేషన్ను తీసివేసి, పై గ్రామం వారికే కాక పై తాలూకా వారికి కూడ assignment చేయడం కూడా జరుగుతోంది.

శాసన సభ్యులతో కూడిన ఒక కమిటీని వేయమని లోగడ చెప్పినాను. ఆ సూచన నిరాకరించబడింది. ఇక ముందయినా assignment of banjar lands విషయములో జాగ్రత్తగా చేయవలసినది, ఎక్కడయినా తేడాలువచ్చి నట్లయితే severe punishment ఇస్తామని ఆదేశాలు ఇచ్చినట్లయితే చాల బాగుంటుందని నేను చెపుతున్నాను. బ్రిటిష్‌వారి హయాములో depressed class grants అని చెప్పి హరిజనులకు ఇచ్చేరు ఆ grants యొక్క conditions ను బట్టి ఒక హరిజనుడు ఇంకొక హరిజనునికి బదిలీచేయాలి కాని caste Hindus కి ఇచ్చినట్లయితే అవి resume చేయబడతాయని చెప్పబడింది. ఈ విషయము గురించి ఒక్క హరిజన సభ్యుడు చెప్పకపోవడం చాల ఆశ్చర్యకరముగా వుంది. కేవలం పశ్చిమగోదావరి జిల్లాలో చూస్తే కొన్నివందల ఎకరాలు ఈ head క్రింద హరిజనులనుంచి transfer అయిపోబడి Caste Hindus చేతుల్లో వున్నవి. క్రయం నిరోధించబడింది. 99 సంవత్సరాలకు lease అని చెప్పి ఇది క్రయంక్రింద transfer క్రింద, alienation క్రింద రాదని చెప్పి దానిమీద ఒక సమస్య లేవదీశారు. తదుపరి Board standing order లో మార్పు వచ్చింది. permanent lease, long lease కూడ alienation క్రిందకు వస్తాయని మార్పు చేశారు. ఇలాంటి cases ఆంధ్ర ప్రాంతములో ఎక్కువగా వున్నవి. వెంటనే ప్రభుత్వము శ్రద్ధతీసుకొని resume చేయండి. ఆస్థులులేని నిరుపేద హరిజనులకు వీటిని ఇప్పించండి. డెల్టా సిస్టమ్ రాక

పూర్వము చెరువుల ఉపయోగం చాల హెచ్చుగా వుండేది ఈ డెల్టా సిస్టమ్ వచ్చిన తరువాత ఈ చెరువులు పశ్చిమగోదావరి జిల్లాలో- నిరుపయోగము అయిపోయినవి. అలాంటి చెరువులలో పెద్దది కొవ్వలి చెఱువు. ప్రకాశం పంతులుగారి ప్రభుత్వము వున్నప్పటినుంచి వున్న ఈ సమస్యను మన రెవిన్యూ మంత్రిగారు చాల సాహసముగా పరిష్కరించి ఆ గ్రామములోని హరి జనులకు 100 ఎకరాలు ప్రస్తుతం lease కు ఇవ్వడం జరిగింది. ఈ సమస్య విష యంలో 10, 15 సంవత్సరాలనుంచి కృషి చేస్తున్నాను. రెవిన్యూ మినిష్టరు గారు ధైర్యముతో vested interests ను ఎదుర్కొని ఈ సమస్యను తీర్చి నందుకు వారికి ప్రత్యేకముగా అభినందనలు అర్పిస్తున్నాను. ఇక కొల్లేరు లాండ్సు. అది చాల పెద్దగాథ. ఎన్నిరోజులు చెప్పినప్పటికి ఈగాథ తీరదు రెవిన్యూ మంత్రిగారు మాజిల్లా పర్యటనకు వచ్చినపుడు ఇవి అన్నీ చెప్పాము. వారు పూర్తిగా అర్థము చేసుకొన్నారు. మిత్రుడు శ్రీనివాసరావుగారు చెప్పి నట్లుగా field labour societies అన్నింటిని joint farming societies క్రింద 4, 5 వందల ఎకరాలకు పరిమితముగా మార్చి ప్రభుత్వము వాటికి కొంత ఆర్థికముగా సహాయము చేసేదానికి సంస్కరణ తీసుకొనివచ్చినట్లయితే బాగుంటుంది. వారు ఇచ్చిన note లో రెండు joint farming societies ఒకటి పశ్చిమగోదావరి జిల్లాలోను, రెండవది కృష్ణాజిల్లాలోను పెట్టామని చెప్పారు. పశ్చిమ గోదావరిజిల్లాతో కలిపల్లిలో ఒక joint farming society వుంది. దీనికి పెద్ద విషాదగాథవుంది. అక్కడ 11 వందల ఎకరాలలో ఈ joint farming society ని పెట్టారు. అంతకుముందు 11 వందలమంది అందులో వుంటూవుండేవారు. బీదహరిజనులను దానిలో సభ్యులుగా వుంచాలనే ఒకఆర్డరు వుంది. Officials అంతా కూర్చొని high level conference లో ఒకఆర్డరు pass చేశారు ఆ సొసైటీలో members గా చేర్చుకొనే టప్పుడు చాల కాలము నుంచి సిపాయిజమీదార్లగాను. ఖుక్తదారులుగాను వున్నవారిని తప్పించకూడదని చెప్పారు. డిప్యూటీ కలెక్టరు, డిప్యూటీ రిజిష్ట్రారు ఇద్దరూ కూర్చొని రెవెన్యూ అకౌంట్సుమీద ఒక్కొక్కరిని గురించి తెలుసు కొని వారిని మెంబర్లుగా చేర్చుకోవాలనే ఉద్దేశము అయితే చివరకు అక్కడ కొంతమంది వ్యక్తుల ప్రాబల్యంవల్ల రెవెన్యూ అకౌంట్సు లేనివారినికూడ చేర్పించడం జరిగింది స్థానికముగావున్న శాసనసభ్యులు పట్టుపట్టడముచేత ఆ స్కీము అంతా గాలిలో వదలివేశారు. క్రొత్తగా Board of Directors ను nominate చేయించి ప్రభుత్వముమీద వత్తిడి తీసుకొనివచ్చి admission rejection అంతాకూడ ఆ Board of Directors కు ఇచ్చారు. ఆ ఆర్డరు ప్రకారం 825 మందినే చేర్చుకొన్నారు. చేర్చుకోవలసిన హరిజన మెంబర్లనంద

రిని బయటకు నెట్టివేయడం జరిగింది. 70 ఎకరాలకు సంబంధించి litigation High Court లో వుంది దీనినిగూర్చి కో-ఆపరేటివ్ మినిష్టరుగార్కి అనేకసార్లు చెప్పాము. ఎప్పటికప్పుడు ఈ సమస్యను తీరుస్తామని చెపుతున్నారు కాని వాయిదా ప్రణాళికలోనే వుంది తీర్చడమనేది జరగలేదు. దీన్నిగురించి రెవెన్యూ మినిష్టరుగార్కి, ప్రభుత్వానికి ఇంకొక chance ఇస్తున్నాను ముఖ్యమంత్రిగారు ఇటీవల హరిజనులకు అన్యాయం జరుగుతూ వున్నట్లయితే వారి దృష్టికితెస్తే న్యాయం చేస్తామని చెప్పారు. ఈ సమస్యయొక్క తీవ్రతను గుర్తించి ఈ సెషనులోపలే హరిజనులకు న్యాయం చేయాలని నా సలహా ఈ సమస్యను శాసనసభ్యుడిగా నేను take up చేశాను ఇన్నాళ్ళ నుంచి ఈ సమస్యను తీర్చలేక పోవడంచేత శాసనసభ్యుడిగా వుండడము అనవసరమని నాకు తోస్తోంది

*శ్రీ యమ్ వి. యస్. సుబ్బరాజు (కొత్తపేట)· అధ్యక్షా, రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన డిమాండును బలపరుస్తూ రెండు సూచనలు చేయ దలచుకొన్నాను. ప్రధానముగా భూమిశిస్తు వసూలుచేసే విధానము చాల లోపభూయిష్టముగా వుందని సోదర సభ్యులు తెలియచేశారు. ఎకరానికి ఎంత శిస్తు కట్టాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో ఈనాడు గ్రామాలలో రైతులు వున్నారు, రైతు కట్టవలసిన పన్ను, తీరువాయి సెస్సులు అవన్నీ lumpsum గా ఎకరానికి 20 రూపాయలకు మించకుండా fix చేసి demand తయారుచేసి వసూలుచేస్తే మంచిది ఈనాడు ఎకరాకు రు. 40 ల వరకు పన్నులు వసూలు చేయడం జరుగుతోంది. ఇది ప్రభుత్వానికి తెలుసునో లేదో తెలియదు. సంవత్సరం పొడుగునా ఈ పన్నులు వసూలుచేయడం మూలాన రైతులు అయోమయ స్థితిలో వుంటున్నారు. దీనికి స్థూలమైన స్వరూపమిచ్చి ఒక reform ను ప్రవేశపెట్టి maximum rent ను fix చేసి పన్నులు వసూలు చేయించ వలసినదిగా మంత్రిగారిని కోరుతున్నాను. ఒక ఎకరము వున్నవారికి రు. 100 ల కంటె ఎక్కువ ఆదాయము రాదు. 10 ఎకరాలు వున్న రైతుకు రు. 1000 లు వస్తుంది. ఒక్క ఎకరంవున్న రైతు 10 రూపాయలు పన్ను కడుతూంటే 10 ఎకరాలున్న రైతు రు. 100 లు పన్ను కడుతున్నాడు అట్లా కాకుండా రు. 10 లు లోపు పన్నుకట్టే రైతులు ఈ పన్ను విధాన మును తట్టుకోలేకుండా వున్నారు 1954 లో ప్రకాశం ప్రభుత్వం 10 రూపా యల లోపు భూమిశిస్తు మినహాయింపు చేసి, మిగతా భూమిమీద శిస్తువసూలు చేయాలనే విధముగా ఒక ప్రకటన చేయడం జరిగింది. తరువాత ఆ మంత్రి వర్గం పడిపోవడం జరిగింది. కాంగ్రెసు వారమైన మనమంతాకూడ రు. 10 ల

లోపు భూమిశిస్తు రద్దుచేస్తామనే నినాదముతో ఓటర్ల ముందుకు ఎలక్షన్ సమయములో వెళ్ళాము. 6 సంవత్సరాలయింది. 3 ప్రభుత్వాలు మారినప్పటికి ఆనాడు చేసిన ప్రకటనను అమలు జరుపలేదు. కాబట్టి ఆ ప్రకటనను అమలు పరచవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గోదావరి లంకభూములగురించి చిరకాలంగా, రెండుమూడు దశాబ్దాల నుండి, శాసనసభవచ్చినప్పటినుండి, తూర్పుపశ్చిమగోదావరి జిల్లాల శాసన సభ్యులు ప్రభుత్వం చెప్పుకొనటం జరుగుతున్నది. గోదావరికి వరదలు ప్రతి సంవత్సరం ఉధృతంగా రావటం, ఆ ప్రవాహానికి సాగులోవున్న భూములన్నీ నదీగర్భంలో కలిసిపోవటం, ఇసుక మేటవేసి సాగుకు లాభదాయకంగా లేకపోవటం జరుగుతున్నది అటువంటి భూములమీద పన్ను వసూలు చేయటం శోచనీయం. భూమివుండి, సాగుచేసి పంటపండకపోతే రెమిషన్ ఇచ్చే విధానం అమలులో వుండగా భూమి సాగులోలేకుండా భూమి స్వరూపమే కన్పించనప్పుడు పన్నులు వసూలుచేయటం అనేది విచారకరమైన విషయం. రైతు తన యావదాస్తి నదీగర్భంలో మునిగివున్నప్పుడు పన్ను ఎక్కడ్నుంచి తెచ్చి ఇస్తాడో తెలియకుండా వుంది. అందువల్ల లంకభూములు ఇసుక మేటవేసి సాగుకు వీలులేనిభూములకు పన్ను విధించకూడదనే విధానాన్ని ప్రవేశపెట్టాలని ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను. ఆ విషయంపై ప్రభుత్వానికి నివేదికలు అందచేశాము. కీ. శే. కళావెంకటరావుగారు రెవెన్యూ మంత్రిగా వున్నప్పుడు 100 కి 0-8-0 పన్ను కట్టండి మిగిలినది అక్కరలేదు అని చెప్పారు అని న్యాయం కాదని మనవి చేస్తున్నాను. లంకభూములలో అనేకమంది నివాసం ఏర్పాటు చేసుకొన్నారు. సంవత్సరానికి రెండుమూడు మాసాలు వరదలలో రహదారులు లేక, వుండటానికి స్థలములేక, జీవనోపాధి లేక ఏటిగట్లమీద తిండిలేక రోజులతరబడి నెలలతరబడి వుండి కృశించి పోతున్నారు. వారి పరిస్థితి గమనించవలసిన బాధ్యత ప్రభుత్వంపై వుంది. స్థానికంగా వున్న కార్యకర్తలే వరదకాలంలో లంకలలో వున్నవారిని సురక్షిత ప్రాంతాలకు చేర్చటం, వారికి పునరావాససౌకర్యాలు కల్పించటం చేస్తున్నారు. వరదలలో వారి నివాసాలు కొట్టుకుపోవటంవల్ల ప్రతిసంవత్సరం కొత్తగా నివాసాలను ఏర్పాటుచేసుకోవలసి వస్తున్నది. కనుక వారికి ప్రత్యేకమైన వసతులు కల్పించి సురక్షితప్రాంతాలలో ఇండ్లస్థలాలను-ఇవ్వటం, లోన్సు ఇవ్వటం, సబ్సిడీలు ఇచ్చి పునరావాస సౌకర్యాలు కల్పించాలని మనవి చేస్తున్నాను. వారిని ఒక సొసైటిగా ఏర్పాటుచేసి ప్రభుత్వానికి వున్న భూములను, లంకలను లీజుకి ఇచ్చి వారికి పని కల్పించాలని మనవిచేస్తున్నాను.

ఇక ఆంధ్రదేశంలోని నౌకరీ ఇనాందార్ల సమస్య చాల గందరగోళంగా వుంది కొన్ని శతాబ్దాలతరబడి గ్రామాలలో నివశిస్తూ వున్న కమ్మరి, ఎరుకలి, మంగలి, చాకలి, మాదిగ మొదలైన వృత్తులుచేస్తూ వున్నవారికి ఇనాములు ఇవ్వటం, వారు ఎన్నో శతాబ్దాలనుండి అనుభవిస్తూ గ్రామంలో చిన్నచిన్న నౌకరి చేసుకొనటం జరుగుతున్నది. వారిని ఎందుచేత రిజ్యూమ్ చేయకూడదని తహసీల్దార్లు ప్రతితాలూకాలో ఎక్కౌంట్సు తీసికొంటున్నారు. అందరికీ నోటీసులు అందాయి. కొన్ని శతాబ్దాలనుండి అనుభవిస్తూ కృషిచేసుకొంటున్న వాటిని మేము రిజ్యూమ్ చేస్తామని నోటీసు పంపించటం విచిత్రంగా వుంది. దానిని ప్రభుత్వం పరిశీలించి వారికి జిరాయితీ హక్కు ఇవ్వవలసిందిగా మనవి చేస్తూ ఇంతటితో సెలవు తీసికొంటున్నాను.

*శ్రీ చౌదరి సత్యనారాయణ (షేర్ మహమ్మద్‌పురం) అధ్యక్షా, ఈ రెవెన్యూ డిమాండుపై మాట్లాడుతూ కొన్ని విషయాలను మనవిచేయ దలచుకొన్నాను. రెవెన్యూ డిపార్టుమెంటు అంతటికి మూలమైనవారు గ్రామోద్యోగులు. వారి విషయములో ప్రభుత్వం ఉదారభావం ప్రకటిస్తోంది. లాండ్ రెవిన్యూ అంతా వీరిద్వారానే వసూలుఅవుతుంది. శ్రీకాకుళంజిల్లాలో జమాబంది time లో నెలా ఇరవై రోజులు తాలూకా హెడ్‌క్వార్టర్స్‌లో వుండి, ఇద్దరు, ముగ్గురు మనుష్యులనుపెట్టుకొని లెక్కలు తయారుచేస్తూ వుంటారు. వీరికిరోజుకు 1-4-0 బేటా ఇస్తారు గ్రామోద్యోగులు తాలూకా Office లో 20, 30 రూపాయలు చెల్లించవలసి వస్తుంది ఇవన్నీ ప్రత్యక్షంగా నాకుతెలుసు. నేను ఒక గ్రామాధికారి కుమారుణ్ణి కాబట్టి అవన్నీ నాకు తెలుసు. వారు లెక్కలన్నీ చేసేందుకు ఒక్క కాగితం కూడా గ్రామోద్యోగికి సప్లయి చేయరు. మరి వారు లంచంకొట్టి సంపాదించాలనే అర్థంతోనే ప్రభుత్వం అలా చేస్తున్నదా అనిపిస్తున్నది. సర్కార్జి లెక్కలు తయారు చేయవలసినదని చెప్పి కాగితాలు సప్లయిచేయరు. వారికి వచ్చేది 20 రూపాయలజీతం మరి వారి ఖర్చులన్నింటిని భరించటానికి లంచాలు తీసికోవాలనా ప్రభుత్వ అభిప్రాయం? ఒకవేళ వారు లెక్కలు తయారుచేయకపోతే మాత్రం జీతాలు stop చేస్తారు

ప్రభుత్వం భూసంస్కరణలు చేస్తుందని చెప్పారు. కాని సెటిల్‌మెంట్ ఆఫీస్ పూర్తిగా భూసంస్కరణలను చేసేసింది. భూమిలేనివారికే 10, 20 ఎకరాలకు పట్టా ఇచ్చేశారు. దానిగురించి ప్రభుత్వానికి పిటిషను ఇస్తే రెవెన్యూ డిపార్టుమెంట్‌చేత సెటిల్‌మెంట్‌వారిచేత సరిచేయించుకొండి అని సమాధానం వస్తుంది. ఒకరికివున్న భూములకు మరొకరికి పట్టాలు ఇచ్చి శిస్తు ఎలా వసూలు చేయాలో, ఎవరివద్ద వసూలు చేయాలో తెలియక గ్రామోద్యోగులు బాధ

Division ను అడగండి అంటారు ఆలాంటి పరిస్థితులు ఉన్నాయి చీపురుపల్లి తాలూకాలో షేక్ మహమ్మద్‌పురం పెద్ద చెరువు ఉన్నది కెంబూరు చెరువు ఉన్నది లక్ష్మణదాసుగారు ఆ లాస్కర్ల విషయమై, టెలిగ్రాం ఇస్తే, వాళ్ళకు జీతాలు వెంటనే payment అయినాయి. కాని, లాస్కర్లను మాత్రం తీసి వేశారు. మాకు ఇప్పటివరకు ఆ చెరువులలో నీరు ఉంది. Second crop కూడా పండేది. ఈ చెరువులు ఇదివరలో abolish అయిన జమీందారీ ప్రాంతాలలో ఉన్నటువంటివి. ఈ పెద్ద చెరువులక్రింద 7, 8 వందల ఎకరాలు ఆయకట్టు ఉన్నది కనుక వీటికి లాస్కర్లు ఎప్పుడూ ఉండేటట్లు ఏర్పాటు చేయవలెనని కోరుతున్నాను తరువాత, ఈ coastal areas లో మత్స్య పారిశ్రామికులకు త్రాగుటకు మంచినీళ్ళు ఏర్పాటు గురించి Central government ఏదో ఒక scheme పెట్టింది ఆ Rural water supply scheme లో ఆ Division కు headquarters గుంటూరులో పెట్టారు. శ్రీకాకుళం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు జిల్లాలకు కలసి అక్కడ headquarters పెట్టారు. వారు ఒక్కసారి మాత్రం వచ్చి చూచిపోయారు. నేను ఆ కోస్తా ప్రాంతాన్ని ఇంజనీరుకు చూపించాను. ఆ తరువాత మళ్ళీ ఏమీ జరగలేదు. ఇప్పటివరకు ఒక గ్రామానికి కూడా వాళ్ళు మంచినీటి బావిని త్రవ్వించిన పాపాన పోలేదు. కాబట్టి వాళ్ళ పరిస్థితిని బాగుపరచవలసిందని కోరుతూ, ఈ అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షులవారికి కృతజ్ఞతాభివందనములు తెలుపుతూ సెలవుతీసుకొంటున్నాను.

*శ్రీ ఎం సత్యనారాయణరాజు (చీపురుపల్లి - జనరల్) : అధ్యక్షా, చాలా వరకు మన సోదరుడు చెప్పినాడు. మొత్తం మీద, ఈ South Eastern Monsoon Zone లో మన ఆంధ్రప్రదేశ్ famine and draught తో చాలా దెబ్బతిన్నది. దానితో శ్రీకాకుళం జిల్లా, అందులో ముఖ్యంగా చీపురుపల్లి తాలూకా చాలా దెబ్బతిన్నది కాని రెవిన్యూమంత్రిగారు వారు ఇచ్చిన ఉపన్యాసంలో, అక్కడ కలెక్టరు ఆ విధంగా రిపోర్టు చేయలేదని గనుక ఏమీ చేయలేదని చెప్పినారు కాని, Planning మంత్రిగారు పి రంగారెడ్డిగారు అక్కడ రణస్థలంలో meeting పెట్టినప్పుడు, నేను వెళ్ళి అక్కడి పరిస్థితులు వారికి చూపించాను. చీపురుపల్లి తాలూకా రాయలసీమకంటె వెనుకబడి యున్నది. అక్కడి పరిస్థితులను కేవలం రిపోర్డువల్ల కాకుండా ప్రత్యక్షంగా వచ్చి చూడమని నా ఉపన్యాసములో కూడా చెప్పాను. చీపురుపల్లి మధ్యనుంచి రోడ్డువెంబడి వారిని తీసుకు వెళ్ళి చూపించాను. మొత్తంమీద, రణస్థలం, లావేరు, కర్ల, చీపురుపల్లి మొదలైనటువంటి 5, 6 ఫిర్కాలలో అసలు transplantation లేదు. మీదు

మిక్కిలి, గోగు, వేరుశనగ కూడా అందులో ఏమీలేదు. అదికూడా చూపించాను. తరువాత Agriculture Minister గారు కూడా చూశారు. ఆ విధంగా ప్రత్యేకంగా మంత్రులు వచ్చి ఆ పరిస్థితులను చూచిన తరువాత కూడా మళ్ళీ మాకు రిపోర్టు రాలేదు కాబట్టి మేము అక్కడ remission ఇవ్వలేదని చెప్పడం విచారకరము గోగునార తీసుకొని చెరువులలో ఊరేసుకోవడంవల్ల, ఆ చెరువులలో నీరు లేదు. అది కూడా వారికి చూపించాను. ఇదంతా ప్రత్యక్షంగా చూపించిన తరువాత కూడా ఆ తాలూకాను నిర్లక్ష్యం చేశారంటే, అది ఆ తాలూకాయొక్క దురదృష్ట మనుకొవలసి యుంటుంది ఇప్పటికైనా అక్కడి పరిస్థితులను ప్రత్యక్షంగా చూచినటువంటి Planning Minister గారిని, Agriculture Minister గారిని అడిగి ఆ తాలూకాలో remission ఇవ్వమని రెవిన్యూమంత్రిగారిని వినయపూర్వకంగా కోరుతున్నాను

శ్రీ కె. వి. రంగారెడ్డి : కలెక్టరుకు మేము అధికారం ఇచ్చాము. అక్కడ పంటలు పండలేదని మీ అభిప్రాయం అయినట్లయితే, అక్కడ remission ఇవ్వవలసింది, లేక శిస్తులు suspend చేయవలసిందని మేము కలెక్టరుకు ఉత్తరువులు ఇచ్చాము ఆ విధముగా వారు చేసి రిపోర్టు పంపవచ్చును ఆ రిపోర్టు వచ్చిన తరువాత మేము తుది ఆర్డరు ఇస్తామని చెప్పినాముగనుక remission ఇవ్వలేదని చెప్పడం సరియైనది కాదు

శ్రీ ఎం. సత్యనారాయణరాజు కలెక్టరుగారు రిపోర్టు ఆ విధముగా యివ్వవచ్చును. కాని యదార్థముగా మేము యిద్దరుమంత్రులకు చూపించినతరువాత, మేము చేయమని చెప్పినతరువాత అందులో తప్పులేదని అనుకొంటాను. వారిని అడగవచ్చును. వారికి చూపించి యథార్థపరిస్థితి చెప్పటానికి సిద్ధముగా ఉన్నాము. ఆ విషయంలో మరొకసారి మంత్రిగారు ఆలోచించి, లేక తిరిగి రిపోర్టు తెప్పించి అక్కడ రెమిషన్ యిస్తూ లోన్సు కూడ ఒక సంవత్సరం వాయిదా వేయమని ప్రార్థిస్తున్నాను. Drought conditions లో మంచినీటినూతులు త్రవ్వించుటకు subsidy యిస్తామన్నారు. సంతోషం. వారు త్రవ్వించే drinking wells కొన్ని, subsidy wells కొన్ని యిస్తామన్నారు. 12 అడుగుల డయామీటర్ నూతికి డిపార్టుమెంటువారి అంచనా రు 3000 లకు పైగా ఉంటుంది. కాని సబ్సిడీ యిచ్చేనూతికి 50% కంట్రిబ్యూషన్ అనే బేసిస్‌మీద రు. 750 లు చూపిస్తున్నారు. మొత్తం రు. 1500 లు అవుతుందని అంచనా. కాని subsidy well 18 అడుగుల డయామీటర్ ఉండాలి, అనగా 22 అడుగుల డయామీటర్ తవ్వుతూ 18 అడుగులకు తయారుగా ఉండాలన్నారు. మంచినీటినూతులకు 12 అడుగుల డయామీటర్ వాటికి డిపార్టు

మెంటు 3 వేలు శాంక్షన్ చేస్తుంటే, subsidy well కు రు 1500 లు ఎట్లా అవుతుందో ప్రభుత్వం ఆలోచించాలి. రు. 750 లు రైతులు వేసుకుంటే రు. 750 లు ప్రభుత్వం యిస్తుంది. కాని ఈ డబ్బు సరిపోవుటలేదు. ప్రజలకు కష్టముగా ఉంటోంది కాబట్టి రు 750 లను ఎక్కువచేసి ప్రభుత్వం రు 1000 లు యిచ్చి మిగతాడబ్బును రైతులను పెట్టుకోమంటే సదుపాయంగా ఉంటుంది.

Drought conditions లో కరువుపనులు ప్రారంభించామని చెప్పారు దానికి కండిషన్సు పెట్టారు. 50% కంట్రిబ్యూషన్ ఉండాలని, master plan లో చేరిఉండాలని అటువంటి విపరీతమైన షరతులు పెట్టారు దానివల్ల కలెక్టరుగారు అక్కడ యదార్థముగా జరగవలసిన జాగాలో పనులు చేయటానికి వీలులేకుండ ఉన్నది. ఈ సందర్భంలో కలెక్టరుగారికి discretion యిచ్చి 50% కంట్రిబ్యూషన్ లేకుండాచూడాలి. కరువుపరిస్థితులనుబట్టి కొన్నిచోట్ల కంట్రిబ్యూషన్ రాకపోవచ్చును ప్రారంభించిన పనులకుకూడ 31-3-61 తో డబ్బు lapse అవుతుందని చెప్పకుండ జూన్, జూలై వచ్చేవరకు యీ పనులు continue చేయాలని కోరుతున్నాను

మైనర్ ఇరిగేషన్ పనులు జమిందారీ ఏరియాలలో కొన్ని చెరువులకు యిప్పటికి మరమ్మతులులేవు. మైనర్ ఇరిగేషన్ రెవిన్యూ డిపార్టుమెంటుక్రింద ఉండుటవల్ల ఈ పనులు తాశిల్దార్సుకు వప్పజెపుతున్నారు. తాశిల్దారు, అక్కడ మైనర్ ఇరిగేషన్ సూపర్‌వైజరునుపెట్టి చేయిస్తున్నాడు అక్కడ interior ప్రదేశాలలోకి వెళ్లటానికి ప్రయాణ సౌకర్యాలులేవు. అందువల్ల రోడ్డుప్రక్కన ఉన్న చెరువులను మాత్రమే తీసుకొని మరమ్మతులు చేస్తున్నారు Interior ప్రాంతాలకు వెళ్ళకుండ రోడ్డుప్రక్కన చెరువులకు, చేసినవాటికే రెండుమూడు సార్లు మరమ్మతు చేయుట జరుగుతోంది. ఇప్పుడు మూడవ ప్రణాళిక ప్రారంభం కాబోతున్నది. కనుక ఆ చెరువుల మరమ్మతు పూర్తిచేసిన తరువాతనే యింకొక పనికి వెళ్ళాలని కోరుతున్నాను. Interior ప్రదేశాలలోని చెరువులు మరమ్మతు లేక, పంటలు దెబ్బతింటున్నాయి. కనుక మూడవప్రణాళిక పనులు ప్రారంభం అయ్యేలోగా మరమ్మతుకాని చెరువులు ఉండటానికి వీలులేదని గట్టిగా ఆదేశం యివ్వాలి

చెరువు గర్భములోని భూములు ఆక్రమించుకొని సాగుచేసుకొంటున్నారు. వాటికి మరమ్మతులు చేసినా హెచ్చునీరు నిలవచేయుటకు అవకాశం ఉండదు. ఆ దిగువ ఉన్న పొలాలకు నీరులేక దెబ్బతింటున్నవి. అందువల్ల చెరువుగర్భములో encroachment లేకుండ చూడాలి. అదేవిధంగా బండ్ల రస్తాలలోకూడా

encroachments ఉన్నవి బండ్లు వెళ్ళటానికి వీలులేకుండ ఉన్నది. అదికూడ లేకుండ చేయాలి

Assignment of lands కు తాశీల్దార్సుకు, డిప్యూటీ తాశీల్దార్సుకు, వవర్సు యిచ్చారు ఏదైనా అప్లికేషన్ వస్తే వారికి refer చేయటం, అక్కడనే ఉండిపోవటం జరుగుతోంది పనులలో జాప్యం జరుగుతోంది R D. O. కు కూడ కొంత అధిపత్యం యిచ్చి వారి అజ్మాయిషీలో పనులు జరిగేటట్లు చూడాలి. R. D O కు కూడ ఆర్డర్సు యిస్తూ Assignment of lands త్వరగా జరిగేటట్లు చేయాలి.

Landless poor కు భూములు యిచ్చినంత మాత్రాన చాలదు ఎడ్లు, నాగలి, విత్తనాలు, మొదలైనవి కొనుక్కొనుటకు ఆర్థిక సహాయం చేస్తేతప్ప లేక ఆ భూమిని తిరిగి, స్వయంగా చేసుకొనలేక, అమ్మివేస్తున్నారు అందువల్ల వారికి ఆర్థికసహాయం చేయుట అవసరం.

Village officers గురించి సుప్రీంకోర్టుతీర్పు సంచలనం కలిగించింది. ఈ ప్రభుత్వం ఏ విధానం అవలంబిస్తుందో తెలియదు సాంప్రదాయ సిద్ధంగా వస్తున్న యీ ఉద్యోగాలను ఏ మాత్రం touch చేసినా నష్టం వస్తుంది Land revenue collections ఖర్చు ఎక్కువ అవుతుంది ఎన్నో కష్టాలు కలుగుతాయి. Harmonious గా వసూలుకాదు వారిస్థానే L D. C గుమాస్తాలను నియమిస్తే వారికి రు. 60 లకు తక్కువ లేకుండ జీతాలు యివ్వాల్సి ఉంటుంది. ఆ ప్రకారం కొత్తగా గ్రామంలోకి వెళ్లే ఉద్యోగులకు ఏ భూమి ఎక్కడ ఉన్నదో, ఏ పట్టా ఎక్కడ ఉన్నదో study చేయుటకు ఒక సంవత్సరం పడుతుంది. అక్కడ పని మామూలుగా కొనసాగేందుకు యింకొక సంవత్సరం పడుతుంది ఇప్పుడు వంశపారంపర్య చేస్తున్నవారికి యిచ్చే జీతాలు తక్కువ వారియందు గ్రామస్థులకు ఉండే గౌరవానికి కట్టుబడి పనులు జరుగుచున్నవి. ఉన్నవారినే encourage చేసి తగిన సహాయంయిస్తే సులభంగా తక్కువ ఖర్చులో పనులు జరుగుతాయి. ఈ సాంప్రదాయాన్ని నిలబెట్టాలని మనవిచేస్తున్నాను

*శ్రీవావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) అధ్యక్షా, ఈ రెండుమూడు రోజులు నేను కొన్ని తాలూకాలు గ్రామాలు చూడటం తటస్థించింది. ఈమధ్య కేంద్రప్రభుత్వం అదనపు పన్నులు విధిస్తున్నట్లు చేసిన ప్రకటనలవల్ల అన్ని వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. ఆ పన్నులకు సంబంధించిన బిల్లు కూడ ఇంకా పాస్‌కాలేదు కాని గ్రామాలలో వస్తువులధరలు ఒకటికైన మూడోవంతు పెరిగినవి. ఈ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకొని ధరలను

కంట్రోలు చేయటానికి ప్రయత్నించకపోతే గ్రామసీమలలోని ప్రజలజీవితం దుర్భరమయ్యే పరిస్థితులున్నవని ప్రభుత్వదృష్టికి తీసుకురావటం నా ప్రథమ కర్తవ్యంగా భావిస్తున్నారు. మన ముఖ్యమంత్రిగారు, రెవిన్యూమంత్రిగారు కేంద్రప్రభుత్వంతో చెప్పి, విపరీతంగా పెరుగుతున్న ధరలను కంట్రోలుచేయకపోతే గ్రామప్రజల జీవితం దుర్భరము అవుతుంది. కాబట్టి, ధరలను కంట్రోలు చేయటానికి మనప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాను

రెవిన్యూ వ్యవహారము గ్రామజీవితంలో ఒక భాగము. అవసరము ఉన్నప్పుడు వర్షాలు కురవక, అవసరము లేనప్పుడు విపరీతంగా వర్షాలుకురిసి, గుంటూరుజిల్లా బాధపడింది. పంటలకు అవసరమైనప్పుడు, వర్షంలేటు అనవసరమైనప్పుడు బాగా వర్షాలుకురిసి పంటలు మురిగిపోయాయి. అక్కడ ఉన్న పరిస్థితిని నేను ముఖ్యమంత్రి, రెవిన్యూమంత్రి దృష్టికి తీసుకువచ్చాను దానిని గురించి అధికారులకు వ్రాశాము అన్నారు నేను వెళ్ళి కలెక్టర్‌ను అడిగితే "మాకు ఏమీ ఇన్‌స్ట్రిక్షన్స్ లేవు" అన్నారు. మంత్రిగారు నాతో చెప్పటమే గాకుండా, వారిచ్చిన నోట్‌లో ఏడవపేజీలో "కలెక్టర్‌కు అవసరమైన పనులు చేయటానికి అధికారాలు ఇచ్చాము" అని వ్రాయటంకూడ జరిగింది. కాని తమకు అధికారాలు ఇవ్వలేదని కలెక్టర్ చెబుతున్నారు అక్కడ పనులు ప్రారంభించినవి లేవు. ప్రభుత్వం శిస్తులుపెంచి రెండు సంవత్సరాలైనది. రైతులపైన శిస్తు చాలా భారంగాఉన్నది. రైతుకుటుంబాలు కుటుంబాలే మైగ్రేట్ అవుతున్నవి. రైతులు తమ ఇళ్ళు తాకట్టు పెట్టుకొంటున్నారు; అమ్మకోటానికి ప్రయత్నం చేస్తున్నారు. సత్తెనపల్లి తాలూకాలో (నేను నిన్ననే అక్కడకువెళ్ళి తిరిగివచ్చాను.) ఏమాత్రం శిస్తు వసూలుచేసే స్థితిలేదు వారు శిస్తులు కట్టలేక, పుస్తెలుకూడ అమ్మవలసివస్తున్నది. కాబట్టి ప్రభుత్వం వెంటనే అక్కడ శిస్తు రెమిషన్ ఇప్పించాలని కోరుతున్నాను. సత్తెనపల్లి తాలూకాలో వెంటనే శిస్తు సస్పెండ్ చేసేటట్లు ఆర్డర్స్ ఇప్పించాలని కోరుతున్నాను. అదేవిధమైన పరిస్థితులు మెట్టప్రాంతాల్లోకూడ ఉన్నది. కలెక్టర్ ఇచ్చిన రిపోర్డు ఇంకా బయటపడలేదు. తాము రిపోర్టు పంపించామని కలెక్టర్ చెబుతున్నారు. దానిఫలితం ఏమి జరిగిందో నాకు తెలియదు. అక్కడ పరిస్థితి దుర్భరంగా ఉన్నిదనిమాత్రం మనవి చేస్తున్నాను. కౌలుదార్లను చాలామందిని వెళ్ళగొడుతున్నారు. టేకెన్ ఓవర్ ఎస్టేట్స్ విషయంగురించి డెసిషన్ తీసుకోవడంలో చాలా ఆలస్యం జరుగుతున్నది. చాలామంది కౌలుదార్లను భూముల నుండి వెళ్ళగొడుతున్నారు. టేకెన్ ఓవర్ ఎస్టేట్స్‌లోఉన్న రైతులు, కౌలుదార్లు ముందు సంవత్సరం పొలం చేసుకోటానికి వీల్లేనటువంటి దురదృష్ట స్థి

వస్తున్నది. కాబట్టి ప్రభుత్వం ఆ విషయం వెంటనే ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

సబ్సిడీవెల్స్ కరువుప్రాంతంలో ఉన్నవారికి ఇస్తామన్నారు. సబ్సిడీవెల్స్ ఐదుఎకరాలు పదిఎకరాలు మించి ఉన్నవారికి ఇవ్వము అని అనకపోతే- ఉన్న ధనవంతులే యీ సబ్సిడీవెల్స్ తీసుకోవటం జరుగుతున్నది కాబట్టి, వాటి వల్ల ప్రయోజనంలేకుండా పోతున్నది. దానివల్ల యీ సబ్సిడీవెల్స్ వ్యక్తులకే ఉపయోగపడుతున్నవిగాని, సమిష్టిగా ఉపయోగపడటంలేదు. సబ్సిడీవెల్స్ పేదవారికి, తక్కువ భూమి ఉన్నవారికి మాత్రమే ఇస్తే ఎక్కువ ప్రయోజన కారిగా ఉంటుంది. లేక ధనవంతులకే అవి ఇస్తామంటే—అసలు ఆ స్కీమునే ఆపివేస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. ఐదు ఎకరాలు, పది ఎకరాలు మించి ఉన్నవారి కెవరికీ యీ సబ్సిడీవెల్స్ ఇవ్వకుండా ఉండేటట్లు చూడాలి. పదిఎకరాలులోపు కలిగినవారికే సబ్సిడీవెల్స్ ఇవ్వాలి. డిస్ట్రిక్ట్ ఎడ్మినిస్ట్రేషన్ విషయం ఆలోచిస్తే—తాలూకా ఆఫీసులలో ఎడ్మినిస్ట్రేషన్ అధ్వాన్నంగా ఉంది ఎప్పుడో ఉన్న పాతసిస్టమ్ తప్పితే, అక్కడ ఒక్క గుమాస్తాకూడ ఎక్కువలేదు. తాలూకా ఆఫీసులను తహశీల్దార్లను ఉంచి, డిప్యూటీ కలెక్టర్స్‌ను తీసివేసి, కలెక్టర్స్‌ను బలపర్చి, నడుమ కమీషనర్స్ అనేవారులేకుండా చేయటం అవసరమని చెబుతున్నాను. ఇప్పుడు ప్రభుత్వం అక్కడ కమీషనర్స్‌ను వేయాలని ఆలోచిస్తున్నదట. కమీషనర్స్ ఉండటం అనవసరమని చెబుతున్నాను.

భూసంస్కరణల విషయంలో చాలా అన్యాయం జరిగింది కొత్తగా బిల్లురాదు. మనం పాస్ చేసిన బిల్లు చట్టమై 21 ఫిబ్రవరినుండి అమలులోకి వచ్చిందని మంత్రిగారు చెప్పారు. అది ఎట్లా అమలు జరుపుతారో తెలియదు. అది చాలా అయోమయస్థితిలో ఉన్నది. అధికారులు పని ఇచ్చినా చేసే స్థితిలో లేరు. వారు ఇన్‌ఫ్లుయన్స్ ఉన్నవారి పనులుమాత్రమే చేయటం జరుగుతున్నది. ప్రభుత్వం ప్రజలుపడే బాధలుగురించి శిస్తురెమిషన్ ఇచ్చి, తక్కావి లోన్స్, ఇతరలోన్స్ వసూళ్ళను వాయిదావేయవలసిందిగా కోరుతున్నాను. అక్కడ ప్రభుత్వం వెంటనే రిలీఫ్‌వర్క్స్ చేయించకపోతే చాలా దుస్థితి ఏర్పడుతుంది. మైనర్ ఇరిగేషన్ వర్క్స్, రోడ్స్ నిర్మాణం అక్కడ వెంటనే చేయించాలని, ఇతర రిలీఫ్ వర్క్స్ అమలు జరపాలని కోరుతూ, యీ రెవెన్యూ డిమాండ్ చాలా దూరదృష్టి లేనటువంటి డిమాండ్‌గా ఉన్నదని చెబుతూ నా ఉపన్యాసాన్ని ముగిస్తున్నాను.

*శ్రీ బి. అప్పలస్వామి (అమలాపురం-రిజర్వుడ్) : అధ్యక్షా, నేను గత పదిసంవత్సరాలనుండి లంకాలాండ్స్‌గురించి శాసనసభలో మాట్లాడుతున్నాను.

కాని నేను చెప్పేదంతా అరణ్యరోదనంగా కనబడుతున్నది ఒకసారి ప్రకాశంగారి మంత్రివర్గం లంకభూములన్నీ ఎఫ్ ఎల్. సి సొసైటీలకు కౌలుకు ఇస్తే బాగుంటుందని, ఆ కౌలు కాలపరిమితి ఐదుసంవత్సరాలు ఉంటే బాగుంటుందని అభిప్రాయపడి ఒక నిర్ణయానికి వచ్చింది. తరువాత కళా వెంకటరావుగారు లంక భూములన్నీ ఎఫ్ ఎల్. సి. సొసైటీలకు కౌలుకు ఇస్తే ఆ ఊళ్లో ఉన్న భూస్వాములు దెబ్బతింటారనే అభిప్రాయంతో కొంతభూమి అక్కడి భూస్వాములకు కేటాయించారు లంకభూములు ఎఫ్.ఎల్.సి సొసైటీలకు ఇవ్వటములో గత బ్రిటీష్ప్రభుత్వమే ఎక్కువ మేలుచేసింది అనేఅభిప్రాయం అందరికికలుగుతున్నదని నేను అనుకుంటున్నాను బ్రిటీష్ప్రభుత్వంలో తలారిగోపాలరావు నాయుడు కలెక్టర్ గారు (అయన మాలకలెక్టర్ అని బిరుదు పొందారు) ఎత్తైన ప్రదేశంలో ఒక హరిజన పేట కట్టించి, గుడికట్టించి, బావి త్రవ్వించి, బడి పెట్టించి, ఎక్కడెక్కడో ఉండే నిరుపేద హరిజనులందరినీ పిలిచి, మూడువందల ఎకరాలు ఇచ్చి, వారికి స్థిరనివాసాలు కల్పించారు. మూడొందల ఎకరాలు ఎఫ్ ఎల్ సి సొసైటీకి యిచ్చి వారికి సుఖజీవనోపాధి కల్పించారు. కీర్తిశేషులయిన ఆ కలెక్టర్ గారికి అందుకు మనం ధన్యవాదాలు అర్పించాలి. భూ సంస్కరణలు ప్రవేశ పెడుతున్న ఈ యుగంలో, ప్రభుత్వం చేతిలోవున్న ఈ లంకభూములు ఎఫ్. ఎల్. సి సొసైటీలకు ఐదు సంవత్సరాల కౌలుకు ఇవ్వటానికి ప్రభుత్వానికి ఏమి అభ్యంతరమో నాకు అర్థం కావటంలేదు. కృష్ణా, తూర్పు గోదావరి జిల్లాలో కొన్ని లంకభూములు ఉన్నవి. నిరుపేదలైన హరిజనులు ఫీల్డ్ లేబర్ కో-ఆపరేటివ్ సొసైటీస్ స్థాపించుకొని ఆ లంకభూములమీద బ్రతుకుతున్నారు కృష్ణాగోదావరి నదులకు వరదలు వచ్చినప్పుడు ఆ లంక భూములన్నీ మునిగిపోయి ఆ లంకలలోవున్న భూములు, పశువులు, ఇళ్లు, (మనుష్యులు) బంగాళాఖాతములో కలసిపోతున్నాయనే సంగతి ప్రభుత్వానికి కూడ తెలుసు కాబట్టి ప్రభుత్వం తీవ్రంగా అలోచించి లంకభూములను ఐదు సంవత్సరాలకు తక్కువ కాకుండా కౌలుకు ఇవ్వాలని కోరుతున్నాను. లంక భూములు గురించి కేబినెట్ లోవున్న మా పట్టాభిరామారావుగారికి తెలియదా? శ్రీ అల్లూరి సత్యానారాయణరాజు గారికి తెలియదా ? శ్రీ పళ్ళంరాజు గారికి తెలియదా ? ప్రభుత్వం చేతిలోవున్న లంకభూములను, బంజరుభూములను యీ సొసైటీలకు ఇవ్వటానికి ఆక్షేపణ ఏమిటో, ఆటంకాలు ఏమిటో, అడ్డంకులు ఏమిటో నాకు అర్థం కావటంలేదు నేటికైనా ప్రభుత్వం తీవ్రంగా ఆలోచించి యీ ఎఫ్.ఎల్.సి సొసైటీలకు లంకాలాండ్స్ ఐదు సంవత్సరాలకు తక్కువకాకుండా కౌలుకు ఇప్పించాలని కోరుతున్నాను. గోదావరిలో కలిసిపోయిన లంకభూములకు నేటికి ఎకరానికి 20 రు. లు పన్ను కడుతున్నారు.

అ భూమి ఎప్పటికయినా తిరిగి తేలుతుందనే అభిప్రాయంతో, రైతులకు ఆ భూమిపై హక్కు ఉండేలాగా ఎకరానికి ఇంత అని పన్నుకట్టమంటున్నారు అక్కడ భూమిలేదు, ఏమీలేదు ఎన్నడో గోదావరిలో మునిగిపోయిన భూములపై పన్ను వసూలు చేయటం అన్యాయం, అక్రమము ఆ నదీ గర్భంలో కలిసిపోయిన లంకభూములకు పన్ను తగ్గించాలని కోరుతున్నాను గోదావరి లంకభూములు చాల చిత్రమైనవి. ఈ సంవత్సరం చక్కని కమ్మని పొగాకు పండితే, వచ్చేసంవత్సరం ఆ భూమిలో ఇసుక మేటవేసి ఏమాత్రం పంటపండక పోవటం జరుగుతుంది. పంటపండినప్పుడు వందరూపాయలు పన్నుకడితే, పంటపండని సంవత్సరంకూడ అంతే పన్ను కట్టమనటం దారుణము. అక్కడ భూమి పరిస్థితి అక్కడవున్న కలెక్టర్, తహశీల్‌దార్ చూడవలెనుగాని, అక్కడవున్న గవర్నమెంటుకు ఆ లంకభూముల విషయం తెలిసే అవకాశం లేదు ప్రభుత్వ పోరంబోకు ల్యాండ్స్ 10, 20 సంవత్సరాలనుండి కట్టుకొన్న కొంపలకు పది, ఇరవై రూపాయలు పన్ను విధిస్తున్నారు పదిసంవత్సరాల క్రితం రెవిన్యూ పోరంబోకు పుంతలలో నిరుపేదలు (అన్ని కులాలవారు) కట్టుకొన్న కొంపలను ఆయా గ్రామకంఠంలో చేర్చేందుకు ప్రభుత్వం ఉత్తరువు లివ్వవలసిందిగా కోరుతూ ఇంతటితో విరమిస్తున్నాను

*శ్రీ గోకా రామలింగం అధ్యక్షా, Deputy Chief Minister గారు ప్రవేశపెట్టిన revenue demand ను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను నేను శాసనసభ్యుడిని అయినప్పటినుంచి ఈ బంచిరాయి భూములు పేదలకు కావాలి, హరిజనులకు కావాలి అని ప్రతిసారీ చెప్పడం జరుగుతున్నది. 10 సంవత్సరాలు అయినప్పటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు. బంచిరాయిభూములను బీద హరిజనులు 10, 15 సంవత్సరాలనుంచి చేసుకుంటూ బాగుచేసిన వాటిని political sufferers కు ఇవ్వాలని అంటున్నారు. వాళ్ళు చేసినదానినిపటేల్ పట్వారీలు సరిగా వ్రాయకుండా 15 ఎకరాలు చేసినట్లయితే 10 ఎకరాలు, 5 ఎకరాలు వ్రాసి మిగిలిన భూమికి ఖాసరా అమలుచేయకుండా పెట్టారు భూమి హరిజనులు చేస్తున్నారుగదా వారికి యివ్వడానికి ఏమిటి అభ్యంతరం అంటే ఆ ఖాసరా అమలులేదు మేము యివ్వలేని స్థితిలో ఉన్నాము. political Sufferers కో ఎవరికో యివ్వవలసివస్తుంది అంటున్నారు. 15 సంవత్సరాల నుంచి చేస్తున్నటువంటి దానిని Deputy Chief Minister గారు మళ్ళా అందరికీ పంచిపెడతామని అంటే అందరు దరఖాస్తులు పెట్టుకున్నారు ఏ భూమి అయితే ఖాస్ చేస్తున్నారో ఆ భూమిని హరిజనులకు యిస్తూ మిగిలిన భూమిని ఇతరులకు యివ్వాలని అంటున్నారు. గ్రామాలలో బంచిరాయి

10% కన్నా ఎక్కువ ఉన్నదానిని హరిజనులు ఖాస్ చేస్తున్నారో ఆ భూమిని పటేల్ పట్వారీలు వ్రాయలేదు. ఎందుచేతనంటే దానిమీద వసూలుచేసుకున్న పన్నును పటేల్ పట్వారీలు తిన్నారు ఇటువంటి ఘట్టాలు ఎన్నో ఉన్నాయి తాసిల్దారుగారు స్వయంగా పోయి అక్కడ హరిజనులు ఖాస్‌చేస్తున్నారో లేదో తెలుసుకొని ఖాస్ చేస్తున్నట్లయితే ముందుగా వారికి preference యిచ్చి తరువాత తక్కిన వారికి యివ్వడానికి అభ్యంతరం ఉండకూడదు. Deputy Chief Minister గారు ఈ విషయంలో తగుశ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను. 1954 నాటికి హరిజనులు ఖాస్ చేస్తున్నట్లయితే ఆ భూమిని హరిజనులకే యివ్వవలసిందని 14 వ నంబరు circular లో చెప్పినారు. ఆ సర్క్యులర్ ప్రకారమే చేయవలెనని మనవిచేస్తున్నాను. Tenancy వ్యవహారాలలో చాల అవకతవకలు జరిగినాయి. హరిజనులు tenants గా ఉన్నారు వారిని వెళ్ళగొడుతున్నారు. మురఖేలో రెండుపండ్లదాకా వ్రాయకుండా పట్వారీ అట్టే పెడతాడు. వీడికి తెలియక పన్ను కడుతూనే ఉంటాడు ఆ సం.నాడు ఖాసరా పాణిలో ఎవరి పేరు ఉంటుందో వాని పేరనే అభూమి అట్లనే ఉంటుందని వారు అంటారు. తాసిల్దారుగారు ఈయనకు ఉండవలసిందని అన్నప్పటికినీ పోలీసు వారు అతడు ఖాసరాను పట్వారీ దగ్గరనుంచి తీసుకు వచ్చినట్లయితేనే అతని ఖబ్జా నిలబెడతాము, లేకుంటే లేదని ఎంతోమంది వెళ్ళగొడుతున్నారు ఎంతో కష్టపడుతూ ఏడుస్తూ మా దగ్గరకు వచ్చినాగాని మేము ఏమిచేయలేక పోతున్నాం పటేల్ పట్వారీలు ఈ విధంగా చేస్తున్నారు గనుక వారిమీద కఠినచర్యలు తీసుకోకపోయినట్లయితే యిటువంటి దుర్ఘటనలు యింకా చాల జరుగుతాయి. ఎన్నో ప్రాణాలుకూడ పోతున్నాయి. దయచేసి డిప్యూటీ చీఫ్ మినిష్టరుగారు తగుశ్రద్ధ తీసుకోవాలని మనవిచేస్తున్నాను. ఇంక subsidy బావులవిషయం మనవిచేస్తాను. Subsidy బావులు దేశముఖులకు, దొరలకే దొరకుతున్నాయిగాని పేదలకు ఎవ్వరికీ దొరకడం లేదు. ఈ మధ్య మద్రాసు లావునీరూల్సు అని కొన్ని వచ్చినాయి. వాటిల్లో కొన్ని సడలించారు. Actual గా భూమి ఖరీదు ఎంత అవుతుందో అది చూసుకుని యిచ్చినా ఫరవాలేదు అంటున్నారు. నిజంగా ఆవిధంగా ఎవరైనా చూస్తున్నారా అంటే ఎవరు చూడడం లేదు. తాసిల్దారు, డిప్యూటీ కలెక్టరు అక్కడకు పోవడం లేదు. 4 ఎకరాలు, మూడు ఎకరాలు ఉన్నవాడికి subsidy బావి యిచ్చినట్లయితే వాడు భూమిఖాస్ చేసుకుంటూ బాగుపడతాడు. లక్ష ఎకరాలు, 50 ఎకరాలు, 100 ఎకరాలు ఉన్నవాడికి యిచ్చినట్లయితే ఇంకొక బావి త్రవ్వుతాడుగాని దానివల్ల లాభం లేకుండా పోతుంది. సబ్సిడీ బావులు 4 ఎకరాలు 8 ఎకరాలు ఉన్నవాడికి తప్పకుండా యిచ్చే అవకాశం కల్పించాలి.

ఇంత ఆస్థి ఉండాలి, 1500 రూపాయలు ఆస్తి ఉండాలి లేకుంటే యిదిరాదు అనే limitation ను తీసివేస్తేనే బాగుంటుంది. లేకుంటే యిది సక్రమంగా జరగదు. మద్రాసు లావుని రూల్సుప్రకారం 40 papers పెట్టవలసివస్తుంది 40 papers వాడు ఎక్కడనుంచి తీసుకు వచ్చి పెడతాడు ఒక్కొక్క కాగితాన్ని repeat చేస్తూ 40 కాగితాలు తయారుచేస్తేనే ఈ సబ్సిడీ బావికి డబ్బువస్తుంది కాబట్టి అవి కొంచెం సడలించాలని మనవి చేస్తున్నాను. Land acquistion విషయం నిన్న మంత్రిగారు శెలవిచ్చారు గ్రామకంఠం ప్రక్కన ఉన్న భూములు వారికి యిచ్చినా గాని తీసుకోవడం లేదు అని అన్నారు తప్పకుండా తీసుకుంటారు ఈ విషయంలో G. O ఒకటి జారీచేసి తాసిల్దారు పోయి వారికి ఈ భూములను యిప్పించేటట్లు చేయవలెనని మనవిచేస్తున్నాను. ఈ మధ్య వరంగల్ జిల్లాలో 10 అంగుళాల వర్షం పడ్డది మా జనగాం తాలూకాలో 8 అంగుళాల వర్షం పడ్డది. అక్కడ వర్షం పడినప్పటికీ పంటలు పూర్తిగా పోయినాయి. అవస్థపడుతున్నారు. దానికితోడు మూలిగే నక్కమీద తాటికాయ పడ్డట్టు మొన్ననే ఒక hail storm వచ్చినది ముఖ్యమంత్రిగారికి నేను మనవిచేసుకున్నాను హరిజనులు చాలా ఇబ్బందిపడుతున్నారు. కాబట్టి grant-in-aid అని యిటువంటి బాధపడేవారికి యిచ్చినట్లయితే కొంతఅయినా సహాయం చేయగలుగుతాము Loans యిచ్చేటప్పుడుకూడ కాగితాలు తీసుకొని తాసిల్దారు దగ్గరకు పోవాలి Deputy Collector దగ్గరకు పోవాలి అంటే వాళ్ళు పోలేకపోతున్నారు కాబట్టి తాసిల్దారే స్వయంగా పోయి బాధపడుతున్నవాళ్ళకు యివ్వాలి. 4 సార్లు తిరిగితే 4×2=8 రూపాయలు, 10 రూపాయలు పోతాయి. చివరకు వాళ్ళకు వచ్చేది 100 రూపాయిలలో 80 రూపాయలే వాళ్ళకు యిస్తారు. ఈ విషయంలో శ్రద్ధతీసుకుని తగు ఏర్పాట్లు చేయవలెనని మనవిచేస్తూ ఈ సదవకాశం కలిగించినందుకు అధ్యక్షులవారికి నా యొక్క ధన్యవాదాలు అర్పిస్తున్నాను

*శ్రీ ఎస్. వేమయ్య (బుచ్చిరెడ్డిపాలెం-రిజర్వుడు) అధ్యక్షా, Revenue Demand మీద మాట్లాడుతూ ప్రప్రథమంగా భూసంస్కరణల విషయం అనేక మంది మిత్రులు చెప్పారు. అవన్నీ బుట్టదాఖలా అయిపోయిన విధంగా కనబడుతున్నాయి. 1930 వ సంవత్సరం నుంచి భూసంస్కరణలు వస్తాయని, జమీందారుల నందరినీ తీసివేస్తారని, ప్రతిఒక్కరికి భూమి లభించే అవకాశం వస్తుందని ఆశించాము. కాని ఆ ఆశలన్నీ అడియాసలు అయిపోయినాయి. ఎన్నికలలో ప్రజలకు అనేక వాగ్దానాలు చేశారు. రెండు ఎన్నికలు జరిగిపోయినాయి. మూడవది రానున్నది. ఇప్పుడైనా, ప్రజలు తెలుసుకుంటారు. ప్రజా

బాహుళ్యం యొక్క ఒత్తిడిని, ఆ మహా అగ్నిగోళాన్ని ఆర్పడానికి ప్రభుత్వానికి గాని, మరెవ్వరికి గాని శక్తిలేదని గుర్తించి యిప్పటికైనా సమగ్రమైన భూసంస్కరణలు తీసుకువచ్చి పేదవారికి భూమి లభించేవిధంగా చేయకపోయి నట్లయితే చాల చెడు ఫలితాలు వస్తాయని చెప్పవలసివస్తున్నది 1948 లోనే జమిందారీ చట్టం తీసుకువచ్చారు. ఈనాము కంద్రికలకు సంబంధించి అనేక **amendments pass** అయినాయి. దానిలోని 3 (2) (d) అనే **section** కు సవరణ తీసుకువచ్చి గవర్నమెంటు గ్రామాలలోని, యితర గ్రామాలలోని కంద్రికలకు అనేక సంవత్సరాలుగా కొనుక్కుని అమ్ముకునే హక్కు కలిగిన రైతులకు రక్షణ యివ్వాలని పదేపదే చెపుతున్నాము

అనేకసార్లు అనేకమంది మంత్రులు మారుతున్నారు. వాగ్దానాలమీద వాగ్దానాలు ఇస్తున్నారు. కాని ఇప్పటికీ కూడ అది నెరవేరకుండా పోతున్నది. ఈనామ్‌చట్టానికి సంబంధించి చూచినట్లయితే ఈ **note** లో చాల అస్పష్టంగా కనబడింది. దానిని గుర్తించాలని మీ ద్వారా మనవిచేస్తున్నాను కంద్రికలకు 3 (2) (d) **Section** ను సవరించి రైతులకు హక్కులు కలిగించాలని కోరు తున్నాను. కౌలుదారీ చట్టం వచ్చినది. కౌలుదారీ చట్టం రాకపూర్వమే కొంతమంది రైతులు పోయినారు. కౌలుదారీచట్టం ఉన్న కొద్దిమంది రైతులు కూడ పోవడానికి అవకాశం యిచ్చినది. గాని కౌలుదారీ చట్టంవల్ల వేరే లాభం కలగలేదని నేను గట్టిగా చెపుతున్నాను. అంతేగాదు. ఇప్పుడు ఒక కౌలుదారీచట్టం సమగ్రంగా వస్తుందని **Select Committee** లో ఉన్నదని అన్నారు. అది ఏ విధంగా వస్తుందో మన కందరకు తెలుసు. కౌలుదారులు లేకుండా పోయే విధానంలో వస్తుంది. దానిని సమగ్రంగా సవరించకపోయి నట్లయితే అసలు కౌలుదారీ చట్టం ఎందుకు? ఈ పద్ధులోనే **settlement** జరిగేటప్పుడు అనేకమైన అవకతవకలు జరిగినాయని పదేపదే సభ్యులు చెపు తున్నారు. పట్టాకు యివ్వదగిన భూములను పోరంబోకులుగా వ్రాశారు. ఎన్నో సంవత్సరాలనుంచి అనుభవించుతూ ఉండి బావిక్రింద సాగు అవుతూ ఉంటే ఆ బావి పోరంబోకుక్రింద వ్రాశారు. పట్టా యివ్వదగిన దానిని చెరువు అని వ్రాశారు. గ్రేజింగ్ పోరంబోకు అని వ్రాశారు. ఇటువంటి అవకతవకలు అనేకగ్రామాలలో జరిగినాయి. మంత్రిగారి దృష్టికి పులివెందుల అనే గ్రామం తత్తలపాలెం అనే గ్రామంలో ఇటువంటివి ఉన్నాయని అనేక **cut motions** ద్వారా, ప్రశ్నలద్వారా ఇంకా అనేకవిధాలుగా తీసుకువస్తున్నా దానిని సవ రించడంలేదు. దానిని సవరించకపోయినట్లయితే చెడుఫలితాలు వస్తాయి. ఇప్పటికైన సరిచేయాలని మనవిచేస్తున్నాను. **Forest Boundaries** ఏర్పరిచే

టప్పుడు అక్కడి M. L A. ల యొక్క సలహాలు తీసుకుని గ్రామాలకు ఇబ్బంది కలుగకుండా చేయాలని చెబితే అది సరిగ్గా అమలు జరగడం లేదు ఇప్పటికైన పునరాలోచన చేసి దానిని దిద్దాలని మనవి చేస్తున్నాను.

ఇంక, తక్కావిఋణముల విషయమున్నది గత సంవత్సరమునకంటె, యీ సంవత్సరం ఆ పద్దులో ఎనిమిదిలక్షల రూపాయిలు తగ్గించారు ఇది ఏవిధముగా సరిపోతుందో తెలియడంలేదు. అంతేగాక, యీ తక్కావి అప్పులు యివ్వడంలోకూడ చాలా ఆలస్యం జరుగుతున్నది ఈ కార్యక్రమమునకు సంబంధించి తక్కావి మాన్యుయల్ ఒకటి వుంది దానిని సవరించవలసిన ఆవశ్యకత ఎంతో వుంది ఆ ప్రొసీజర్‌ను తగ్గించవలసిన అవసరం వుంది పైగా యీ తక్కావీఅప్పులన్నీ పేదరైతులకు, ఏమాత్రం దొరకడంలేదు. ఇందులో యింకొక యిబ్బందికూడా వుంది. జాయింట్ పట్టాలున్నవారికికూడ దొరకడం లేదు ఈ విషయాన్ని ప్రభుత్వదృష్టికి తీసుకురావడంకూడ జరిగింది జాయింట్ పట్టాలున్నవారికి యివ్వమని చెప్పామని యిక్కడ చెబుతున్నారుగాని, అది అమలు జరగడంలేదు కనుక దీనినిగూర్చి ప్రభుత్వం తీవ్రంగా యోచించాలని, జాయింట్ పట్టాలున్నవారికికూడ యీ సౌకర్యం కలుగజేయవలసినదిగాను నేను మనవిజేస్తున్నాను

ఇంక, చిన్నతరహా నీటివనరులు—మైనర్ ఇర్రిగేషన్స్—వున్నవి. దీనికి సంబంధించిన స్టాఫ్ యొక్క సాధకబాధకాలు ఎవరూ పట్టించుకొనడంలేదు. మొన్నటి పే-కమిటీ రిపోర్టులోకూడ వారిస్కేలు సవరించేవిషయం మరచిపోయినారు అంటే—దీని మైనర్ ఇర్రిగేషన్ విషయంలో ఎంత నిర్లక్ష్యం వహించడ మవుతున్నదో దీనివలన తెలియగలదు. మైనర్ ఇర్రిగేషన్‌వలన తక్కువ సమయంలో ఎక్కువ ఫలితాలు పొందే అవకాశమున్నది ఇటువంటి ముఖ్యమైన కార్యక్రమము విషయములో ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యముగా నున్నదో తెలియుటలేదు. చేజర్ల అనే గ్రామములో ఒక చిన్నకాల్వ వున్నది 1948 నుండి దానికి సంబంధించిన నిర్మాణము పెండింగుగా వుంది 75 లక్షల రూపాయిలు ఖర్చుపెడితే అది పూర్తవుతుంది. వ్రాతపూర్వకంగా దాన్నిగూర్చి వ్రాసినా పని కావడంలేదు. దరగట్టకాల్వ వుంది; దాన్ని పూర్తిచేస్తే అనేక డెల్టా గ్రామములకు పనికివస్తుందని చెబుతున్నాము. అదికూడ ఆలస్యము జరుగుతున్నది. తరుణవాయి వుంది, 1938 నుండి అక్కడిప్రజలు 'మేము త్రవ్వుకుంటాము, శాంక్షను చేయమని' కోరుతున్నారు. అదికూడ పెండింగ్‌గానే వుంది. అక్కడ నూరుఎకరాలు అదనంగా సాగవుతుంది. కావలి తాలూకాలో చెన్నరాయనిపాలెమనే గ్రామముంది, ముప్పది సంవత్సరములనుండి, అక్కడ

గారు మురుగుసీటికాల్వను మేము త్రవ్వుకుంటాము, శాంతను యివ్వమని కోరుతుంటే యిప్పటికికూడ యివ్వలేదు. రెవిన్యూడిపార్టుమెంటు, పి.డబ్ల్యు డి.ల లోని రెడ్‌టేపిజమ్ వలననే యివి యిప్పటికీ పెండింగుగా వుండడం జరుగు కున్నది. వీటిని వెంటనే పరిష్కరించడానికి పూనుకోవలసిందిగా నేను కోరు కున్నాను

సబ్సిడీ వెల్పుకు సంబంధించి, ప్రభుత్వం ఒక నిర్దుష్టమైన విధానం అవలంబించవలసిన అవశ్యకత యున్నది. ఈ సౌకర్యం సన్నకారు రైతుకొరకు ఉద్దేశించినప్పటికి, వారికి ఎంతమాత్రం దొరకడం లేదు దీనినిగూర్చి ప్రభుత్వం ఆలోచించాలని నేను కోరుతున్నాను.

శిస్తు వసూళ్లగూర్చి అనేకమంది మిత్రులు చెప్పారు దీనికి సంబంధించి వస్తున్న విమర్శలకు కారణం రెవిన్యూడిపార్టుమెంటులో జరిగే తప్పులని నేను మనవిచేస్తున్నాను. గ్రామాధికార్లు కూడ యిందుకు కారకులు. రెవిన్యూ డిపార్టుమెంటు గ్రామాధికార్లపై ఆధారపడుతుంది. వారు చేసే మిస్‌ఛీఫ్స్ చెప్పాలంటే నా కివ్వబడిన సమయం చాలదు మిత్రులు (శ్రీ) కృష్ణావతారం వంశపారంపర్యపు హక్కును సమర్థించారు వారు దానిని సమర్థిస్తూ— ఒక విషయం చెప్పారు. కరణం కుమారుడు కరణంవద్ద వుండి పని చూసి నేర్చు కుంటాడు కాబట్టి అతడు సమర్థుడయి వుంటాడు కనుక అతనే తిరిగి కరణంగా వుండాలి అని చెప్పడం సమంజసంగా లేదు. ఇది ఏ విధంగా వుందంటే— యం.ఎల్.ఏ. కొడుకు తండ్రితో వుంటాడు కాబట్టి అతని తర్వాత ఆతని కుమా రుడు యం.ఎల్.ఏ. కావాలి అనే విధంగా వుంది. కనుక, యిది ఎంతమాత్రం సమంజసమైన విషయం కాదు. ఇది ఇంజనీరు కొడుకు ఇంజనీరే కావాలి, డాక్టరు కొడుకు డాక్టరే కావాలనే వాదానికి దారితీస్తుంది ఈ వాదనలో పస లేదని మనవిచేస్తున్నాను. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల తీర్పు ననుసరించి, తక్షణమే ప్రభుత్వం చర్య తీసుకుని, సమర్థవంతమైన ఉద్యోగులను నియమించి, గ్రామ పరిపాలనను సాగించడానికి ప్రయత్నించవలసినదిగా నేను మనవి చేస్తున్నాను.

శిస్తు రశీదులగూర్చి మంత్రిగారు ఒక మాట అన్నారు. ఆంధ్రప్రాంత ములో అంధకారబంధురములో వున్నారు; ఇక్కడమాత్రం శిస్తు రశీదులు తీసు కుంటారు అని వారు అన్నారు నిజమే. వారు అంధకారబంధురంలో వున్నారు గ్రామోద్యోగుల ప్రాబల్యం, భూస్వాముల ప్రాబల్యం, ధనవంతుల ప్రాబల్యం వారి నా విధంగా అంధకారబంధురములోకి నెట్టివేశాయి - వారికి తెలుసు రశీదులు కావాలని; కాని, అడుగలేరు. వారిని ఆ విధంగా అణిచిపెట్టా రనేది

మాత్రం స్పష్టం. ప్రభుత్వం ప్రిస్క్రైబ్ చేసిన ఫారమ్స్‌లో యివ్వరు. డబ్బు తీసుకుని కూడ జమకట్టకుండా వున్నారు. దుబారా చేస్తున్నారు. బెల్లంవలె తినేస్తున్నారు. వారిపై తగు చర్యలు తీసుకోనడం లేదని నేను గట్టిగా చెప్ప వలసి వుంది.

బంజరుభూముల సమస్యనుగూర్చి అనేకమంది మిత్రులు మాట్లాడారు శ్రీ కృష్ణావతారముగారు మాట్లాడుతూ డి సి. లాండ్సు గూర్చి హరిజనమిత్రు లెవరూ చెప్పలేదన్నారు. బహుశా ఆయన వినలేదనుకుంటాను— నేను అనేక సార్లు మాట్లాడాను 44 లక్షల ఎకరాల బంజరుభూమి వుంటే, నిమ్నజాతులకు సంబంధించినవారు కూడ 44 లక్షల జనాభా వుంది. మే లోపల ఇదంతా పంచే విధానమును మేము అవలంబిస్తామంటున్నారు. ఇది ఏవిధంగా సాధ్యమౌతుంది? సాధ్యంకాదు ఇందుకు సంబంధించి యిప్పుడున్న ప్రొసీజర్ అంతా కట్ షార్ట్ చేయాలి. ప్రస్తుతమున్న ప్రొసీజర్ వలన చాలా కాలయాపన జరుగుతున్నది. ఆవిధంగా కాక, మొబైల్ విధానము ద్వారా అక్కడక్కడ సెటిల్మెంటు జరిగేట్లు చేయాలి. అందులో ఇంకేమైనా వుంటే అపీలు పెట్టుకొనే అవకాశం యిచ్చి అది పరిష్కరించాలి. ఈవిధంగా ప్రొసీజర్‌ను కట్‌షార్టు చేస్తే తప్ప యీ కార్యక్రమం త్వరగా జరగడానికి అవకాశముండదు. నా యీ సూచనను గూర్చి ప్రభుత్వం పరిశీలించి, ఆవిధంగా చేయడానికి ప్రయత్నించవలసిందిగా కోరుతున్నాను పోరంబోకు లనేకం యీనాడు రాష్ట్రిమంతటా వున్నాయి పోరంబోకుకు, కమ్యూనల్ లాండ్‌కు విచక్షణ గమనించి పట్టాయిచ్చే అధికారం కలెక్టరుకు వుంది దానిని తహసిల్‌దారుకో, డెప్యూటీ తహసిల్‌దారుకో డెలిగేట్‌చేసి ఆన్ ది స్పాట్ యిచ్చే విధానాన్ని గనుక అవలంబిస్తే యీ కార్య క్రమం మరింత చురుకుగా జరుగుతుందని మనవిజేస్తున్నాను. గాయెరాను భూములకు సంబంధించి పదిశాతం వుంచేనేగాని యివ్వడానికి వీలుకాదన్నారు. పదిశాతం వుంచే- రెవిన్యూ బోర్డుకు అధికారం వుంది. అది కలెక్టరుకు మినహా యించాము. కలెక్టరు తహసిల్‌దారుకు మినహాయిస్తాడు; ఇక అక్కడ వ్యక్తులను బట్టి పనులు జరుగుతాయి. పదిశాతం అట్టే బెట్టి పంచుతామనడం ఎట్లా వున్నదంటే— చెరువులో నీళ్లులేకుండా చేసి, చేపలకు స్వాతంత్ర్యం యిచ్చా మన్నట్లుగా వుంది. ఇది ఎంతవరకు చక్కగా అమలుజరుగగలదని నేను అడుగుతున్నాను. లంకభూముల గూర్చి మిత్రులు బొజ్జా అప్పలస్వామిగారు అనేకసార్లు చెప్పారు. మా కిచ్చిన నోట్‌లో మూడవవంతు వేలం పెడతామని అంటున్నారు. ఎందుకొచ్చిన విధానమిది ? వేలంపెడితే పేదవారికి ఎక్కడైనా దొరుకుతుందా ? అందువలన ఇది రెంట్ నిర్ణయించి, లీజుకు యివ్వడమో, లేక

సొసైటీల ద్వారా పేదవారికి దక్కేట్లు చేయాలిగాని, వేలం వలన వుపయోగం లేదని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం భూస్వాముల, ధనవంతుల పక్షపాతిగా యింకెంతమాత్రం వుండడానికి వీల్లేదు. అనేక చోట్ల భూస్వాములు అనేక బంజరుభూములను ఆక్రమించుకున్నారు దీనికి అనేక ఉదాహరణము లివ్వ వచ్చును కడగండ్ల అనే గ్రామములో ఒక భూస్వామి 40 ఎకరముల భూమిని ఆక్రమించుకున్నాడు. ఈ భూస్వామిని తొలగించి, పేదలకు ఆ భూమిని ఇవ్వ వలసిందిగా ఉత్తర్వులు 1950 లో యిస్తే యింతవరకు 1961- ఆ భూస్వామిని తొలగించి హరిజనులకు పంచలేదు ఈవిషయమును అనేకసార్లు చెప్పడం కూడా జరిగింది ఇక్కడ మంత్రిగారివద్ద ఆఫైలు పెండింగ్ గావుంది. ప్రతిదఫా స్టే ఆర్డర్సు పోతాయి. ఇంక మన రెవిన్యూ మంత్రిగారి ఇంటర్ ఫియరెన్సు చెప్ప నలవికాదు అందుకు ఎన్నో ఉదాహరణలు చెప్పవచ్చును. వల్లూరు, బండ్ల పాలెంలో జరిగిన సంఘటనలు ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చును. రెవిన్యూ బోర్డు అపీలుతీసుకుని ఆ తరువాత చేయడం కాకుండా నేరుగా మంత్రిగారే సెక్రటేరియట్ నుండి స్టే ఆర్డర్ పంపించడం జరుగుతున్నది. ఎందుకు ఈవిధంగా జరుగుతున్నదని ప్రశ్నిస్తున్నాను. ఇది పేదవారికి సహాయం చేయడమని ఏవిధంగా అనుకోవాలి ?

శ్రీ కె. వి. రంగారెడ్డి అది ఏ గ్రామం ?

శ్రీ యస్. వేమయ్య. నెల్లూరుజిల్లాలో బండ్లపాలెం అనేగ్రామంలో బంజరు భూములు పంచడంలోకూడ ప్రాజెక్ట్ఎఫెక్టెడ్ అంటున్నారు. ప్రాజెక్టు ఎఫెక్టెడ్ అంటే—నిర్వచనం ఏమిటో నాకు తెలియడంలేదు బీడు భూములుగా నున్నవి ప్రాజెక్టు రావడంవలన మాగాణిభూములు అవుతవి, అని మొన్న ప్రశ్నల సందర్భములో మంత్రిగారు అన్నారు. ఆచరణలో అదే గనుక నిర్వచనం అయితే నేను దానితో అంగీకరిస్తాను

ప్రాజెక్టు ఎఫెక్టెడ్ ఏరియా అనే పేరుతో 30, 20, 50 సంవత్సరాల నుంచి కూడ శివాయిజమాక్రింద సాగుచేసే భూములకు కూడ పట్టాలు ఇవ్వకుండా పోతున్నారు. అసలు ప్రాజెక్టు ఎఫెక్టెడ్ ఏరియా అంటే ఏమిటో అర్థం కావడంలేదు అంటే రాబోయే ప్రాజెక్టులక్రింద భూములా , లేక ఇప్పుడున్న ప్రాజెక్టుల క్రిందవున్న మాగాణి భూములా ? అటువంటి భూములను ప్రాజెక్టు ఎఫెక్టెడ్ ఏరియా అని చెప్పి నిలుపుదల చేయడంలో ఏమైన అర్థం వున్నదా.? చాలాకాలంనుంచి అట్టి భూములను సాగుచేస్తున్నారు. చెన్నరాయనిపాలెంలో 1920 నుంచి సాగుచేస్తున్న భూములు ఉన్నాయి. ఇంకా అనేక గ్రామాలలో ఇటువంటి భూములున్నాయి. అసలు ప్రాజెక్టు ఎఫెక్టెడ్ ఏరియా అంటే ప్రభుత్వం

యొక్క స్పష్టమైన నిర్వచనం ఏమిటి ? ఈ పేరుతో అసలు పట్టాలివ్వడము మానేస్తారా ? నెల్లూరు, కోవూరు తాలూకాలు డెల్టా తాలూకాలు. అక్కడ చెరువులు ఉన్నాయి. వాటిని ఉంచవలసిన అవసరంలేదు 1951 వ సంవత్సరంలో రెవిన్యూబోర్డు సభ్యుడు వెళ్ళి ఆ భూములను తనిఖీచేసి ఆ చెరువులను ఎత్తేసినట్లయితే పేదలకు, రాజకీయ బాధితులకు సాగుకు యివ్వవచ్చునని చెప్పారు. ప్రభుత్వంవారు చెరువుతట్టు భూములలో సాగుచేసేవారిని లేవగొట్టాలన్నారు. అవి ఆయకట్టుదార్లకు ఏమీ ఉపయోగపడడం లేదు. ఏగూరు చెరువు విషయంలో ఇంకా ఇతర అనేక చెరువుల విషయంలోను కూడ ఎత్తేయాలని చెప్పారు కాని మొన్న మంత్రిగారు ఒక సందర్భంలో మాట్లాడుతూ అటువంటివారిని తొలగిస్తారని చెప్పారు ఇదివరకు ముఖ్యమంత్రి అయిన శ్రీ బెజవాడ గోపాలరెడ్డి గారు మమ్ములనందరినీ సెక్రటేరియట్ వద్దకు పిలిచి మా వాదనలు, వారి వాదనలు కూడ విని ఎంతవరకు ఆ చెరువులను ఎత్తివేయవచ్చో, ఎంతవరకు పట్టాలకివ్వవచ్చో పరిశీలించాలని ఉత్తరువులు యిస్తే ఇప్పుడు తొలగించాలని చెప్పడంలో అర్థంలేదు ఇది పదివేల కుటుంబాలకు సంబంధించిన సమస్య. ఈ సమస్యను పరిష్కరించాలి కాని వారిని తొలగించే విధానం మాత్రం అవలంబించకూడదు అది డెల్టా ప్రాంతం, నేరుగా పారుదల ఉండి, సాగుకు లాయకీగా ఉన్నదని మనవిచేస్తున్నాను శ్రీ కృష్ణావతారంగారు చెప్పినట్లు డి. సి. ల్యాండ్స్ చాల వున్నాయి వాటిని నిమ్నజాతులవారు తప్ప మిగతావారు చేసుకోకూడదని బోర్డు స్టాండింగ్ ఆర్డరు 15, 38 వ పేరాగ్రాఫ్‌లో స్పష్టంగా వున్నది. అంతకుముందు అసెంబ్లీలో ప్రశ్నలు వేస్తే చర్యలు తీసుకుంటున్నామని, పేదవారిని రెజ్యూమ్ చేస్తామని చెప్పడం జరిగింది కాని ఇంతవరకు ఏమీ జరుగలేదు. నేను మెమొరాండములు వ్రాసినాను, గ్రామాలపేర్లు వ్రాశాను సర్వే నంబర్లుకూడ వ్రాసినాను. అసెంబ్లీలో చెప్పాను, కాగితాలమీద వ్రాసి యిచ్చాను. కాని చింతాకంత పనికూడ జరుగలేదు. క్రిమినల్ ట్రయిబ్స్‌కు రిజర్వు చేసిన భూములు యీనాడు పెద్దపెద్ద ధనవంతుల చేతులలో వున్నాయి. తక్షణం వాటిని పేదలకు పంచిపెట్టాలని కోరుతున్నాను. రెవిన్యూబోర్డును రద్దు చేయాలని మేము అనేక సందర్భాలలో చెబుతున్నాము ప్రభుత్వము వారు ఏమి చేయనున్నారో ఇంతవరకు ప్రజలకు స్పష్టంగా తెలియదు డెప్యూటీ కలెక్టరు ఆఫీసులున్నవి. వీటినికూడ రద్దు చేయాలని చెబుతున్నాము. వీటిని రద్దుచేసినట్లయితే ప్రభుత్వానికి ఎంతో డబ్బు మిగులుతుంది. జమాబందీలు ఉన్నాయి. వీటినికూడ తీసేయాలి దీనివల్ల అనేక యిబ్బందులు కలుగుతున్నాయి. ప్రయోజనమేమీ కలగడంలేదు. దానినిగురించి ప్రభుత్వం నిర్దిష్టంగా చెప్పవలసియున్నది దొరువు బావులు, ఊటకాల్వలు ఉన్నాయి. దొరువు బావు

లను సొంతంగా త్రవ్వుకున్నాకూడ చార్జి చేస్తున్నారు. శిరువ జాస్తి వసూలు చేస్తారు. స్వంతంగా బావులు త్రవ్వుకొన్నప్పుడు చార్జిచేసే విధానాన్ని మానుకోవాలి, లేకపోతే వాటిని పట్టాలకు యివ్వాలి. స్పెషలుగా నం. 6 ను తయారు చేసి అనవసరమైన పెనాల్టీలు విధిస్తున్నారు. దానిని లేకుండా చేయాలని కోరుతున్నాను. తహశీల్దారులకు, సబ్ డివిజనల్ ఆఫీసరులకు మెజస్టీరియల్ పవర్స్ ఉన్నాయి. 107 వ సెక్షనుక్రింద కొన్ని కేసులు వారికి దాఖలు అవుతాయి. వారు ప్రజలను నానా యిబ్బందులు పెడుతున్నారు ప్రజలు ఉన్న ప్రాంతంలోనే, ఆ సమీపంలోనే వచ్చిన కేసులను విచారణలకు పెట్టాలి కాని వాళ్ళను 30, 60 మైళ్లు త్రిప్పడం మంచిదికాదు. వాయిదాలు వేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో వుండేవిధంగా చేయాలని కోరుతున్నాను. ఈ మెజస్టీరియల్ పవర్సును సక్రమంగా వినియోగించాలని మనవిచేస్తున్నాను.

ఫామినుకోడును గురించి అనేకమంది మిత్రులు చెప్పారు. మాజిల్లాలో వెనుకబడిన తాలూకాలు, గ్రామాలు ఉన్నాయి. అవి అతివృష్టి, అనావృష్టి వల్ల దెబ్బతినిపోయాయి. అక్కడ రెమిషను ఇవ్వవలసిన అవసరం ఉన్నది. కలెక్టరుగారి రిపోర్టునుబట్టి రెమిషను అవసరంలేదని వ్రాసినట్లు తెలుస్తోంది. ప్రభుత్వంవారు ఒక నిర్దిష్టమైన పాలసీ నవలంబించాలి. ఇదివరకిచ్చిన బోర్డు స్టాండింగు ఆర్డరులనే ఆధారం చేసుకోకూడదు. వాటిని సవరించాలి ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డరులిస్తే తప్ప రెండణాలకంటె ఎక్కువ పంట పండితే రెమిషను ఇవ్వరు రైతుకు పంటపోయి, వరుంబడి రానప్పుడుకూడ శిస్తు చెల్లించమంటే బాధగా వుంటుంది. కాబట్టి ఆ రూల్సు అన్నీ సవరించి రెమిషను ఇచ్చేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. ఆ ఫామిన్‌కోడు ఎప్పుడో కొన్ని సంవత్సరాలక్రిందట తయారుచేయబడినది. అది ఇప్పటి పరిస్థితులకు తగినట్లుగ లేదు దానిని సవరించాలని చెబుతున్నాము. సవరించడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరుతున్నాను.

ల్యాండు ఎక్విజిషను ఆక్టు ఉన్నది ఇండ్లస్థలాలకు భూమిని అక్వైర్ చేయాలంటే అమితమైన జాప్యం జరుగుతోంది దీనిని సవరించాలని పదేపదే చెబుతున్నాము. దీనిని సవరించడానికి పూనుకోవాలని మనవి చేస్తున్నాను ఆక్ట్సు అండ్ రెగ్యులేషన్స్ బోర్డు స్టాండింగు ఆర్డరులో వున్నాయి. డిపార్టు మెంటువారు టెస్టులుకూడ పాస్ కావాలి అవి అనేక కరెక్షన్ స్లిప్పులతో కూడ వుండడంవల్ల డిపార్టుమెంటుకూ, ఉద్యోగస్థులకు కూడ యిబ్బందిగా వున్నది. అందువల్ల ఏక్ట్సు, రెగ్యులేషన్, కోడ్స్ up-to-date తీసుకురావాలని మనవి చేస్తున్నారు.

ఫయిర్ ఏక్సిడెంటు గురించికూడ కొంతమంది మిత్రులు చెప్పారు. ఆ రూల్స్ ఎప్పుడు ఫ్రేమ్‌చేశారో దేవునకే ఎఱుక ? ఆ రూల్సు ప్రకారం 10 రూపాయల శిస్తు కట్టేవారికి ఫయిర్ ఏక్సిడెంటు వల్ల నష్టపడితే రిలీఫ్ దొరకదు. అనలెవ్వరికీ సరైన రిలీఫ్ దొరకదు. సర్వం పోగొట్టుకున్నవారికి 30 రూపాయలతో రిలీఫ్ ఎట్లా అవుతుంది ? దీనికేమైనా అర్థం వున్నదా ? ఆ రూల్సు సవరించితేనే వారికి రిలీఫ్ దొరకడానికి అవకాశం వుంటుంది. ఈనాడు కలెక్టరు ఎవరు అంటే ఒక కాంగ్రెసాయన ఎట్లాచెప్పితే అట్లా నడిచేమనిషి అన్నట్లుగా ఇప్పుడు కొంత మంది మిత్రులు చెప్పారు అది నిజమే. కలెక్టరు సొంతంగా ఏమీ చేయలేదు అటువంటి అసమర్థులను ఐ. ఎ. ఎస్. పరీక్షలలో ఎట్లా సెలక్ట్ చేస్తున్నారో తెలియడం లేదు. అసలు సెలక్షనులోనే ఈలోపం వున్నదేమోననే అనుమానం కలుగుతోంది. ఇంటర్ ఫియర్ అవ్వడమే ప్రభుత్వ విధానమా అనిపిస్తోంది. కలెక్టరులు విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చలేని పరిస్థితిలో వుండడానికి ప్రభుత్వమే కారణం, బాధ్యత. వీరుచెప్పినట్లు వినకపోతే అదిలాబాదులోవున్న వారిని ఏ చిత్తూరులోనే లేక చిత్తూరులోవున్నవారిని యిక్కడకో ట్రాన్సఫరు చేసేస్తారని వారికి భయం అనుకుంటాను. లేకపోతే ప్రమోషనులురావని భయము ఉన్నదేమో. కాని వారి విద్యుక్తధర్మాన్ని నెరవేర్చలేకుండా పోతున్నారు. ప్రభుత్వం జోక్యం వల్లనే ఇటువంటివి జరుగుతున్నాయని మనవి చేస్తున్నాను రెవిన్యూ డిపార్టుమెంటులో రెడ్ టేపిజం ఎక్కువగా ఉన్నదని మనకందరికీ తెలుసు అందులో స్టాఫ్ కూడ చాల తక్కువగ నున్నది. పని అనేకవిధాలుగ పెరిగింది. ప్రొసీజరు పెద్దదిగాఉన్నది. అర్జీలు పెరుగుతున్నాయి. ఇంతకుముందు ఇంత మంది ఎం ఎల్. ఎలు లేరు. ఇక్కడ కౌన్సిలు అసెంబ్లీకలిసి 400 మంది మెంబరులు. ప్రతిసభ్యుడు ఒక అర్జీ వ్రాస్తుంటే 400 అర్జీలు అవుతాయి. ప్రభుత్వం గెజిటెడ్ ఆఫీసరులనుమాత్రం పెంచుకుంటూ పోతున్నారు కాని క్రింద స్పేడ్ వర్క్‌చేసే ఉద్యోగస్తులను పెంచుటలేదు. వీరి నధికం చేయవలసిన అగత్యం ఉన్నది. అడ్మినిస్ట్రేటివ్ రిఫారమ్స్ కమిటీలోకూడ నేనీవిషయం చెప్పాను. ఆలస్యాలు చూపడానికి అనేక ఉదాహరణ లివ్వవచ్చు. ఇప్పుడు దరఖాస్తు చేస్తే 4 సంవత్సరాలవరకు కూడ పబ్లిక్‌నకలు రాదు నేను పబ్లిక్ నకలుకు దాఖలు చేశాను. ఒకసంవత్సరం జరిగిపోయి రెండవసంవత్సరం మళ్లా దాఖలు చేసినప్పుడు పాతది, కొత్తదిరెండూ కలిసి వచ్చాయి. ఈ విధంగా జాప్యానికి అనేక నిదర్శనాలు చూపవచ్చు.

గెజెటెడు ఆఫీసర్లను తగ్గించి చిన్న ఉద్యోగులసంఖ్య పెంచాలని. పెర్సనల్ ఫైల్సు విషయంలో సరియైన విధానం అవలంబించాలని కోరుతున్నాను.

11

రివెన్యూ డిపార్టుమెంటులో ప్రమోషన్లు తక్కువ. Confirmation అవడమే కష్టం. అనేక సంవత్సరాలబట్టి పనిచేస్తూ పదిసంవత్సరాలలో రిటైర్ అవుతున్నా ఎక్కడా confirmation లేని ఉద్యోగులను గురించి నేను విన్నాను. ఈ పరిస్థితులలో ఉద్యోగులలో నిస్తబ్ధత వస్తుంది. ఈ విషయం ఆలోచించి పరిస్థితులను సరిచేయాలి. ఈ విషయాలన్నింటిపై సమగ్రమైన జవాబు ఇప్పించాలని కోరుతున్నాను.

(The House adjourned to meet at 8-30 a. m. on Tuesday, the 7 th March, 1961)

★